# నిజం చెప్తుతాం

Nijam Cheputham

తెలుగు దినపత్రిక

సూర్యాపేట | శుక్రవారం | 17-10-2025 | ఎడిటర్: కామళ్ల కాంతయ్య | సంపుటి: 4 | సంచిక:228 | పేజీలు: 4 | వెల: రూ.1/-


## తెలంగాణ అడవుల్లో సినిమా షూటింగ్‌లు

తెలంగాణలో సినీ పరిశ్రమకు, పర్యాటక రంగానికి ఊతమిచ్చేలా రాష్ట్ర ప్రభుత్వం ఒక కీలక నిర్ణయం తీసుకుంది. ఇకపై రాష్ట్రంలోని పలు అటవీ ప్రాంతాల్లో సినిమా షూటింగ్‌లకు అనుమతి ఇవ్వాలని నిర్ణయించింది. ఇందుకోసం సింగిల్ విండో విధానాన్ని ప్రవేశపెడుతూ, దరఖాస్తు చేసుకున్న కేవలం 24 గంటల్లోనే అనుమతులు మంజూరు




## సుప్రీంకోర్టులో తెలంగాణ ప్రభుత్వానికి
# చుక్కెదురు

- స్థానిక ఎన్నికల రిజర్వేషన్లపై తెలంగాణ ప్రభుత్వ పిటిషన్ కొట్టివేత
- 50 శాతం పరిమితి దాటవద్దని సుప్రీంకోర్టు ధర్మాసనం స్పష్టం
- పాత రిజర్వేషన్ల ప్రకారమే ఎన్నికలకు వెళ్లవచ్చని ప్రభుత్వానికి సూచన
- హైకోర్టులో కేసు పెండింగ్‌లో ఉన్నందున జోక్యం చేసుకోలేమని వెల్లడి




**హైదరాబాద్,అక్టోబర్16,(నిజం చెప్తుతాం)**
స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీ రిజర్వేషన్లను పెంచాలన్న తెలంగాణ ప్రభుత్వ ప్రయత్నాలకు సుప్రీంకోర్టులో గట్టి ఎదురుదెబ్బ తగిలింది. రిజర్వేషన్లు 50 శాతం పరిమితికి లోబడే ఉండాలని స్పష్టం చేసిన సర్వోన్నత న్యాయస్థానం, ఈ విషయంలో రాష్ట్ర ప్రభుత్వం దాఖలు చేసిన స్పెషల్ లీవ్ పిటిషన్‌ను కొట్టివేసింది. అవసరమైతే పాత రిజర్వేషన్ల విధానంతోనే ఎన్నికలు నిర్వహించుకోవచ్చని ప్రభుత్వానికి సూచించింది.



## డబుల్ ఇంజిన్ సర్కార్‌తో ఏపీలో
# శరవేగంగా అభివృద్ధి

**రూ.13,429 కోట్ల విలువైన అభివృద్ధి పనులకు వర్చువల్ శ్రీకారం**

- కర్నూలు జిల్లా నన్నూరులో ప్రధాని మోదీ భారీ బహిరంగ సభ
- చంద్రబాబు, పవన్ కల్యాణ్ నాయకత్వాన్ని కొనియాడిన ప్రధాని
- వికసిత్ భారత్' లక్ష్య సాధనలో ఏపీ కీలక భాగస్వామి అని ప్రశంస
- రాయలసీమ అభివృద్ధికి తమ ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని హామీ

**అక్టోబర్16,(నిజం చెప్తుతాం)**
ఆంధ్రప్రదేశ్‌లో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కలిసికట్టుగా పనిచేయడంతో అభివృద్ధి పరుగులు పెడుతోందని ప్రధాని నరేంద్ర మోదీ అన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ రూపంలో రాష్ట్రానికి శక్తిమంతమైన నాయకత్వం లభించిందని, ఈ డబుల్ ఇంజిన్ సర్కార్ పాలనలో గత 16 నెలలుగా ఏపీ అపూర్వ ప్రగతి సాధిస్తోందని ప్రశంసించారు. గురువారం కర్నూలు జిల్లా నన్నూరు వద్ద నిర్వహించిన 'సూపర్ జీఎస్టీ - సూపర్ సేవింగ్స్' భారీ బహిరంగ సభలో ఆయన పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్, సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, మంత్రి నారా లోకేశ్ పాల్గొన్నారు.



## భారత పాస్‌పోర్ట్ ర్యాంకు
# పతనం

- హెన్లీ పాస్‌పోర్ట్ ర్యాంకింగ్స్‌లో దిగజారిన భారత్
- గతేడాది 80వ స్థానం నుంచి ఈసారి 85వ ర్యాంకుకు పతనం
- 62 నుంచి 57కి తగ్గిన వీసా రహిత దేశాల సంఖ్య

**న్యూఢిల్లీ,అక్టోబర్16,(నిజం చెప్తుతాం)**
ప్రపంచంలోని అత్యంత శక్తివంతమైన పాస్‌పోర్ట్‌ల జాబితాలో భారత్ ర్యాంకు పడిపోయింది. తాజాగా విడుదలైన హెన్లీ పాస్‌పోర్ట్ ఇండెక్స్ 2025లో భారత్ 85వ స్థానంలో నిలిచింది. గతేడాది 80వ స్థానంలో ఉన్న భారత్, ఈసారి ఐదు స్థానాలు దిగజారడం గమనార్హం. భారత పాస్‌పోర్ట్ హెూల్డర్లు ప్రస్తుతం 57 దేశాలకు వీసా లేకుండా ప్రయాణించే అవకాశం ఉంది. గత ఏడాది ఈ సంఖ్య 62గా ఉండేది.




## జనవరిలో
# మరో డీఎస్సీ

- జనవరిలో మరో డీఎస్సీ నిర్వహణకు ప్రభుత్వ సన్నాహాలు
- డీఎస్సీకి ముందుగా టెట్ నిర్వహణకు ఏర్పాట్లు

**అమరావతి,అక్టోబర్16, (నిజం చెప్తుతాం)**
రాష్ట్రంలో ఉపాధ్యాయ నియామకాల ప్రక్రియను వేగవంతం చేసేందుకు పాఠశాల విద్యాశాఖ కీలక నిర్ణయం తీసుకుంది. ప్రతిసారీ డీఎస్సీ నోటిఫికేషన్‌కు అడ్డంకిగా మారుతున్న న్యాయ వివాదాలకు ఈసారి ఫుల్‌స్టాప్ పెట్టాలని లక్ష్యంగా పెట్టుకుంది.

## మోదీకి ట్రంప్ అంటే
# భయం

- రష్యా నుంచి చమురు కొనబోమని మోదీ హామీ ఇచ్చారన్న ట్రంప్
- మోదీకి ట్రంప్ భయం పట్టుకుందంటూ రాహుల్ ఎద్దేవా
- సెప్టెంబర్‌లోనూ రష్యా నుంచే భారత్ అధికంగా చమురు దిగుమతి
- ట్రంప్ ప్రకటనపై ఇంకా స్పందించని కేంద్ర ప్రభుత్వం




**న్యూఢిల్లీ,అక్టోబర్16,(నిజం చెప్తుతాం)**
అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ చేసిన వ్యాఖ్యలపై లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ తీవ్రంగా స్పందించారు. ప్రధాని నరేంద్ర మోదీకి ట్రంప్ అంటే భయం పట్టుకుందని ఆయన ఎద్దేవా చేశారు. రష్యా నుంచి భారత్ చమురు కొనుగోళ్లు నిలిపివేస్తుందని ట్రంప్ చేసిన ప్రకటనపై కేంద్ర ప్రభుత్వం ఇంకా స్పందించక ముందే రాహుల్ ఈ విమర్శలు చేయడం గమనార్హం.ప్రధాని నరేంద్ర మోదీని 'గొప్ప వ్యక్తి' అని, భారత్‌ను 'అద్భుతమైన దేశం' అని పొగిడిన ట్రంప్, అదే సమయంలో రష్యా నుంచి చమురు కొనుగోలు చేయబోమని మోదీ తనకు హామీ ఇచ్చారని సంచలన వ్యాఖ్యలు చేశారు. "ఈ ప్రక్రియ వెంటనే పూర్తికాదు. కానీ త్వరలోనే ముగుస్తుంది. వారు తక్కువ సమయంలోనే రష్యా నుంచి చమురు కొనడం ఆపేస్తారు" అని ట్రంప్ విలేకరులతో అన్నారు.

## పదో తరగతి పాస్ మార్కులు తగ్గించిన కర్ణాటక ప్రభుత్వం

- 35 మార్కులు కాదు.. 33 మార్కులు వస్తే పాస్
- విద్యార్థులు చదువుకు దూరం కావొద్దనే నిర్ణయం
- కర్ణాటక ప్రాథమిక విద్యాశాఖ మంత్రి మధు బంగారప్ప వెల్లడి

**అక్టోబర్16,(నిజం చెప్తుతాం)**
పదో తరగతి విద్యార్థులకు కర్ణాటక ప్రభుత్వం గుడ్ న్యూస్ చెప్పింది. పబ్లిక్ పరీక్షల్లో పాస్ మార్కులు తగ్గిస్తున్నట్లు ప్రకటించింది. ఇకపై ప్రతీ సబ్జెక్ట్ లో 33 మార్కులు తెచ్చుకుంటే పాస్ చేయాలని ఉత్తర్వులు జారీ చేసింది. ఒకటీ అరా మార్కులతో పదో తరగతి ఫెయిల్ అయిన విద్యార్థులు ఉన్నత చదువులకు దూరమవుతున్నారని, దీనిని నివారించేందుకే ఈ నిర్ణయం తీసుకున్నామని కర్ణాటక మంత్రి మధు బంగారప్ప పేర్కొన్నారు.






# కూర్చుని మాట్లాడుకుందాం

- ఎమ్మెల్యే క్వార్టర్స్‌కు రావాలని మంత్రికి మీనాక్షి నటరాజన్ సూచన
- సిమెంట్ కంపెనీల యాజమాన్యాలను సురేఖ ఓఎస్డీగా ఉన్న సుమంత్ బెదిరించినట్లు ఆరోపణలు
- దీంతో ఓఎస్డీగా సుమంత్‌ను తప్పించిన ప్రభుత్వం

**హైదరాబాద్,అక్టోబర్16,(నిజం చెప్తుతాం)**
"మీడియా ముందుకు వెళ్లవద్దు. కూర్చుని మాట్లాడుకుందాం" అని తెలంగాణ రాష్ట్ర మంత్రి కొండా సురేఖకు ఏఐసీసీ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌ఛార్జ్ మీనాక్షి నటరాజన్ ఫోన్ చేసి సూచించినట్లు సమాచారం. ఎమ్మెల్యే క్వార్టర్స్‌కు రావాలని మంత్రికి నటరాజన్ సూచించారు.కొండా సురేఖ ఓఎస్డీగా ఉన్న సుమంత్‌ను ఆ బాధ్యతల నుంచి తప్పించిన విషయం తెలిసిందే. ఉమ్మడి నల్గొండ జిల్లాలోని సిమెంట్ కంపెనీల యాజమాన్యాలను ఆయన బెదిరించినట్లు ప్రభుత్వం దృష్టికి వచ్చింది.

## కేంద్ర ప్రభుత్వ పథకాల పేరిట
# సైబర్ మోసాలు

**తెలంగాణ పోలీసుల హెచ్చరిక**

- వాట్సాప్ గ్రూప్‌లలో వచ్చే మెసేజ్‌లను చూసి మోసపోవద్దని హెచ్చరిక
- అర్హత చెక్ చేసుకోవాలంటూ పంపించే లింక్స్‌పై త్వరపడి క్లిక్ చేయవద్దని సూచన
- అపరిచితులు పంపించే లింక్స్, మెసేజ్‌లకు స్పందించవద్దన్న తెలంగాణ పోలీసులు

**హైదరాబాద్,అక్టోబర్16,(నిజం చెప్తుతాం)**
కేంద్ర ప్రభుత్వ పథకాల పేరుతో జరుగుతున్న సైబర్ మోసాల పట్ల అప్రమత్తంగా ఉండాలని తెలంగాణ పోలీసులు హెచ్చరించారు. ఈ మేరకు 'ఎక్స్' వేదికగా ఒక ప్రకటన విడుదల చేశారు.



వాట్సాప్ గ్రూపులలో వచ్చే సందేశాలను చూసి మోసపోవద్దని, అర్హత కోసం లింక్స్‌లపై క్లిక్ చేసి మీ వ్యక్తిగత వివరాలను నమోదు చేయవద్దని సూచించారు. ప్రభుత్వ పథకాల కోసం అధికారిక వెబ్‌సైట్లను మాత్రమే సంప్రదించాలని విజ్ఞప్తి చేశారు.



## హిందీ నిషేధంపై
# పుకార్లు..

- తమిళనాట హిందీ భాష వినియోగంపై నిషేధం అంటూ ప్రచారం
- అసెంబ్లీలో బిల్లు పెట్టనున్నారంటూ జాతీయ మీడియాలో కథనాలు

తమిళనాడులో హిందీ భాష వినియోగాన్ని నిషేధిస్తూ రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీలో బిల్లు ప్రవేశపెట్టనుందంటూ నిన్న దేశవ్యాప్తంగా తీవ్ర దుమారం రేపిన వార్తలపై స్టాలిన్ సర్కార్ స్పష్టతనిచ్చింది. ఈ ప్రచారంలో ఎలాంటి నిజం లేదని పేర్కొంది. హిందీని నిషేధించే ప్రతిపాదన ఏదీ తమ వద్ద లేదని అధికారికంగా ప్రకటించి, ఈ వివాదానికి ముగింపు పలికింది.

# ఉరకొండ మండల విద్యార్థులకు సైబర్ నేరాలపై అవగాహన సదస్సు నిర్వహించిన పోలీసులు

ఊర్కొండ 17 నిజం చెపుతాం నాగర్ కర్నూల్ జిల్లా ఊరుకొండ మండలం. మండల కేంద్రము శ్రీ వెంకట బాల రామయ్య స్కూల్లో సైబర్ నేరాల పట్ల ప్రజలు, విద్యార్థులు, యువత పూర్తిగా అవగాహన కలిగి ఉండి, తగు జాగ్రత్తలు తీసుకోవాలని గురువారం జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు ఊర్కొండ పోలీస్ స్టేషన్ పరిధి,ఊర్కొండ శ్రీ వెంకట బాల రామయ్య స్కూల్ లో సైబర్ నేరాల పై కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా హెడ్ కానిస్టేబుల్ ఎఎస్సై మాట్లాడుతూ మాట్లాడుతూ. ప్రజలు తమ వ్యక్తిగత, బ్యాం కింగ్ వివరాలు అపరిచితులతో పంచుకోవద్దని సూచించారు. ఫోన్‌లలో ఓటీపీ, ఓఎల్ఎక్స్, పేటీఎం, గూగుల్ పే, ఫోన్ పే, కేవైసీలను అప్‌డేట్ చేయమని వచ్చే మెసేజ్‌లకు స్పందించకూ డదన్నారు. సైబర్ నేరాలకు గురైనప్పుడు 1930 ట్రోల్‌ఫ్రీ నం బర్‌కు డయల్ చేయాలన్నారుసైబర్ క్రైమ్‌కు గురైన వెంటనే ఫిర్యాదు చేస్తే డబ్బులు రికవరీ చేసే అవకాశం ఉ ంటుందని. ఇటీవల కాలంలో మహిళలు, పిల్లలను టార్గెట్ చేసుకుని సైబర్ నేరాలు పెరుగుతున్నా యన్నారు. ఇంటర్నెట్‌ను పరిమితికిమించి వాడకూడదని సూచించారు. సైబర్ నేరగాళ్లు రోజుకో రీతిలో ప్రజలను మోసం చేసి, డబ్బులు కాజేస్తున్నారన్నారు.ఆన్‌లైన్ ద్వారా లావాదేవీలు నడిపేవారు కొత్త



వ్యక్తుల మాటలను నమ్మరాదని, తెలియని మెసేజ్‌లపై క్లిక్ చేయరాదని తెలిపారు. సైబర్ నేరగాళ్ల మాయ మాటలు చెప్తూ బహుమతులు వచ్చాయని, లాటరీ తగిలిందని, లోన్లు ఇస్తామని , ఇతరత్రా ఆశచూపి ఆన్‌లైన్ ద్వారా డబ్బులకు ఎర వేస్తారని, అటువంటి వ్యక్తులు పంపే మెసేజ్‌లకు స్పందించ రాదని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఊర్కొండ ఏఎస్ఐ లక్ష్మీ నాయక్. హెడ్ కానిస్టేబుల్ వెంకోజి. కానిస్టేబుల్ శ్రీను. కానిస్టేబుల్ యాదమ్మ. కానిస్టేబుల్ తిరుపతి. స్కూల్ యజమాన్యం బాలరాజ్. పాఠశాల ప్రిన్సిపాల్. ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# కారు ఢీకొన్న ఆర్టీసీ బస్సు

నిజామాబాద్ జిల్లా ప్రతినిధి, అక్టోబర్ 16 (నిజం చెపుతాం):- నిజామాబాద్ జిల్లా నిజామాబాద్ నగర్ లో కంటేశ్వర్ బైపాస్ వద్ద నిజామాబాద్ వైపు వెళ్తున్న బస్సు కారు ఓవర్ టెక్ చేయబోయింది.అయితే కారు డ్రైవర్ లిఫ్ట్ సైడ్ నుంచి బస్సు నువ్వు దాటే ప్రయత్నం చేశారు.ఈ క్రమంలో బస్సు డ్రైవర్ లెఫ్ట్ సైడ్ మలపడంతో ప్రమాదం చోటు చేసుకుంది. కారుకు స్వల్పంగా దృస%శీ% మైంది కారులో ఉన్న వారికి ఎవరికి ఏమి కాలేదు. సంఘటన స్థలానికి ట్రాఫిక్ కానిస్టేబుల్ శంకర్,రాములు చేరుకున్నారు.



## జూబ్లీహిల్స్ ఎన్నికల ప్రచారంలో నేరడిగొండ బి ఆర్ఎస్ నాయకులు

నేరడిగొండ అక్టోబర్ 16(నిజం చెపుతాం ప్రతినిధి )జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల ప్రచారంలో భాగంగా భారత రాష్ట్ర సమితి అభ్యర్థి మాగంటి సునిత గోపినాథ్ ని గెలిపించాలని కోరుతూ రహమత్ నగర్ ఏరియాలో బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ ఆదేశాల మేరకు ఇంటింటికీ తిరిగి ప్రచారం చేసిన ఆదిలాబాద్ జిల్లా నేరడిగొండ మండల భారస నాయకులు సాబ్లే సంతోష్ సింగ్, షేక్ బాబా తదితరులు ఉన్నారు. నేరడిగొండ టిఆర్ఎస్ నాయకులు సబ్లె సంతోష్, మాట్లాడుతూ జూబ్లీహిల్స్ ఉపఎన్నిక కు ప్రజలనుండి బి ఆర్ ఎస్ పార్టీ గెలుపునకు ప్రజలనుండి విశేష స్పందన వస్తుందని బి ఆర్ ఎస్ పార్టీ అభ్యర్థి మాగంటి సునీత భారీ మెజారిటీతో గెలుపొందుతారని తెలిపారు.



# అమర పోలీసుల జ్ఞాపకార్థం

అక్టోబర్ 21న నిజామాబాద్ జిల్లా ప్రతినిధి, అక్టోబర్ 16 (నిజం చెపుతాం):-నిజామాబాద్ జిల్లా లో పోలీస్ ఫ్లాగ్ డే" సందర్భంగా పోలీస్ రిలేటెడ్ అంశం మీద ఫోటో గ్రఫీ,షార్ట్ ఫిలిం లో పోటీలు విధ్యార్ధులకు,యువతకు జౌత్సాహిక ఫోటోగ్రాఫర్లకు,వీడియోగ్రాఫర్లకు, ఫోటోగ్రఫీ,షార్ట్ ఫిలిం పోటీలకు ఆహ్వానం:పోలీస్ కమీషనర్ వెల్లడి శాంతి భద్రతల సమాజ రక్షణలో తమ ప్రాణాలను సైతం తృణప్రాయంగా పెట్టి పోరాడి వీరమరణం పొందిన అమర పోలీసుల జ్ఞాపకార్థం అక్టోబర్ 21 నాడు జరుగు " పోలీస్ ఫ్లాగ్ డే" సందర్భంగా పోలీస్ రిలేటెడ్ అంశం మీద ఫోటో గ్రఫీ,షార్ట్ ఫిలిం తీయడానికి నిజామాబాద్,ఆర్మూర్,బోధన్ డివిజన్ పరిధిలోని ఆసక్తి గల యువతకు జౌత్సహిక ఫోటోగ్రాఫర్లు వీడియోగ్రాఫర్లు ముందుకు రావాలని నిజామాబాద్ పోలీస్ కమీషనర్.పి.సాయి చైతన్య ఐ.పి.యస్ తెలిపారు.ఇందులో భాగంగా 2024 అక్టోబర్ నుండి 2025 అక్టోబర్ వరకు అత్యవసర సమయాల్లో పోలీసు లు సేవలు,ప్రకృతి వైపరిత్యాల్లో పోలీసుల విధులు,సైబర్ నేరాలు,ఈవ్ టీజింగ్,ర్యాగింగ్,మత్తు పదార్థాల నిషేదంలో పోలీసుల కృషి, ఇతర సామాజిక రుగ్మతలు మొదలగు పోలీసుల త్యాగాలు,పోలీసు విధుల్లో ప్రతిభను తెలిసే విధంగా ఉండే తీసిన (3) ఫోటోలు,తక్కువ నిడివి ( 3 నిమిషాలు )గల షార్ట్ ఫిలిమ్స్



తీసి రాష్ట్ర స్థాయి పోటీల కోసం ఈ నెల 24 తేదీ సాయంత్రంలోగా కమిషనరేటు పోలీస్ కార్యాలయంలోని పోలీస్ పి.ఆర్.ఓ కి అందజేయాలన్నారు.ఇట్టి షార్ట్ ఫిలిం 3 నిమిషాలు మించకూడదు.10 %ఇ% 8 సైజ్ ఫోటోలను షార్ట్ ఫిలింను,పెన్ డ్రైవ్ (పెన్డ్రైవే)లో మీ యొక్క పూర్తి వివరాలతో అందజేయాలని,కమిషనరేటు స్థాయిలో ఎంపిక అయిన మూడు షార్ట్ ఫిలింలను,ఫోటోలను రాష్ట్రస్థాయి పోటీల గురించి రాష్ట్ర డి.జి.పి.ఆఫీస్,హైదరాబాద్ కు పంపించడం జరగుతుందన్నారు. మరిన్ని వివరాల కోసం 94400- 01827 నెంబర్ కు సంప్రదించాలన్నారు.

## ఇస్పూర్ గ్రామంలో పశువులకు గాలి కుంటూ వ్యాధి టీకాలు వేస్తున్న డాక్టర్లు

నేరడిగొండ అక్టోబర్ 16(నిజం చెపుతాం ప్రతినిధి) : ఆదిలాబాద్ జిల్లా నేరడిగొండ మండలం లోని ఇస్పూర్ గ్రామంలో ఈ రోజు ఉదయం నేరడిగొండ పశు వైద్య డాక్టర్. రాథోడ్ జీవన్ ఆధ్వర్యంలో పశు వైద్య శాఖ సిబ్బంది.పశువులకు గాలికుంటూ వ్యాధి టీకాలు ఇచ్చారు. డాక్టర్ రాథోడ్ జీవన్ ప్రజలతో మాట్లాడుతూ గ్రామంలో ఉన్న ప్రతి ఒక్క ఆవులకు బర్రెలకు ఎద్దులకు లాగేదుడలకు తప్పకుండా టీకాలు ఇప్పించాలని గాలికుంటు వ్యాధిని నివారించాలని తెలిపారు. ఇందులో వి యల్ ఓ వెంకటరమణ, కూన సురేష్,గోపాలమిత్ర, అరుణ్ ఎల్ ఎస్ ఏ, శివ ఓఎస్, ఉన్నారు.



# లింబకే గ్రామంలో సోయా కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేయాలి బోస్లే నారాయణరావు పటేల్కి వినతి పత్రం

అక్టోబర్ 16 (నిర్మల్ జిల్లా ప్రతినిధి నిజం చెపుతాం) లింబ కె గ్రామస్థులు శ్రీ భోస్లె నారాయణ్ రావు పాటిల్ ని మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది .భైంసా టౌన్ లోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో లింబ కె గ్రామం లో సొయా కొనుగోలు కేంద్రం ఏర్పాటు చెయ్యాలి అని ఆత్మ డైరెక్టర్ మహేందర్ మరియు గ్రమస్థుల ఆధ్వర్యంలో లో ముధోల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి మాజీ ఏమ్మెల్యే శ్రీ భోస్లె నారాయణ్ రావు పాటిల్ నీ కలిసి వినతి పత్రం ఇవ్వడం జరిగింది ఈ కార్యక్రమం లో గౌతమ్, శ్రీకర్,రాజు, వినయక్ రెడ్డి వివిధ రైతులు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు



## ఆసుపత్రికి వెళ్లి పరామర్శించిన బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్

నేరడిగొండ అక్టోబర్ 16 (నిజం చెపుతాం ప్రతినిధి):ఈ రోజు తలమడుగు మండలంలోని చెరపల్లి గ్రామానికి చెందిన అనక విలాస్ డయాలసిస్ సమస్యతో బాధపడుతున్న విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే అనిల్ జాదవ్, అదిలాబాద్ జిల్లా కేంద్రంలోని శ్రీ.కృష్ణా ఆసుపత్రికి వెళ్లి ఆసుపత్రిని సందర్శించి



అనక విలాస్ ఆరోగ్య పరిస్థితిని డాక్టర్లతో మాట్లాడి అడిగి తెలుసుకున్నరు. మెరుగైన వైద్యం అందించాలని డాక్టర్లకు సూచించారు. అనక విలాస్ తో ఎమ్మెల్యే మాట్లాడుతూ అధైర్య పడవద్దని త్వరగా కోలుకుంటావని భరోసనిచ్చారు. ఎమ్మెల్యే అనిల్ జాదవ్ తో పాటు వివిధ మండలాల బి ఆర్ ఎస్ నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు ఉన్నారు.

# ఆర్జీయూకేటీ దశను మారుస్తున్న సరస్వతి పుత్రుడు






**- ప్రొఫెసర్. ఏ. గోవర్ధన్ ఆర్జీయుకేటికి వైస్ ఛాన్సలర్ గా నియమింపబడి ఒక సంవత్సరం పూర్తి చేసుకున్న సందర్భంగా ప్రత్యేక వ్యాసం )**

అక్టోబర్ 16( నిర్మల్ జిల్లా ప్రతినిధి నిజం చెపుతాం) సరస్వతి మాత కొలువై ఉన్న ప్రసిద్ధ పుణ్యక్షేత్రం బాసరలో 2008లో అత్యంత ప్రతిష్టాత్మకంగా అప్పటి ప్రభుత్వం గ్రామీణ విద్యార్థుల జీవితాలను బంగారు భవిష్యత్తులోకి తీసుకెళ్లాలనే దృఢ సంకల్పంతో ఆర్జీయూకేటీని ప్రారంభించడం జరిగింది . తర్వాత నూతన రాష్ట్ర ఆవిర్భావం తర్వాత ఏర్పడ్డ ప్రభుత్వము తెలంగాణలో మిగిలిన ఏకైక ట్రిబుల్ ఐటీ ని నిర్లక్ష్యం చేయడం వలన ఎన్నో ఇబ్బందులకు గురి అయింది. తగిన ఆర్థిక వనరులు లేక, మౌలిక సదుపాయాలు లేక, విద్యార్థుల అవసరాల పట్ల శ్రద్ధ చూపకపోవడం వలన అనేక ఇబ్బందులకు గురి అయింది.నాడు సమస్యల వలయంలో చదువుల నిలయం ఇన్చార్జుల పాలన వలన ఇక్కట్లు అప్పుడు ప్రారంభంలో వలే పూర్తిస్థాయి అధికారులను నియమించకపోవడం వలన నియమించిన ఇన్చార్జిలు హైదరాబాద్ కేంద్రంగా ఉండి పరిపాలన కొనసాగించడం వలన విద్యార్థుల లో ఆందోళన, అసంతృప్తి ఎక్కువైనాయి దానికి తోడు కొత్తగా వచ్చిన విద్యార్థులు ఇక్కడి పరిస్థితులను సరిగా అవగాహన చేసుకోక ఆత్మహత్యలకు పాల్పడడం ఆరంభమైంది. ప్రతి సంవత్సరం ఇద్దరు లేదా ముగ్గురు విద్యార్థులు ప్రాణాలు కోల్పోవడం జరిగింది. మరియు మెస్ లలో పరిశుభ్రత, నాణ్యత లేని ఆహారము పెట్టడం లాంటి పరిస్థితి ఏర్పడింది. ఎన్నిసార్లు విన్నవించుకున్న మెస్ టెండర్లు మార్చక విద్యార్థులను తీవ్ర ఇబ్బందులకు గురి చేయడం జరిగింది విద్యార్థులలో తీవ్ర అసంతృప్తి మెస్ లు సరిగా లేకపోవడం, నాణ్యత లేని భోజనము అదేవిధంగా ఇతర వసతులు సరిగా లేకపోవడం, తరచూ నీటి సమస్యలు తలెత్తడం ఇలాంటి అనేక సమస్యలు తలెత్తడం ప్రారంభమైనాయి. దీనికి తోడు మానసిక ఇబ్బందులకు గురి అయిన విద్యార్థులకు సరైన కౌన్సిలింగ్ నిర్వహించకపోవడం వలన విద్యార్థులు ఆత్మహత్యలు చేసుకోవడం జరిగింది. విద్యార్థులు ఈ ఇబ్బందులను తట్టుకోలేక ధర్నాలు చేయడం ప్రారంభం చేశారు. చరిత్రలోనే మొదటిసారిగా దాదాపు తొమ్మిది రోజులు ఆందోళన చేసి విద్యార్థులు తమ సమస్యలను పరిష్కరించుకోవాలని ప్రయత్నం చేశారు. అప్పటి ప్రభుత్వం ఇంచార్జ్ వీసీని మార్చి చేతులు దులిపేసుకుంది.సరస్వతి మాతకు వినతిపత్రం ఇచ్చిన విద్యార్థులు ఇలాంటి దుర్భర పరిస్థితుల నుండి తమను కాపాడమంటూ విద్యార్థులు కొందరు వినతి పత్రం తయారు చేసుకొని వెళ్లి బాసరలోని జ్ఞాన సరస్వతి మాత దేవాలయంలో హుండీలో ఆ పత్రాన్ని వేశారు. దేవాలయ అధికారులు హుండీ లెక్కింపులు జరుపుతున్న సమయంలో ఆ లేఖ బయటపడటం అప్పట్లో రాష్ట్రంలో తీవ్ర సంచలనం సృష్టించింది. అప్పుడు ఈ ట్రిబుల్ ఐటీ ని ఇక్కడ నడపడం కష్టమని దీనిని జేఎన్టీయూ కి అటాచ్ చేయాలని మరియు పియుసిని పూర్తిగా ఎత్తివేయాలని పియుసి లోనే ఎక్కువ ఆత్మహత్యలు జరుగుతున్నాయని అందుకే పియుసిని మెయింటైన్ చేయడం సాధ్యం కాదని ఒక ఫైల్ ను తయారు చేసి ప్రభుత్వానికి పంపడం జరిగింది. అదే సమయంలో ప్రభుత్వం మారడం కొత్తగా ఏర్పడ్డ ప్రభుత్వానికి ట్రిబుల్ ఐటీ నిర్వహణ ఒక పెను సవాలుగా మారింది. ఈ విధంగా గత సంవత్సర కాలంగా ఆర్జియూకేటి దశ దిశ మారుతున్న విషయం గమనిస్తున్నాము. దానితోపాటు బాసరకి అనుబంధంగా మహబూబ్నగర్ లో మరొక బ్రాంచ్ ను ఏర్పాటు చేసిన ఘనత గోవర్ధన్ కే దక్కుతుంది. ఇలా మునిగిపోతున్న నావను కాపాడి నూతన ఉత్సాహాన్ని అందించి ఎందరో పేద విద్యార్థుల బంగారు భవిష్యత్తును కాపాడిన ఈ ఘనుడిని సరస్వతీ పుత్రుడు అనడంలో ఏమాత్రం సందేహం లేదు.

# పోషకాహార ప్రాధాన్యంపై అవగాహన కల్పించాలి






అక్టోబర్ 16 (నిర్మల్ జిల్లా ప్రతినిధి నిజం చెపుతాం) ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి అంగన్వాడీ పిల్లలను తమ బిడ్డలుగా చూసుకోవాలి: జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ జిల్లాలో పోషణ మాసం ముగింపు వేడుకలు గురువారం పట్టణంలోని దివ్య గార్డెన్స్ లో ఘనంగా జరిగాయి. మాతా, శిశు, దివ్యాంగుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి, జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ ప్రధాన అతిథులుగా పాల్గొన్నారు. ముందుగా జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, పిల్లల్లో పోషకాహార లోపాన్ని నివారించేందుకు చేపట్టిన పోషణ మాసం కార్యక్రమం ఎంతో ఉ పయోగకరమన్నారు. ఇది ఒక్క నెల కార్యక్రమంగా కాకుండా, ప్రజల్లో నిరంతరం పోషకాహార ప్రాముఖ్యతపై అవగాహన పెంచేలా చర్యలు కొనసాగించాలన్నారు. ప్రతి అంగన్వాడీ కేంద్రంలో పిల్లలకు పోషకాహారం అందుతోందని భరోసా కల్పించాలని అన్నారు. ప్రతి చిన్నారి అంగన్వాడీలో చేరేలా అధికారులు కృషి చేయాలని సూచించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, గత నెల 17వ తేదీ నుంచి నేటివరకు అన్ని అంగన్వాడీ కేంద్రాల్లో పోషణ మాసం సందర్భంగా వివిధ కార్యక్రమాలు నిర్వహించడం జరిగిందని తెలిపారు. గర్భిణీలు, బాలింతలు, చిన్నారుల్లో పోషకాహార లోపాల నివారణపై విస్తృత అవగాహన కల్పించామన్నారు. జిల్లాలోని 931 అంగన్వాడీల్లో ప్రతిరోజూ పోషక విలువలతో కూడిన సంపూర్ణ ఆహారం అందిస్తోందని, వైద్యారోగ్య శాఖ సహకారంతో గర్భిణీ స్త్రీలు, చిన్నారుల్లో పోషకాహార లోపాన్ని నిర్మూలించే చర్యలు కొనసాగుతున్నాయని వివరించారు. అంగన్వాడీ టీచర్లు పిల్లలను తమ సొంత బిడ్డలుగా చూసుకోవాలని, బాల్యంలో పోషకాహార లోపం అధిగమిస్తే భవిష్యత్తులో పిల్లలు శారీరకంగా, మానసికంగా దృఢంగా ఎదిగి, దేశ నిర్మాణానికి తోడ్పడతారని తెలిపారు. కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించిన అంగన్వాడీ టీచర్లు, సిబ్బందిని ఈ సందర్భంగా కలెక్టర్ అభినందించారు.స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్ మాట్లాడుతూ, జిల్లాలోని అంగన్వాడీల్లో వందశాతం పిల్లలకు పోషకాహారం అందుతోందని, శాఖకు సంబంధించిన సూచికల్లో నిర్మల్ జిల్లా రాష్ట్రంలో అగ్రస్థానంలో ఉందని తెలిపారు. భవిష్యత్తులో అన్ని సూచికల్లో మెరుగైన స్థానాన్ని నిలబెట్టేలా కృషి చేస్తామనితెలిపారు.ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు పోషకాహారంపై నాటికలు, పాటల ద్వారా అవగాహన కల్పించారు. గర్భిణీ స్త్రీలకు పండ్లు, సారెలు పంపిణీ చేసి సామూహిక సీమంతం నిర్వహించగా, చిన్నారులకు అన్నప్రాసన జరిపారు. కలెక్టర్, ఎమ్మెల్యేలు పోషకాహార స్టాళ్లను పరిశీలించి, టీచర్ల సృజనాత్మకతను ప్రశంసించారు.ఈ కార్యక్రమంలో డీఈఓ భోజన్న, డిఆర్డీవో విజయలక్ష్మి, మున్సిపల్ కమిషనర్ జగదీశ్వర్ గౌడ్, సీడీపీవోలు, సంక్షేమ శాఖ అధికారులు, అంగన్వాడీ టీచర్లు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## గైర్హాజర్ ఐన సిబ్బందిని విధుల నుండి తొలగించిన జిల్లా కలెక్టర్

సూర్యాపేట అక్టోబర్ 16(నిజం చెపుతాం) మునగాల తహసిల్దార్ కార్యాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన సూర్యాపేట జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ కలెక్టర్ తనిఖీ సమయంలో సగానికి సగం సిబ్బంది విధులకు గైర్హాజరు గైర్హాజరైన సిబ్బంది అందరిని విధుల నుండి సస్పెండ్ చేసిన జిల్లా కలెక్టర్ తహసీల్దార్ వివరణ కోరిన జిల్లా



కలెక్టర్ విధులకు గైర్హాజరైన డిప్యూటీ తహసిల్దార్ ఎంపిఎస్ఓ జూనియర్ అసిస్టెంట్, రికార్డు అసిస్టెంట్లను సస్పెండ్ చేసిన జిల్లా కలెక్టర్.విధుల పట్ల అలసత్వం వహిస్తే సహించేది లేదని హెచ్చరించిన జిల్లా కలెక్టర్ రెవెన్యూ సిబ్బంది సమయపాలన పాటించాలి.ఉద్యోగులు సమయ పాలన పాటించకుంటే చర్యలు తప్పవు

# ఎల్ఐసీ ఏజెంట్ల సంఘ భవనానికి కాంపౌండ్ వాల్ నిర్మాణానికి 5 లక్షల కేంద్రాన్నిధులు మంజూరు

**- భూమి పూజ చేసిన ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి**

అక్టోబర్ 16 (నిర్మల్ జిల్లా ప్రతినిధి నిజం చెపుతాం) నిర్మల్ జిల్లా కేంద్రంలో ఎల్ఐసీ ఏజెంట్ల సంఘ భవనానికి కాంపౌండ్ వాల్ నిర్మాణ పనులు ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి భూమి పూజ నిర్వహించారు.కాంపౌండ్ వాల్ నిర్మాణానికి రూ. 5 లక్షల కేంద్ర ప్రభుత్వ నిధులు మంజూరైనట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే నల్ల ఇంద్రకరణ్ రెడ్డి, నాయకులు రావుల రాంనాథ్, మెడిసేమ్మె రాజు, పట్టణ అధ్యక్షులు ఆకుల కార్తీక్, సుంకరి సాయి తో పాటు పట్టణ బీజేపీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# దండారి ఉత్సవాల్లో బలరాం జాదవ్

నేరడిగొండ అక్టోబర్ 16,(నిజం చెపుతాం): మండల కేంద్రంలో మంగల్ మోటా గ్రామంలో దీపావళి పండుగ సందర్భంగా వారం రోజుల పాటు సంప్రదాయ బద్దంగా దండారి "గుస్సాడి "ఉత్సవాలు నిర్వహిస్తారు.ఈ ఉత్సవానికి గ్రామా ప్రజల ఆహ్వానం మేరకు తెలంగాణ రాష్ట్ర ఆధ్యాపకసంఘం ప్రధానకార్యదర్శి బలరాం జాదవ్ పాల్గొన్నారు.బలరాం జాదవ్ మాట్లాడుతు గ్రామస్తులు నిర్వహించే ఈ ఉత్సవాలు భారతదేశంలో పేరుప్రఖ్యాతులు గడించాయని అంతే కాకుండా అదివాసి బిడ్డలకు ప్రత్యేక గుర్తింపును తెచ్చి పెడుతున్నాయని అన్నారు. మన దేశ సంస్కృతి సాంప్రదాయాలను మనం కాపాడుకోవడం వల్ల ఐక్యత పెరుగుతుందని, ప్రజలు ఆనందదాయకంగా ఉంటారని, మన దేశంలో ఉన్నటువంటి



సంస్కృతి సంప్రదాయాలు ప్రపంచంలో ఎక్కడా లేవని వాటిని మనం కాపాడు కోవాలంటే ఇలాంటి ఆచారాలు పాటించాలని అన్నారు.ం

# మాజీ పాక్స్ సీఓ భోజన్న ఆరోగ్య పరిస్థితి అడిగి తెలుసుకున్నా బోథ్ ఎమ్మెల్యే శ్రీ అనిల్ జాదవ్

ఇచ్చోడ అక్టోబర్ 16, నిజం చెపుతాం): మండల కేంద్రంలోని బోరిగామా గ్రామానికి చెందిన మాజీ పాక్స్ సిఓ భోజన్న అదిలాబాద్ జిల్లా కేంద్రంలోని గజనంద్ ప్రైవేట్ హాసుపత్రిలో ఓపెన్ స్టార్ శాస్త్ర చికిత్స చేసుకోగా ఆసుపత్రిని సందర్శించి బోజన్న ఆరోగ్య పరిస్థితి డాక్టర్ కి అడిగి తెలుసుకున్న బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ వీరితో పాటు వివిధ మండలాల నాయకులు ,కార్యకర్తలు, అభిమానులు తదితరులు ఉన్నారు.



# సూక్ష్మ హరిత ఆహారం (మైక్రో గ్రీన్స్) తయారీ, మార్కెటింగ్ కార్యక్రమం అభినందనీయం

ఉమ్మడి ఆదిలాబాద్ బ్యూరో అక్టోబర్ 16 (నిజం చెపుతాం)జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ (డి ఆర్ డి ఏ) సౌజన్యంతో నిర్మల్ మండల సమాఖ్య ఆధ్వర్యంలో ధాన్యశ్రీ మహిళా ఉత్పత్తిదారుల సంస్థ (ఎఫ్ ఎఫ్ పి సి) రూపొందించిన సూక్ష్మ హరిత ఆహారం (మైక్రో గ్రీన్స్) తయారీ, మార్కెటింగ్ కార్యక్రమం అభినందనీయంగా సాగుతోంది. సుమారు 1500 మంది మహిళా రైతుల సభ్యత్వంతో ఉన్న ఈ ధాన్యశ్రీ సంస్థ, మహిళా రైతులను వ్యాపారవేత్తలుగా ఎదగే దిశగా ప్రోత్సహిస్తోంది. వ్యవసాయ ఉత్పత్తులను నాణ్యమైన సేంద్రియ పద్ధతుల్లో విలువ ఆధారిత ఉత్పత్తులుగా తయారుచేసి మార్కెట్ చేయడం ద్వారా సంస్థ మరింత లాభాలు సాధించే అవకాశం ఉందని అధికారులు పేర్కొన్నారు. ఈ సందర్భంగా జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ ప్రాజెక్టు అధికారి విజయలక్ష్మి ఆధ్వర్యంలో జరిగిన ఉదయపు నడకలో వాలా సభ్యులకు సూక్ష్మ హరిత ఆహారం ప్రాధాన్యంపై అవగాహన కల్పించారు. ప్రతిరోజు ఆహారంలో మైక్రో గ్రీన్స్‌ను చేర్చడం ద్వారా రక్తంలో చక్కెర స్థాయిలు, రక్తపోటు



నియంత్రణలో ఉండడం, రక్తశుద్ధి, హిమోగ్లోబిన్ పెరుగుదలతో పాటు శరీరానికి అవసరమైన ఫైబర్, ఆంటీ ఆక్సిడెంట్లు పుష్కలంగా అందుతాయి. మైక్రో గ్రీన్స్ వినియోగం వల్ల అనేక ఆరోగ్య ప్రయోజనాలు కలుగుతాయని డిఆర్డిఓ తెలిపారు. మహిళా రైతులు సేంద్రియ ఉత్పత్తుల ద్వారా ఆర్థికంగా స్వయం సమృద్ధిని సాధించడం సంతోషకరమని ఆమె పేర్కొన్నారు.

# బాధిత కుటుంబాన్ని పరామర్శించిన రాజ్ గోండ్ సేవా సమితి

**.జిల్లా అధ్యక్షులు న్యాయవాది పంద్రం శంకర్**

ఇచ్చోడ అక్టోబర్ 16,(నిజం చెపుతాం) ఆదిలాబాద్ జిల్లా బోథ్ మండలానికి చెందిన జుమ్మేరాత్ పోశెట్టి ఈ నెల 13న మహోర్ లో డ్రైవింగ్ చేస్తుండగా ఆకస్మత్తుగా గుండెపోటుతో మరణించిన వారి కుటుంబ సభ్యులను పరామర్శించి బాధిత కుటుంబ సభ్యులకు 5000 రూపాయల ఆర్థిక సహాయాన్ని న్యాయవాది పంద్రం శంకర్ అందించడం జరిగింది ఈసందర్బంగా వారు మాట్లాడుతూ బాధిత కుటుంబ సభ్యులకు కష్ట కాలంలో అన్నివిధాలుగా సహాయ సహకారాలు ఎల్లప్పుడూ వుంటాయిని తెలిపారు వారి వెంట రాజ్ గోండ్ సేవా సమితి జిల్లా ఉపాధ్యక్షులు రామేల్లి భోజన్న డివిజన్ అధ్యక్షులు దుర్వ విశ్వేశ్వర్ రావ్ న్యాయవాది ఆడెపు హరీష్ మాజీ




ఎంపిపి అప్క కిషన్ రాజ్ గోండ్ బోథ్ అధ్యక్షులు తోడషం గోపాల్ కుర్మే రాజన్న డోంగారి రమేష్ కార్ డ్రైవర్స్ అసోసియేషన్ సభ్యులు తబ్బు దేవేందర్ చందు మచేందర్ తదితరులు పాల్గొన్నారు.

# సోలార్ షాక్ తో గుర్తు తెలియని వ్యక్తి మృతి

నేరడిగొండ అక్టోబర్ 16 (నిజం చెపుతాం ప్రతినిధి) :అదిలాబాద్ జిల్లా నేరడిగొండ మండలంలో ఎస్సై ఇమ్రాన్ ఖాన్ వివరాల ప్రకారం దర్శన్ పత్తి జీనింగ్ వెనకాల గల బుద్ధికొండ గ్రామానికి చెందిన తుమ్మల నవీన్ రెడ్డి,కౌలు రైతు బుద్ధికొండ గ్రామ శివారులో గల వ్యవసాయ క్షేత్రంలో అడవి పందుల రక్షణ కొరకు అమర్చుకున్న సోలార్ వైరుకు తగిలి గుర్తు తెలియని ఓ వ్యక్తి మృతి



చెందాడు.మృతుడు తెల్లటి చొక్కా, జీన్స్ ప్యాంటు ధరించి ఉన్నాడు. వయస్సు దాదాపు 50గా ఉన్నట్లుగా గుర్తించారు. మృతుని వివరాలు ఇంకా తెలియరాలేదు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లుగా తెలిపారు. అనంతరం మృతిని దేహాన్ని రిమ్స్ ఆసుపత్రికి అంబులెన్స్ లో తరలించారు. తెలిసినవారు 8712659947 నంబర్ కు సంప్రదించాలని ఎస్ఐ సూచించారు.

## పశువులకు టీకాలు సకాలంలో వేయింలి

ఇచ్చోడ అక్టోబర్ 16, నిజం చెపుతాం) : మండల కేంద్రంలోని గుబ్బ గ్రామంలో గురువారం గాలికుంటు నివారణ టీకలను పశుసంవర్ధ శాఖ జిల్లా అధికారి రామారావు పర్యవేక్షించారు. ఆయన మాట్లాడుతూ పశువులకు సకాలంలో టీకలు వేయించుకొని వ్యాధుల నుంచి రక్షించుకోవాలని అన్నారు. అలాగే పాడి రైతులు పశువులకు చేయబోవు ట్యాబులను వేసుకోవాలన్నారు .ఈ కార్యక్రమంలో మండల పశువైద్యాధికారి గోవింద్ నాయక్, సిబ్బంది, పాడి రైతులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# పిఎసిఎస్ ఆధ్వర్యంలో ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం

గరిడేపల్లి అక్టోబర్ 16 (నిజం చెపుతాం) గురువారం రోజు పిఏసిఎస్ రాయినిగూడెం కేంద్ర కార్యాలయం కీతవారిగూడెం లో దాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంబోత్సవం జరిగినది. ఇట్టి కార్యక్రమం లో గరిడేపల్లి మండల ఎం ఆర్ ఓ బండ కవిత, పిఏసిఎస్ రాయినీగూడెం సంఘ చైర్మన్ జట్టుకొండ సత్యనారాయణ, ఆర్ ఐ ప్రవీణ్, పంచాయితీ కార్యదర్శీ జానికి, పిఏసిఎస్ డైరక్టర్లు బోల్లెపల్లి రామనాథం, మంగళగిరి కృష్ణ, కామల్ల సుకన్య మరియు పిఏసిఎస్ సీఈఓ నిడిగొండ కనకయ్య సంఘ సిబ్బంది. కాట్రేవుల లక్ష్మయ్య, దొంగరి శ్రీను, పాలేల్లి అంజయ్య, నకిరేకంటి సాయిలు, కేశగాని హరీష్ మరియు రైతులు ముత్తినేని సొమయ్య, ముత్తినేని సురేష్, గుండు సైదయ్య, పోర్ల వెంకటేశ్వర్లు, కాట్రేవుల సైదయ్య, పోలంపల్లి ఆనంద్ బాబు,



షేక్ సైదాహుస్సేన్, ముత్తినేని కోటేశ్వరరావు, తవిడబోయిన కనకయ్య, శీలం శ్రీనివాస్, కీత వెంకటేశ్వర్లు, కీత నవీన్, కీత శ్రీను, ముత్తినేని వెంకటేశ్వర్లు తదితరులు రైతులు పాల్గొన్నారు.

# సర్పంచుల పెండింగు బిల్లుల విడుదలకు సిఫారసు చేయండి

**- సర్పంచుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు గూడూరు లక్ష్మీ నర్సింహ్మా రెడ్డి**

నిజం చెబుతాం (కడ్తాల్): తెలంగాణ వ్యాప్తంగా ఉన్న 12769 గ్రామ పంచాయతీలలో ఐదు సంవత్సరాల పాటు అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేసి గ్రామాలను అభివృద్ధి చేసిన సర్పంచుల పెండింగ్ బిల్లులను ఇప్పించే విధంగా ప్రభుత్వానికి సిఫారసు చేయాలని సర్పంచుల సంఘం ఆధ్వర్యంలో ఈ రోజు తెలంగాణ రాష్ట్ర పోలీసు కార్యాలయంలో డీజీపీ శివధర్ రెడ్డి గారిని కలిసి విజ్ఞాపన చేశారు. గ్రామాలలో సర్పంచులు అప్పులు చేసి అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టారని రాష్ట్ర వ్యాప్తంగా సుమారు 1200 కోట్ల రూపాయల బిల్లులు పెండింగులో ఉన్నాయని, బిల్లులు అందక సర్పంచులు ఆత్మహత్యలు చేసుకున్నారని డీజీపీకి వివరించినట్లు తెలిపారు. ప్రభుత్వం ఏర్పడి 20 నెలలు కావస్తున్న ఇంకా బిల్లులు చెల్లించకపోవడంతో తాజా మాజీ సర్పంచులు తీవ్ర మనోవేదనకు గురవుతున్నారని డీజీపికి వివరించినట్లు తెలిపారు. పెండింగు బిల్లుల విడుదలకు అనేక నిరసన కార్యక్రమాలు చేపట్టినా ప్రభుత్వం నుండి స్పందన కరువైందని తెలిపారు.తాజా మాజీ సర్పంచుల పెండింగ్ బిల్లులు వెంటనే విడుదల చేసే విధంగా ప్రభుత్వానికి సిఫారసు చేయాలని వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా ఎస్సీ,ఎస్టీ విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ మాజీ సభ్యుడు పత్యా నాయక్, ముథోల్ మాజీ సర్పంచ్ రాజేందర్, వరికుప్పల గణేష్ తదితరులు పాల్గొన్నారు.

# డిసిసి అధ్యక్ష పదవికి గూడూరు దరఖాస్తు

నిజం చెబుతాం అక్టోబర్ 16 కడ్తాల్:జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్ష పదవికి కడ్తాల్ మండల కేంద్రానికి చెందిన డిసిసి అధికార ప్రతినిధి, మాజీ ఎంపీటీసీ, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు గూడూరు శ్రీనివాస్ రెడ్డి దరఖాస్తు చేసుకున్నారు. గురువారం ప్రస్తుత డిసిసి అధ్యక్షుడు, టి యు ఎఫ్ ఐ డి సి చైర్మన్ చల్లా నర్సింహా రెడ్డి కి ఆమనగల్లు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు యాట నరసింహ, ఆమనగల్లు మాజీ జెడ్పిటిసి శ్రీపాతి శ్రీనివాస్ రెడ్డి పలువురు పార్టీ నేతలతో కలిసి హైదరాబాద్ లో దరఖాస్తును అందజేశారు. పాతికేళ్లుగా పార్టీకి అందిస్తున్న సేవలను గుర్తించి తనకు అవకాశం కల్పించాలని అభ్యర్థించారు. కాంగ్రెస్ ,యువజన కాంగ్రెస్ , ఐఎన్టీయూసీలో గ్రామస్థాయి నుంచి జిల్లా స్థాయి వరకు వివిధ పదవులు చేపట్టి పార్టీ బలోపేతానికి ప్రజా సమస్యల పరిష్కారానికి తన వంతు కృషి చేశానని తెలిపారు. నాలుగు పర్యాయాలుగా కల్వకుర్తి నియోజకవర్గం లో ఎంపీ, ఎమ్మెల్యే ఎన్నికల్లో అభ్యర్థుల విజయం కోసం పనిచేశానని శ్రీనివాస్ రెడ్డి పేర్కొన్నారు. పదవులు ఉన్నా లేకపోయినా నిరంతరం ప్రజల మధ్య ఉంటూ పార్టీ బలోపేతానికి కృషి చేశానని తెలిపారు. ఒకే జెండా కింద ,విద్యార్థి దశ నుంచి కాంగ్రెస్ పార్టీలోనే కొనసాగుతూ విధేయుడుగా పనిచేస్తున్న తనకు అవకాశం కల్పిస్తే పార్టీ ఆదేశాలకు అనుగుణంగా నడుచుకుంటానని శ్రీనివాస్ రెడ్డి పేర్కొన్నారు. సీఎం రేవంత్ రెడ్డి, టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, డిసిసి అధ్యక్ష నియామక అబ్జర్వర్ ను కలిసి దరఖాస్తులను అందజేస్తానని తెలిపారు.



# ఏకాభిప్రాయంతోనే డీసీసీ అధ్యక్షుడి ఎన్నిక






**- అనిల్ కుమార్ యాదవ్**

శేర్లింగంపల్లి గురువారం అక్టోబర్ 16 ( నిజం చెబుతాం న్యూస్ కాంగ్రెస్ పార్టీని సంస్థాగతంగా బలోపేతం చేసే దిశగా డీసీసీ అధ్యక్షుల నియామక ప్రక్రియ పూర్తిచేసే దిశగా సంఘటన్ సృజన్ అభియాన్ కార్యక్రమం శేరిలింగంపల్లి సమన్వయ కమిటీ సమావేశం %వీ.న్యా% కన్వెన్షన్ హాల్ లో రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు చల్లా నరసింహ రెడ్డి అధ్యక్షతన నిర్వహించడం జరిగింది, ఇట్టి కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఏఐసీసీ అబ్జర్వర్లు తమిళ్నాడు %వీ్రా% రాబర్ట్ బ్రూస్ , టీపీసీసీ ఉపాధ్యక్షులు కోటింరెడ్డి వినయ్ రెడ్డి , రాష్ట్ర యువజన కాంగ్రెస్ అధ్యక్షులు శివ చరణ్ రెడ్డి , శేరిలింగంపల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జగదీశ్వర్ గౌడ్ , సీనియర్ కాంగ్రెస్ నాయకులు అనిల్ కుమార్ యాదవ్ , తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఏఐసీసీ, టీపీసీసీ అబ్జర్వర్లు మాట్లాడుతూ జిల్లా కాంగ్రెస్ పార్టీ (డిసిసి) కొత్త అధ్యక్షుడి ఎంపిక కోసం అభిప్రాయాలు సేకరించేందుకు ఈ సమావేశానికి విచ్చేసామని తెలియజేశారు, నాయకుల, కార్యకర్తల అభిప్రాయాలను సేకరించి ఈ నెల 22 న ఏఐసీసీకి నివేదిక అందిస్తామని తెలిపారు. మెజార్టీ అభిప్రాయం మేరకు, అన్ని అంశాలను పరిగణలోకి తీసుకుని జిల్లా అధ్యక్షుడి ఎంపికపై ఏఐసీసీ తుది నిర్ణయం తీసుకుంటుందని తెలియజేశారు.అనంతరం సీనియర్ కాంగ్రెస్ నాయకులు అనిల్ కుమార్ యాదవ్ మీడియాతో మాట్లాడుతూ.. జిల్లా అధ్యక్షుడి ఎంపిక పూర్తి పారదర్శకంగా, అందరి అభిప్రాయం మేరకు, అన్ని అంశాలను పరిగణలకు తీసుకుని ఏఐసీసీ... డీసీసీ అధ్యక్షుడి నియామకంపై తుది నిర్ణయం తీసుకుంటుందని తెలియజేశారు.అదేవిధంగా ఓట్ చోరీ అంశానికి సంబంధించి మాట్లాడుతూ...ఇప్పటికే లోక్ సభ ప్రతిపక్ష నాయకులు శ్రీ. రాహుల్ గాంధీ ఓట్ చోరీకి సంబంధించి ఆధారాలు బయటపెట్టిన, ఎలక్షన్ కమిషన్ చర్యలు తీసుకోకుండా బిజెపి కనుసన్నల్లో ఎన్నికల సంఘం పనిచేస్తుందన్నారు.

2024 లోక్సభ ఎన్నికల్లో భాగంగా కర్ణాటక రాష్ట్రంలోని బెంగుళూరు సెంట్రల్ లోక్ సభ స్థానంలోని మహాదేవపుర అసెంబ్లీ సెగ్మెంట్లో ఒక లక్ష 250 ఓట్లు దొంగ ఓట్ల దొంగతనం జరిగిందని రాహుల్ గాంధీ ఆధారాలను బయటపెట్టిన, ఎన్నికల సంఘం చర్యలు తీసుకోకుండా, ఓట్ చోరిని బయటపెట్టిన రాహుల్ గాంధీ కి క్షమాపణ చెప్పాలని, అఫిడవిట్ ఇవ్వాలని ఎన్నికల సంఘం కోరడం దుర్మార్గమన్నారు, స్వయం ప్రతిపత్తి కలిగిన ఎన్నికల సంఘం బిజెపి చెప్పు చేతల్లో పనిచేస్తూ, ప్రజాస్వామ్యాన్ని కూనీ చేస్తుందన్నారు.బీసీ రిజర్వేషన్ల పై మాట్లాడుతూ... బిసి రిజర్వేషన్లను అడ్డుకోవడంలో ప్రధాన ముద్దాయిలు బిఆర్ఎస్ – బిజెపి పార్టీలని ధ్వజమెత్తారు, కులగణన చారిత్రాత్మక నిర్ణయమని, పారదర్శకంగా నిర్వహించామని, బిజెపి – బిఆర్ఎస్ కలిసి బిసి రిజర్వేషన్లను అడ్డుకునే కుట్ర చేస్తున్నాయని విమర్శలు గుప్పించారు.కాంగ్రెస్ ప్రభుత్వం అసెంబ్లీలో చేసిన బిల్లు గవర్నర్ దగ్గర పెండింగ్ లో ఉందని, తెలంగాణ శాసన సభ ఏకగ్రీవంగా ఆమోదం తెలిపిన బిల్లును గవర్నర్ వద్ద ఆపింది బిజెపి ప్రభుత్వం కాదా అంటూ కిషన్ రెడ్డిని సూటిగా నిలదీశారు

# అంబర్‌పేట డివిజన్ న్యూ పటేల్ నగర్‌లో కార్పొరేటర్ ఇ.విజయ్ కుమార్ గౌడ్ పర్యటన

అంబర్పేట్, అక్టోబర్ 16: (నిజం చెబుతాం ) అంబర్‌పేట్ డివిజన్‌లోని న్యూ పటేల్ నగర్‌లో ఈరోజు కార్పొరేటర్ ఇ.విజయ్ కుమార్ గౌడ్ విద్యుత్ శాఖ అధికారులతో కలిసి పర్యటించారు. ఈ సందర్భంగా వారు న్యూ పటేల్ నగర్ ప్రాంతంలోని పాఠశాలల విద్యార్థులకు మరియు నివాస గృహాలకు ప్రమాదకరంగా వేలాడుతున్న విద్యుత్ తీగలను పరిశీలించి, అవి ప్రజల ప్రాణాలకు ముప్పుగా మారకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు.కార్పొరేటర్ అధికారులను ఆదేశిస్తూ, ఉన్నత ధారితీర్ణత కలిగిన 11 కెవి విద్యుత్ వైర్లు అక్కడ ఏర్పాటు చేయాలని సూచించారు. ప్రజల భద్రత విషయంలో ఎట్టి పరిస్థితుల్లోనూ రాజీపడబోమని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో విద్యుత్ శాఖ అధికారులు ఏడి సీనయ్య, ఏఈ శ్రీనివాస్, అలాగే బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు లవంగు ఆంజనేయులు, రంగు సతీష్ గౌడ్, రంగు ఉదయ్ గౌడ్, రాజ్ కుమార్, దినేష్, సత్యం, మధు, మంగమ్మ తదితరులు పాల్గొన్నారు

# ప్రతి ఒక్కరూ ఆధ్యాత్మిక చింతన కలిగి ఉండాలి

**- టాస్క్ సి ఓ ఓ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డిలిరాండడియ దేవాలయం**



నిజం చెబుతాం అక్టోబర్ 16( కడ్తాల్) కడ్తాల్ మండలం బాలాజీ నగర్ తండాలోరాండడియ దేవాలయ ప్రాంగణంలో హాథీరాం మహారాజ్ మఠం పరిరక్షణ కార్యక్రమానికి మద్దతుగా ఏర్పాటు చేసిన బోగ్ బండార్ కార్యక్రమంలో గురువారం ఐక్యత ఫౌండేషన్ చైర్మన్,కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు టాస్క్ సి ఓ ఓ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి పూజ కార్యక్రమం నిర్వహించి,తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,ఎంతో గొప్ప ప్రాచీన ప్రసిద్ధి గాంచిన గిరిజనుల ఆరాధ్యులు హాథీరాం బాబా మఠానికి సంబంధించిన వివిధ వార్తల నేపథ్యంలో మఠం పరిరక్షణకై గిరిజన సోదరులు 18వ తారీఖు తిరుపతిలో తలపెట్టిన భోగ్ బండార్ కార్యక్రమం విజయవంతమై హాథీరాం మహారాజ్ మఠం పెద్ద ఎత్తున అభివృద్ధి చెందాలని,హాతీరాం మహారాజ్ ఆశీస్సులతో అందరూ ఆనందంగా ఉండాలని కోరుకుంటున్నానని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో...కడ్తాల్ మాజీ జడ్పీటీసీ దశరథ్ నాయక్, మాజీ సర్పంచ్ లు బిచ్యా నాయక్,నరేందర్ నాయక్,శివాజీ,రచ్చ శ్రీరాములు,స్థానిక నాయకులు రాజు నాయక్,రెడ్య నాయక్,జైపాల్,రమేష్,రాము నాయక్,పాండు,గణేష్,బధ్య లతో పాటు ఐక్యత ఫౌండేషన్ సభ్యులు రఘు,మల్లేష్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం నందు ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభోత్సవం

**- చైర్మన్ అన్నం శౌరెడ్డి**



హుజూర్నగర్ మండలం అక్టోబర్ 16 నిజం చెపుతాం న్యూస్ రూరల్ హుజూర్నగర్ మండలం అమరవరం గ్రామంలో ఈరోజు వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించడం జరిగినది ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం చైర్మన్ అఅన్నెం శౌ రెడ్డి మరియు సీఈఓ ప్రారంభోత్సవం చేయడం జరిగినది ఇట్టి కార్యక్రమంలో చైర్మన్ మాట్లాడుతూ ఈ ప్రాంతంలో ఉన్న రైతులందరూ ఐకెపి సెంటర్ యందు రైతులు ధాన్యాన్ని తీసుకువచ్చి 17 శాతానికి మించి తేమ లేకుండా మంచిగా తూరిపాలు పోసి తీసుకొని రావలసిందిగా వారు అన్నారు ప్రభుత్వం కింటాకు 2389 రూపాయలు మరియు బోనస్ కూడా వస్తుంది కాబట్టి బయట వ్యక్తులకు తక్కువ ధరకు అమ్మకుండా ప్రభుత్వం చూపించిన ఐకెపి సెంటర్ ధాన్యాన్ని అమ్ముకోవాలని అన్నారు ఈ కార్యక్రమంలో చైర్మన్ అన్నెం షో రెడ్డి సీఈఓ మరియు డైరెక్టర్లు పోలబోయిన సైదులు కొప్పుల రామ్ రెడ్డి బాల సైదులు మరియు సిబ్బంది రవి తదితరులు పాల్గొన్నారు

# తెలంగాణ రాజ్యాధికార పార్టీ లో విలీనం అయిన ప్రజా సేన పార్టీ



సోమాజిగూడ, అక్టోబర్ 16(నిజం చెప్తాం): తెలంగాణ రాజ్యాధికార పార్టీ అధ్యక్షులు ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న, పార్టీ విధానాలకు ఆకర్షితులై హైదరాబాద్ సోమాజిగూడ ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఉమ్మడి కరీంనగర్ జిల్లా ,కోరుట్ల నియోజకవర్గం కి చెందిన ప్రజా సేన పార్టీ అధ్యక్షులు ఆకుల హనుమండ్లు టిఆర్పి వర్కింగ్ ప్రెసిడెంట్ సుదగాని హరిశంకర్ గౌడ్ సమక్షంలో తెలంగాణ రాజ్యాధికార పార్టీ లో ప్రజా సేన పార్టీని విలీనం చేశారు. ఈ సందర్భంగా వర్కింగ్ ప్రెసిడెంట్ హరిశంకర్ గౌడ్ మాట్లాడుతూ తీన్మార్ మల్లన్న నాయకత్వంలో 2028 లో బిసిల జెండాను ఎగురవేయడం తథ్యమని అన్నారు. అదే విధంగా ప్రభుత్వానికి బీసీ లకు 42 శాతం రిజర్వేషన్లు అంశం పై చిత్త శుద్ది లేకుండా రాజకీయ అవసరాల కోసం వాడుకుంటు,బిసిలను మభ్య పెడుతున్నారని ధ్వజమెత్తారు. ఈ కార్యక్రమంలో టిఆర్పి రాష్ట్ర ప్రధాన కార్యదర్శులు వట్టె జానయ్య యాదవ్, సంగెం సూర్య రావు, వేములవాడ మదన్మోహన్ చారి, అశోక్ ముదిరాజ్, జ్యోతి పండాల్, లింగాల గంగాధర్,కార్యదర్శులు ఆర్ భావన వేంకటేశ్, రమేష్ యాదవ్, నగేష్ ముదిరాజ్, ప్రవీణ్ రాజ్, శివవీర్ , రాష్ట్ర నాయకులు బండారపు నర్సయ్య గౌడ్, పార్టీలో చేరిన నాయకులు అహ్మద్ పాషా, గొర్రె భీమన్న , భువనగిరి అమర్, దోంతుల సందీప్, జోరిగే రజిత శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా పోలీసు అమరవీరుల దినోత్సవం జరపాలి

**- ఎస్పీ జానకి షర్మిల**



నిర్మల్ జిల్లా ప్రతినిధి,అక్టోబర్16 (నిజం చెపుతాం)పోలీస్ అమరవీరుల దినోత్సవం సందర్భంగా నిర్మల్ జిల్లాలో విస్తృత కార్యక్రమాలు అక్టోబర్ 21 నుండి 31 వరకు వ్యాసరచన, ఫోటోగ్రఫీ, షార్ట్ ఫిల్మ్ పోటీలు(డ్రగ్స్ నివారణలో పోలీసుల పాత్ర"పై విద్యార్థులకు అవకాశం %-% జిల్లా ఎస్పీ డా. జానకి షర్మిల పోలీస్ అమరవీరుల దినోత్సవం (పోలీస్ ఫ్లాగ్ డే)ను పురస్కరించుకొని జిల్లా వ్యాప్తంగా వివిధ అవగాహన కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు జిల్లా పోలీస్ అధికారి డా. జి. జానకి షర్మిల, ఐపీఎస్ తెలిపారు. అక్టోబర్ 21 నుండి 31 వరకు జరిగే ఈ కార్యక్రమాల్లో విద్యార్థులు, యువత, ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని పోలీస్ సేవల గురించి అవగాహన పొందాలని ఆమె పిలుపునిచ్చారు. విద్యార్థుల వ్యాసరచన పోటీలు:పోలీస్ అమరవీరుల సేవలను స్మరించుకుంటూ జిల్లా వ్యాప్తంగా తెలుగు, ఇంగ్లీష్, ఉర్దూ భాషల్లో వ్యాసరచన పోటీలు నిర్వహించబడతాయి.వ్యాస అంశం:"డ్రగ్స్ నివారణలో పోలీసుల పాత్ర మరియు విద్యార్థులు డ్రగ్స్ నుండి ఎలా దూరంగా ఉండగలరు"విద్యార్థులు తమ వ్యాసాలను అక్టోబర్ 24, 2025లోపు ఈ లింక్ ద్వారా సమర్పించవచ్చు: %ప్తుజాం://ఒటీఎం.స్త్రీవ/యుజెూక్2ఎవ్వచీతీవజువ3హూ %ప్రతిభ కనబరిచిన ముగ్గురు విద్యార్థులకు జిల్లా పోలీస్ కార్యాలయంలో బహుమతులు ప్రదానం చేయబడతాయి. విజేతలు రాష్ట్ర స్థాయి పోటీల్లో పాల్గొనే అర్హత పొందుతారు. పోలీసు సిబ్బందికి వ్యాసరచన పోటీలు:కేటగిరీ%-%1:కానిస్టేబుల్ నుండి అసిస్టెంట్ సబ్ ఇన్స్పెక్టర్ వరకు %-%"పని ప్రదేశంలో లింగ వివక్ష"కేటగిరీ%-%2:ఎస్.ఐ. స్థాయి మరియు పై స్థాయి అధికారులకు %-%"క్షేత్రస్థాయి పోలీసింగ్ను బలోపేతం చేయడం"పోలీసు సిబ్బంది తెలుగు, ఇంగ్లీష్, ఉర్దూ భాషల్లో 500 పదాలకు మించకుండా వ్యాసరచన చేయవచ్చు. ప్రతి కేటగిరీలో మొదటి ముగ్గురికి బహుమతులు ప్రదానం చేయబడతాయి. షార్ట్ ఫిల్మ్, ఫోటోగ్రఫీ పోటీలు యువతకు సువర్ణావకాశం:విద్యార్థులు, యువత, ఔత్సాహిక ఫోటోగ్రాఫర్లు, వీడియో గ్రాఫర్లు పోలీస్ సేవలపై, సామాజిక అంశాలపై ఫోటోలు, షార్ట్ వీడియోలు రూపొందించవచ్చు. అంశాలు: రోడ్డు ప్రమాదాలు, సైబర్ నేరాలు, కమ్యూనిటీ పోలీసింగ్, మూఢనమ్మకాల నిర్మూలన, సహజ విపత్తుల్లో పోలీసుల సేవలు మొదలైనవి.వీడియో వ్యవధి: 3 నిమిషాలకు మించరాదు.సమర్పణ చివరి తేదీ: అక్టోబర్ 24, 2025స్థలం: జిల్లా పోలీస్ కార్యాలయం %-% ఐటీ కోర్ విభాగం.జిల్లా స్థాయి విజేతలను రాష్ట్ర స్థాయికి పంపిస్తారు.

**ఓపెన్ హౌస్ %-% ప్రజలతో పోలీస్ మమేకం:** అక్టోబర్ 21 నుండి 25 వరకు ఓపెన్ హౌస్ కార్యక్రమాలు నిర్వహించబడతాయి.ఈ కార్యక్రమాల్లో ప్రజలకు పోలీస్ విధులు, ఆయుధాలు, సాంకేతిక వినియోగం, షీ టీం, భరోసా, సైబర్ సెక్యూరిటీ, డ్రగ్ నియంత్రణ విభాగం, డాగ్ స్క్వాడ్ వంటి విభాగాల పనితీరు వివరించబడుతుంది. అమరవీరుల స్మరణ సభ:అక్టోబర్ 21 ఉదయం 8:30 గంటలకు జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలోని అమరవీరుల స్థూపం వద్ద పోలీస్ అధికారులు పూలమాలలు అర్పించి ఘన నివాళులు అర్పిస్తారు.అలాగే 21 నుండి 31 వరకు ప్రజా ప్రదేశాల్లో పోలీస్ అమరవీరుల సేవలను స్మరించేందుకు బ్యానర్లు ఏర్పాటు చేయబడతాయి.జిల్లా పోలీస్ అధికారి డా. జి. జానకి షర్మిల, ఐపీఎస్ మాట్లాడుతూ "పోలీసులు ప్రజల రక్షణకై ప్రాణత్యాగం చేసిన అమరవీరులను స్మరించుకోవడం ప్రతి ఒక్కరి ఘన బాధ్యత. యువత, విద్యార్థులు ఈ పోటీల ద్వారా పోలీస్ సేవలను తెలుసుకుని, డ్రగ్స్ వంటి సామాజిక రుగ్మతల నుండి దూరంగా ఉండాలని కోరుకుంటున్నాం" అని అన్నారు.

# అక్రమంగా పట్టా చేసుకున్న వారిపై చర్య తీసుకోవాలి

**- తాహసిల్దార్ కు గిరిజనుల వినతి...**



మాడ్గుల, అక్టోబర్ 16(నిజం చెపుతాం): మండల పరిధిలోని అప్పారెడ్డిపల్లి రెవెన్యూ పరిధిలోని పకీరతాండ సమీపంలో గల సర్వేనెంబర్ 468, 470, ఆరు ఎకరాల ఇనాం భూమి రంగనాయకమ్మకు చెందిన భూమిని నిరుపేదైన పకీర తాండ గిరిజన రైతులు దశాబ్దాల కాలంగా సాగు చేస్తూ జీవనోపాధి పొందుతున్నారు.తాము ఓఆర్ సి కోసం ఇబ్రహీంపట్నం ఆర్డీవో కార్యాలయంలో దరఖాస్తు చేసుకోగా ఇంతలో ఎవరో గుర్తుతెలియని వ్యక్తి అక్రమంగా భాస్తుదారులకు తెలియకుండా ధరణిలో వారి పెరున చేసుకున్నారని ఆరోపించారు.ఎన్నో సంవత్సరాలుగా భూములను సాగు చేస్తున్న తమకు న్యాయం చేసి,ఇట్టి భూమిపై ఎలాంటి లావాదేవీలు జరిగిన తమకు తెలియజేయాలని తాహసిల్దార్ వినయ్ సాగర్ కు ఇచ్చిన వినతి పత్రంలో వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఫనీ, జయేందర్, రవీందర్,శ్రీను, శంకర్,జగదీష్,దావు నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ రంగారెడ్డి జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ గా జింకల భాస్కర్



మాడ్గుల, అక్టోబర్ 16(నిజం చెపుతాం): ఉమ్మడిరంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ ఎస్సీ సెల్ వర్కింగ్ ప్రెసిడెంట్ గా మాడ్గుల మండల కేంద్రానికి చెందిన కాంగ్రెస్ సీనియర్ నాయకులు,రేవంత్ రెడ్డి మిత్రమండలి రంగారెడ్డి జిల్లా అధ్యక్షులుగా ఉన్న జింకల భాస్కర్ గురువారం నియమితులయ్యారు. రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ ఎస్సీ సెల్ అధ్యక్షులు పాండి. పెంటయ్య ఆయనకు నియామక ఉత్తర్వు లను అందజేశారు ఎస్సీ సెల్ వర్కింగ్ ప్రెసిడెంట్ జింకల భాస్కర్ మాట్లాడుతూ పార్టీ ప్రతిష్ట కోసం అహర్నిశలు కృషి చేసినందుకు కాంగ్రెస్ పార్టీ అధిష్టానం నాకు అప్పగించిన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహిస్తానని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలను పథకాలను ప్రజలలోకి తీసుకువెళ్లి పార్టీ మరింత పటిష్టం చేసేందుకు పాటుపడతానని అన్నారు. తనపై నమ్మకం ఉంచి బాధ్యతలు అప్పగించినందుకు పిసిసి కార్యదర్శి రామ్ రెడ్డి, ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి కి, అభ్యుదయ ఫౌండేషన్ చైర్మన్ సూదిని పద్మా రెడ్డికి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బట్టు కిషన్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా ఎస్సీ సెల్ ఉపాధ్యక్షులు గ్యార నర్సింహా తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి ఒక్కరు సమతుల్య ఆహారం తీసుకోవాలి

**- ఆకుకూరలు ఎక్కువగా తీసుకువాలి**
**- నెల రోజుల పాటుసాగిన పోషణ మాసోత్సవాలు**
**- ఆకట్టుకున్న స్టాల్స్**
**- జంక్ ఫుడ్ కు దూరంగా ఉండాలి : డాక్టర్ హరీష్**



తలమడుగు అక్టోబర్ 16( నిజం చెపుతాం ప్రతినిధి ): ప్రతి ఒక్కరూ పోషకాహారం తీసుకుంటేనే ఆరోగ్యంగా ఉంటారని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ హరీష్ కుమార్ ఐసీడీఎస్ సూపర్వైజర్ విజయ తెలిపారు గురువారం మండల కేంద్రమైన అంగన్వాడీ పాఠశాల లో పోషణ మాసం కార్యక్రమం నిర్వహించారు సందర్భంగా గర్భిణీ లకు పిల్లలకు సమతుల ఆహారం జంక్ ఫుడ్ అలాగే ఎనీమియా గురించి తెలియజేశారు స్థానికంగా దొరికే రకాల ఆకుకూరల గురించి వివరించడం జరిగింది తక్కువ ఖర్చుతో ఎక్కువ పోషకాలు ఉన్న ఆహార పదార్థాలను తయారు చేసి స్టాల్ ఏర్పాటు చేయడం జరిగింది ప్రతి ఒక్కరు సమతుల్యమైన ఆహారం తీసుకోవాలని గత నెల రోజుల నుండి పోషణ పక్ష మాసో త్సవాలు నిర్వహించారు చివరగా అందరితో పోషణ ప్రతిజ్ఞ చేయించడం జరిగింది కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు రమణ మంజుల పద్మ ఆయలు గంగమ్మ వెంకటమ్మ తదితరులు పాల్గొన్నారు

# పేదరిక నిర్మూలన ఆయుధం విద్యనే




గరిడేపల్లి అక్టోబర్ 16 (నిజం చెపుతాం) పేదరికాన్ని శాశ్వతంగా నిర్మూలించడానికి విద్య ఒక్కటే పదునైన ఆయుధమని హుజూర్ నగర్ ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి మారుతి ప్రసాద్ అన్నారు. గురువారం కీతవారిగూడెం ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన న్యాయ విజ్ఞాన సదస్సులో విద్యార్థిని విద్యార్థులను ఉద్దేశించి ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 21 (ఏ) ప్రకారం గా భారత పౌరులందరికీ సమాన విద్యా ఉద్యోగ అవకాశాలు అందజేయాలని దానిని ఫలప్రదం చేయడానికి ప్రభుత్వాలు అనేక సంక్షేమ పథకాలను రూపొందించి పేదరిక నిర్మూలనకు విశేష కృషి చేస్తున్నట్లు ఆయన తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలో విద్యను అభ్యసించినట్లయితే ఇక్కడి అధ్యాపకులు ప్రభుత్వం నిర్వహించిన అన్ని పరీక్షలలో ఉత్తీర్ణత పొంది తగినటువంటి సామర్థ్యాన్ని కలిగి ఉంటారని అందువల్ల ప్రభుత్వ పాఠశాలలో విద్యను అభ్యసించడం వల్ల నాణ్యమైన విద్యను పొందవచ్చునన్నారు. ప్రభుత్వ పాఠశాలలో విద్యను అభ్యసించడం ద్వారా జీవిత సత్యాలను అర్థం తెలుసుకుంటారన్నారు. ఎవరైనా ఒక ఉద్యోగానికి అర్హులై ఉద్యోగం సంపాదిస్తే వారిని స్ఫూర్తిగా చేసుకొని కష్టపడి చదివి ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని ఆయన విద్యార్థులకు సూచించారు. నిరుపేదలై ఉండి స్వతహాగా న్యాయవాదిని నియమించుకోలేని కక్షిదారులకు న్యాయ సేవ అధికార సంస్థ ద్వారా ఉచిత న్యాయవాదిని నియమిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి చనగాని యాదగిరి, ఉపాధ్యక్షులు జక్కుల నాగేశ్వరరావు, అధికార ప్రతినిధి కాల్వ శ్రీనివాసరావు, ఏజీపి సురేష్ కుమార్, న్యాయవాదులు ఉప్పల గోపాల కృష్ణమూర్తి, భూక్య నాగేశ్వరరావు, చనగాని మహేష్, షేక్ సైదా హుస్సేన్, బుడిగె నరేష్, దాసరి మోహన్, జుట్టు కొండ సంధ్య, రమణారెడ్డి, వట్టికూటి అంజయ్య, బానోతు శ్రీను నాయక్, పెండెం సాయిరాం గౌడ్, సాముల సురేందర్ రెడ్డి, కీతా వెంకటేశ్వరరావు, కోర్టు సూపరింటెండెంట్ పానుగోతు సైదా నాయక్, ఎస్ఐ నరేష్, ప్రధానోపాధ్యాయులు సువర్ణ, న్యాయ సేవ అధికార సంస్థ సిబ్బంది అనిత, ఉపాధ్యాయులు పిట్టల నాగేశ్వరరావు, గుండు సతీష్, న్యాయశాఖ సిబ్బంది, పారా లీగల్ వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

# ముదిగొండ మండలంలోని న్యూ లక్ష్మి పురం కేజీబీవీ హాస్టల్ లో ఆరోగ్య వైద్య శిబిరం



పాలేరు, ముదిగొండ. అక్టోబర్ 16 ( నిజం చెపుతాం న్యూస్ ) జిల్లా వైద్య ఆరోగ్య శాఖధికారి ఆదేశాలతోటిప్రాథమిక ఆరోగ్యకేంద్ర వైద్యాధికారి డాక్టర్ అంకం అరుణాదేవి ఆధ్వర్యంలో మండల పరిధిలోని న్యూ లక్ష్మి పురం హాస్టల్ లో గురువారం ఉచిత ఆరోగ్య వైద్య శిబిరం నిర్వహించారు. హాస్టల్ ఆవరణలో నీరు నిల్వ లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. సీజనల్ వ్యాధుల నిర్మూలనకు హాస్టల్ విద్యార్థిని లకు ఆరోగ్య నియమాలు పాటించాలన్నారు. చేతుల పరిశుభ్రత, వ్యక్తిగత పరిశుభ్రత, కిషోరా బాలికల కు నెలసరి సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, జ్వరం లు ఏమన్నా వచ్చిన ప్రతి ఒక్కరు పీహెచ్ సి కి రావాలని, వైద్యాధికారి తెలియపరిచారు.తదుపరి ప్రతి ఒక్కరికి క్యాన్సర్, టొబాకో, మానసిక ఆరోగ్యం ప్రత్యేకంగా సిపిఆర్ గురించి అత్యవసర పరిస్థితుల్లో వైద్య సహాయం అందే వరకు ముఖ్యమైన అవయవలకు రక్త ప్రసరణ ను కొనసాగించడం లో ఇది కీలక పాత్ర పోషిస్తుంది. అని వైద్యాధికారి తెలపడం జరిగింది.అనంతరం పలువురికి పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు అందజేశారు. ఈ కార్యక్రమంలో సి యచ్ ఓ మధుసూదానరావు,సూపర్ వైజర్ లత, పద్మావతి, ఏ యన్ మ్ రత్నకుమారి,సంబంధిత ఆశ కార్యకర్తలు, విద్యార్థినిలు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

Printed, Published and Owned by KAMELLA KANTHAIAH Printed at CHAITHANYA PUBLICATIONS, H.No. 1-132,Sai Baba Theatre Road, Huzurnagar, Dist:Suryapet-508204, Telangana., and Published at H.No. 2-166,Yepala Singaram (V), Huzurnagar (M), Suryapet-508204,Telangana. Editor: KAMELLA KANTHAIAH. RNI. No:TELTEL/2022/83478. Cell:9848581888. Email Id: varshaspurthi@gmail.com.

# త్వరలో జర్నలిస్టులకు అక్రిడిటేషన్లు

**- మంత్రి పొంగిలేటి శ్రీనివాస్ రెడ్డి**

పాలేరు, అక్టోబర్ 16 ( నిజం చెపుతాం న్యూస్ )జర్నలిస్టుల గౌరవాన్ని కాపాడేవిధంగా అక్రిడిటేషన్ పాలసీ అర్హులైన జర్నలిస్టులకు ప్రభుత్వం అమలు చేసే సంక్షేమ పథకాలు అందేలా పాలసీ రూపకల్పన జర్నలిస్టుల సంక్షేమానికి గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి నాయకత్వంలోని ప్రజాప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఈనెల చివరినాటికి పాలసీ విధివిధానాలను ఒక కొలిక్కి తీసుకురావాలని అధికారులకు ఆదేశం చేశారు.




# అసెంబ్లీలో ఆమోదించిన 42% బీసీ రిజర్వేషన్ బిల్లును కేంద్ర ప్రభుత్వం వెంటనే పార్లమెంటులో 9వ షెడ్యూల్లో చేర్చాలి

**- సిపిఐ (ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కామ్రేడ్ బండి రమేష్**

పాలేరు, అక్టోబర్ 16 ( నిజం చెపుతాం న్యూస్ ) అసెంబ్లీ ఆమోదించిన 42% బిసి రిజర్వేషన్ బిల్లును కేంద్రం ప్రభుత్వం వెంటనే పార్లమెంట్ లో 9వ షెడ్యూల్ లో చేర్చాలి లేకపోతే బిసి వ్యతిరేకిగా బిజెపి చరిత్ర లో నిలిచిపోతుంది. కేంద్రం లో బిసి రిజర్వేషన్ బిల్లును అడ్డుకుంటూ రాష్ట్రం లో బిసి బిల్లుకు మద్దతు ఇచ్చినట్టు నటిస్తూ ధ్వంద వైఖరిని ఆవలంబిస్తున్న బిజెపి వైఖరిని తెలంగాణ ప్రజలు ఎండగట్టాలని ఈ రోజు ఖమ్మం రూరల్ మండలం వరంగల్ క్రాస్ రోడ్ లో జరిగిన సిపిఐ(యం) మండల కమిటీ సమావేశం లో పార్టీ జిల్లా కార్యదర్శివర్గ




సభ్యులు కా. బండి. రమేష్ పిలుపునిచ్చారు. ఈ సమావేశం లో పార్టీ ఒజిల్లా కమిటీ సభ్యులు నంద్ర ప్రసాద్, షైక్ బషీర్, మండల కార్యదర్శి ఊరడి సుదర్శన్ రెడ్డి, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# ఏఐసీసీ పిలుపుమేరకు ఓట్ చోరీ పై అవగాహన ర్యాలీ

బోనకల్ అక్టోబర్ 16 నిజం చెపుతాం బోనకల్ మండల కేంద్రంలో ఓట్ చోరీపై బోనకల్ మండల పరిధిలోగల అన్ని గ్రామ శాఖ అధ్యక్షులు కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆధ్వర్యంలో ఓట్ స్టోరీ పై భారీ ర్యాలీ నిర్వహించారు మండల కేంద్రంలో మానవహారం నిర్వహించి ప్రజలకు ఓటు చోరీపై అవగాహన కల్పించారు ఓట్ చోరీపై సంతకాల సేకరణ చేపట్టారు ఈ కార్యక్రమంలో మధిర నియోజకవర్గ ఆత్మ కమిటీ చైర్మన్ కర్నాటి రామకోటేశ్వరావు, పిసిసి మెంబర్ పైడిపల్లి కిషోర్ కుమార్, మండల కాంగ్రెస్ అధ్యక్షులు గాలి దుర్గారావు, మండల కాంగ్రెస్ సీనియర్ నాయకులు చేబ్రోలు వెంకటేశ్వర్లు, మండల బీసీ సెల్ అధ్యక్షులు కందుల పాపారావు, క్లస్టర్ ఇంచార్జు ఎర్రం శెట్టి సుబ్బారావు, పిల్లలమర్రి నాగేశ్వరావు,గూడా నరసయ్య శాస్త్రి, బోనకల్ గ్రామ శాఖ అధ్యక్షుడు తోటపల్లి స్వామి, బీపీ నాయక్, గాంధీ పదం కన్వీనర్ పాసంగల కోటేశ్వరావు,కాంగ్రెస్ కమిటీ సభ్యులు కాంగ్రెస్ ముఖ్య నాయకులు అన్ని గ్రామాల సేల్స్ నాయకులు కాంగ్రెస్ అభిమానులు కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు



# రక్తదాన శిబిరంను విజయవంతం చేయండి

**- ఎస్సై పొదిలి వెంకన్న**

బోనకల్:అక్టోబర్ 16 నిజం చెపుతాం పోలీస్ అమర వీరులు దినోత్సవం సందర్భంగా బోనకల్ పోలీస్ వారి సహకారంతో ఆశ్రయసేవా సొసైటీ ఆధ్వర్యంలో తలసేమియా వ్యాధితో బాధపడుతున్న చిన్నారుల కొరకు 18వ తేదీ శనివారం,కటకం శ్రీనివాసరావు కాంప్లెక్స్ నందు ఎంపీడీఓ కార్యాలయం దగ్గర ఖమ్మం రోడ్ బోనకల్ నందు ఏర్పాటు చేస్తున్న రక్తదాన శిభిరంను విజయవంతం చేయగలరని బోనకల్ ఎస్సై



పొదిలి వెంకన్న అన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తలసేమియా వ్యాధి తో బాధపడుతున్న చిన్నారుల కు ప్రతి 15రోజులకు ఒక సారి రక్త మార్పిడి చేయాల్సి వస్తుంది, అలా మార్పిడి చేయలేని పక్షంలో చిన్నారులు చనిపోయే ప్రమాదం ఉన్నది,కాబట్టి ప్రతి ఒక్కరూ మానవతా దృక్పథంతో రక్తదానం చేసి చిన్నారులకు జీవితాన్ని ప్రసాదించాలని,అన్ని గ్రామండలంలోనిమాల యువత రక్తదాన కార్యక్రమంలో పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన పిల్పునిచ్చారు.

# ఏకాభిప్రాయంతోనే డీసీసీ అధ్యక్షుడి ఎన్నిక..

**-మారబోయిన అనిల్ కుమార్ యాదవ్..**

శేరిలింగంపల్లి, అక్టోబర్ 16 నిజం చెపుతాం ( శ్రీకాంత్ ) : - కాంగ్రెస్ పార్టీని సంస్థాగతంగా బలోపేతం చేసే దిశగా డీసీసీ అధ్యక్షుల నియామక ప్రక్రియ పూర్తిచేసే దిశగా సంఘటన్ సృజన్ అభియాన్ కార్యక్రమం శేరిలింగంపల్లి సమన్వయ కమిటీ సమావేశం ఎం.ఎస్. పి కన్వెన్షన్ హాల్ లో రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు చల్లా నరసింహారెడ్డి అధ్యక్షతన నిర్వహించడం జరిగింది, ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఏఐసీసీ అబ్జర్వర్లు తమిళ్నాడు ఎం.పి రాబర్ట్ బ్రూస్ , టీపీసీసీ ఉపాధ్యక్షులు కోటింరెడ్డి వినయ్ రెడ్డి , రాష్ట్ర యువజన కాంగ్రెస్ అధ్యక్షులు శివ చరణ్ రెడ్డి , శేరిలింగంపల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జగదీశ్వర్ గౌడ్ , సీనియర్ కాంగ్రెస్ నాయకులు అనిల్ కుమార్ యాదవ్ , తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఏఐసీసీ, టీపీసీసీ అబ్జర్వర్లు మాట్లాడుతూ జిల్లా కాంగ్రెస్ పార్టీ (డిసిసి) కొత్త అధ్యక్షుడి ఎంపిక కోసం అభిప్రాయాలు సేకరించేందుకు ఈ సమావేశానికి విచ్చేసామని తెలియజేశారు, నాయకుల, కార్యకర్తల అభిప్రాయాలను సేకరించి ఈ నెల 22 న ఏఐసీసీకి నివేదిక అందిస్తామని తెలిపారు. మెజార్టీ అభిప్రాయం మేరకు, అన్ని అంశాలను పరిగణలోకి తీసుకుని జిల్లా అధ్యక్షుడి ఎంపికపై ఏఐసీసీ తుది నిర్ణయం తీసుకుంటుందని తెలియజేశారు.అనంతరం సీనియర్ కాంగ్రెస్ నాయకులు అనిల్ కుమార్ యాదవ్ మీడియాతో మాట్లాడుతూ.. జిల్లా అధ్యక్షుడి ఎంపిక పూర్తి పారదర్శకంగా, అందరి అభిప్రాయం మేరకు, అన్ని అంశాలను పరిగణలకు తీసుకుని ఏఐసీసీ... డీసీసీ అధ్యక్షుడి నియామకంపై తుది



నిర్ణయం తీసుకుంటుందని తెలియజేశారు.బిసి రిజర్వేషన్లను అడ్డుకోవడంలో ప్రధాన ముద్దాయిలు బిఆర్ఎస్ , బిజెపి పార్టీలని ధ్వజమెత్తారు, కులగణన చారిత్రాత్మక నిర్ణయమని, పారదర్శకంగా నిర్వహించామని, బిజెపి - బిఆర్ఎస్ కలిసి బిసి రిజర్వేషన్లను అడ్డుకునే కుట్రం చేస్తున్నాయని విమర్శలు గుప్పించారు.కాంగ్రెస్ ప్రభుత్వం అసెంబ్లీలో చేసిన బిల్లు గవర్నర్ దగ్గర పెండింగ్ లో ఉందని, తెలంగాణ శాసన సభ ఏకగ్రీవంగా ఆమోదం తెలిపిన బిల్లును గవర్నర్ వద్ద ఆపింది బిజెపి ప్రభుత్వం కాదా అంటూ కిషన్ రెడ్డిని సూటిగా నిలదీశారు.

# 18న జరిగే రాష్ట్ర బంద్ సెగ ఢిల్లీకి తాకాలి: ఆర్ కృష్ణయ్య

**- రాష్ట్ర బంద్ ఆరంభం మాత్రమే: జాజుల శ్రీనివాస్ గౌడ్**

**- బంద్ ఫర్ జస్టిస్ తో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ పీఠాలు కదిలిపోవాలి: విజిఆర్ నారగోని**

**- రాజ్యాంగ సవరణ మాత్రమే బీసీలకు శ్రీరామరక్ష: డి. రాజారామ్ యాదవ్**

**- బీసీ జర్నలిస్టుల అసోసియేషన్ మీడియా సమావేశంలో బీసీ జేఏసీ నేతల పిలుపు**

సోమాజిగూడ, అక్టోబర్ 16(నిజం చెప్తాం): ఈనెల 18న జరిగే రాష్ట్ర బంద్ సెగ ఢిల్లీకి తాకాలని బీసీ జేఏసీ చైర్మన్ ఆర్ కృష్ణయ్య పిలుపునిచ్చారు. గురువారం ఉదయం హైదరాబాద్ సోమాజిగూడ ప్రెస్ క్లబ్ లో సీనియర్ జర్నలిస్టు రమణ కుమార్ అధ్యక్షతన బీసీ జర్నలిస్టుల అసోసియేషన్ ఏర్పాటు చేసిన సమావేశానికి బీసీ జేఏసీ నేతలతో కలిసి ఆయన హాజరయ్యారు. అనంతరం ఆర్.కృష్ణయ్య మాట్లాడుతూ.. 42 శాతం రిజర్వేషన్లు సాధించేవరకు ఈ పోరాటం ఆగదని, బీసీలంతా ఏకమై రాష్ట్ర బంద్ ను విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు. రాష్ట్ర బంద్ ముగింపు కాదని.. ఇది ఆరంభం మాత్రమేనని వర్కింగ్ చైర్మన్ జాజుల శ్రీనివాస్ గౌడ్ అన్నారు. హైకోర్టు ఇచ్చిన తీర్పుపై సుప్రీంకోర్టు స్టే ఇవ్వడానికి నిరాకరించడం బీసీల పట్ల వ్యవస్థలు వ్యతిరేకంగా ఉన్నాయనడానికి నిదర్శనమని వైస్ చైర్మన్ విజిఆర్ నారగోని ఆరోపించారు. హైకోర్టు తీర్పుపై సుప్రీంకోర్టు స్టే ఇవ్వకపోవడానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పూర్తి బాధ్యత వహించాలని బీసీ జేఏసీ కో చైర్మన్ డి. రాజారాం యాదవ్ అన్నారు. బీసీలకు 42శాతం రిజర్వేషన్ల పట్ల ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, కాంగ్రెస్ ప్రభుత్వానికి ఏ మాత్రం చిత్తశుద్ధి లేదని ఆరోపించారు. సమగ్ర కులగణన మొదలుకొని..



బిల్లును రాష్ట్రపతికి పంపడం, అది పెండింగ్ లో ఉండగానే ఆర్డినెన్స్ తేవడం, ఆర్డినెన్స్ గవర్నర్ దగ్గర పెండింగ్ లో ఉండగానే జీవో 9ని తీసుకురావడం వరకు రేవంత్ రెడ్డి చేసిన తప్పిదాల వల్లే కోర్టులు బీసీ రిజర్వేషన్లను కొట్టేసే పరిస్థితి వచ్చిందని రాజారాం యాదవ్ విమర్శించారు. ఇప్పటికైనా జనాభా ప్రాతిపదికన ఎస్సీ, ఎస్టీ సోదరులకు రాజ్యాంగంలో రక్షణ కల్పించినట్టుగానే.. రాజ్యాంగ సవరణ ద్వారా బీసీల రిజర్వేషన్లకు రక్షణ కల్పించాలని రాజారామ్ యాదవ్ డిమాండ్ చేశారు. అలాగే మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ చెప్పినట్లు.. రిజర్వేషన్ల అమలును రాష్ట్రాలకే అప్పగించాలని, అప్పుడే బీసీలకు న్యాయం జరుగుతుందని అన్నారు. దీని కోసం భవిష్యత్తులో జరిపే సుదీర్ఘ పోరాటంలో కులాలు, సంఘాలు, పార్టీలకు అతీతంగా ఉద్యమించడానికి అందరూ కలిసి రావాలని రాజారాం యాదవ్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బీసీ జర్నలిస్టుల అసోసియేషన్ నాయకులు మేకల కృష్ణ, కొత్త లక్ష్మణ్ పటేల్, నీలకంఠం ముదిరాజ్, బొమ్మ అమరేందర్, వివిధ కుల సంఘాలు బీసీ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

# సమాజ హితం కోరే వ్యక్తి రాజగోపాల్ రెడ్డి

**- ప్రజాల శ్రేయస్సు కోసమే ఆయన పిలుపు**



సంస్థాన్ నారాయణపురం,అక్టోబర్16,(నిజం చెపుతాం):మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి వైన్ షాపుల నిర్వహణపై తీసుకున్న సాహసోపేతమైన,సమాజహితమైన నిర్ణయాలు రాష్ట్ర యావత్తు హర్షిస్తుందని కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు దోనూరు జైపాల్ రెడ్డి అన్నారు.ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ సాయంత్రం 4 గంటల నుండి 9 గంటల వరకు మాత్రమే వైన్ షాపులు అనుమతించడం,సిట్టింగ్ పర్మిషన్ రద్దు చేయడం,బెల్ట్ షాపులను పూర్తిగా నిర్మూలించడం,వైన్ షాపులు ఊరుకి బయట ఉండాలనే ఆదేశం ఇవ్వడం ఇవన్నీ మునుగోడు ప్రజల భవిష్యత్తు కోసం తీసుకున్న ప్రజాహిత నిర్ణయాలు అని జైపాల్ రెడ్డి తెలియజేశారు.గ్రామాల్లో గమనిస్తే,మధ్యతరగతి కుటుంబాలు,రోజు వారి కూలీలు,ముఖ్యంగా యువత,మహిళల విన్నపాలను పరిగణనలోకి తీసుకొని,మార్పు మన నియోజకవర్గం నుంచే ప్రారంభమవ్వాలనే ఆలోచనతో ఈ చారిత్రాత్మక నిర్ణయం తీసుకోవడం నిజంగా ప్రేరణాత్మకం.బెల్ట్ షాపుల నిర్మూలనతో గ్రామాల్లో ప్రశాంతత పెరుగుతుంది.కుటుంబాల్లో ఆనందం నెలకొంటుంది.సమాజంలో ఆరోగ్యకరమైన మార్పు మొదలవుతుందని,ఇకపై పని చేసుకునే వారు మద్యం బానిసలుగా కాకుండా,సాయంత్రం ఇంట్లో పరిమితంగా తాగి విశ్రాంతి తీసుకునే అలవాటు ఏర్పడుతుంది.దీనివల్ల ప్రమాదాలు తగ్గి,కుటుంబాలు బాగుపడతాయి,సమాజం బలపడుతుంది.మన సమాజాన్ని,మన భవిష్యత్తును మనమే నిర్మిద్దాం.ప్రజా ప్రయోజనాన్ని కాపాడే ఈ నిర్ణయానికి మద్దతు తెలపడం మనందరి కర్తవ్యం అని ఆయన తెలియజేశారు.

# అందరూ ఏకతాటిపై పనిచేసి కాంగ్రెస్ పార్టీనీ గెలిపించాలి





సోమాజిగూడ, అక్టోబర్ 16(నిజం చెప్తాం): జూబ్లీహిల్స్ నియోజకవర్గంలోని షేక్‌పేట్ డివిజన్ లోని %ూ=% కన్వెన్షన్ హాల్లో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో బూత్ స్థాయి సమావేశం ఘనంగా నిర్వహించబడింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా ఏఐసీసీ సెక్రటరీ విశ్వనాథన్ సర్ రాష్ట్ర మంత్రివర్యులు వివేక్ వెంకటస్వామి, పొన్నం ప్రభాకర్, మాజీ ఎంపీ ఆజారుద్దీన్ సాహెబ్, జూబ్లీహిల్స్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్, మైనారిటీ చైర్మన్ ఫహీం భాయ్ గారు.. నియోజకవర్గ చైర్మన్ అజ్మతుల్లా, డివిజన్ అధ్యక్షుడు సత్యనారాయణ, యువ కాంగ్రెస్ అధ్యక్షుడు రఘునందన్ పాల్గొన్నారు. నాయకులు మాట్లాడుతూ..ప్రతి బూత్ స్థాయిలో పార్టీ బలోపేతం కోసం ప్రతి కార్యకర్త కృషి చేయాలని, ఇంటింటికీ వెళ్లి కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాలను ప్రజలకు చేరవేయాలని, రాబోయే ఉపఎన్నికల్లో పార్టీ అభ్యర్థి విజయం సాధించేందుకు అందరూ ఏకతాటిపై పనిచేయాలని పిలుపునిచ్చారు. “ప్రతి ఓటు కాంగ్రెస్ పార్టీ గెలుపు దిశగా ఒక అడుగు అవుతుంది. ప్రజల నమ్మకాన్ని నిలబెట్టడం మన బాధ్యత,” అని నాయకులు పేర్కొన్నారు.

# పోషణంపై అవగాహన కల్పించిన అధికారులు

ఆలేరు అక్టోబర్ 16 (నిజం చెపుతాం) పోషణామాసం సందర్భంగా ఆలేరు మూడవ అంగన్వాడీ కేంద్రంలో సిడిపిఓ రేఖల స్వరాజ్యం ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా సిడిపిఓ స్వరాజ్యం మాట్లాడుతూ జంక్ ఫుడ్ వల్ల కలిగే హానులు,గర్భిణీలు మరియు బాలింతలు సమతుల ఆహారం తీసుకోవాల్సిన ప్రాముఖ్యత, “1000 రోజుల” పోషణ ప్రాధాన్యత,అలాగే ఆరు నెలల నుండి మూడు సంవత్సరాల పిల్లలకు అనుబంధ ఆహారం ఇవ్వాల్సిన అవసరంపై వివరంగా అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో గర్భిణీ స్త్రీలైన నంద, మమత, మద్దెల శిరీష, మాయా, రజితలకు శ్రీమంతాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్లు ఉమారాణి, జ్యోతి, అంగన్వాడీ టీచర్లు పద్మ, పుష్పలత, అనురాధ, సావిత్రి, శారద, సరిత, నవీనా, ఝాన్సీ రాణి, ఫాతిమా, తల్లులు, గర్భిణీలు మరియు బాలింతలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.ం




# భీమనపల్లి ఉపాధ్యాయుల డిప్యూటేషన్ రద్దు చేయాలి

భూదాన్ పోచంపల్లి,అక్టోబర్16:నిజం చెపుతాం (మహేష్) :-ఉపాధ్యాయుల కొరతను దృష్టిలో ఉంచుకుని, భూదాన్ పోచంపల్లి మండలం భీమనపల్లి గ్రామ ప్రభుత్వ పాఠశాలలో ఉపాధ్యాయుల సంఖ్య తగ్గి, విద్యార్థుల బోధనకు తీవ్ర అంతరాయం కలుగుతుంది. కావున పాఠశాలలో విద్యార్థుల సంఖ్య, డిప్యూటేషన్‌పై ఉన్న ఉపాధ్యాయుల తక్షణమే , తన మూల పాఠశాల అయిన భీమనపల్లి ప్రభుత్వ పాఠశాలలో విధుల్లో చెర్చాలి అని ప్రభుత్వ పాఠశాలల్లో బోధన సక్రమంగా జరిగేలా చూడటానికే భీమనపల్లి ప్రభుత్వ పాఠశాలలో ఉపాధ్యాయుల కొరత సమస్య తీరి, విద్యార్థులకు మెరుగైన విద్యబోధన తిరిగి లభించాలని సిలువేరు శేఖర్,కంటే లింగస్వామి,విద్యావంతులు, యువకులు, గ్రామస్తులు %వీ.జు.ూ% గారిని కలిసి వినతి పత్రం ఇచ్చారు..



# మృతుడి కుటుంబానికి 5వేల ఆర్థిక సహాయం అందించిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత అర్ధ వెంకట్ రెడ్డి

చౌటుప్పల్,అక్టోబర్16(నిజం చెపుతాం):చౌటుప్పల్ మండల పరిధిలోని ఎనగండి తండ గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు,చౌటుప్పల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ నీలు నాయక్ తండ్రి కరంటోతు బిచ్చ నాయక్ శుక్రవారం మధ్యాహ్నం అనారోగ్యంతో మరణించారు.విషయం తెలుసుకున్న కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు అర్ధ వెంకట్ రెడ్డి శనివారం మృతుని పార్థివ దేహానికి పూలమాలలు వేసి, నివాళులర్పించారు.అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి 5వేల రూపాయలను ఆర్థిక సహాయంగా అందజేశారు.వారితో పాటు చౌటుప్పల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ కరంటోతు శంకర్ నాయక్,గ్రామశాక అధ్యక్షుడు



రాజు నాయక్,మాజీ ఉప సర్పంచ్ లచ్చు నాయక్,చౌటుప్పల్ మండల ఎస్టి సెల్ అధ్యక్షుడు శ్రీనివాస్ నాయక్,కుమార్ నాయక్,నరసింహ తదితరులు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించిన ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య

ఆత్మకూర్(ఎం) అక్టోబర్ 16(నిజం చెపుతాం) పల్లెర్ల గ్రామంలో ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య మార్నింగ్ వాక్ కార్యక్రమం పాల్గొని ఇందిరమ్మ ఇళ్ల పనులను పరిశీలించారు.బీర్ల ఫౌండేషన్ ఆధ్వర్యంలో వాటర్ ప్లాంట్ ప్రారంభించారు. అనంతరం పల్లెర్ల లింగరాజుపల్లి గ్రామాలల్లో పాక్స్ ఆధ్వర్యంలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తడిసిన ప్రతీ గింజ ప్రభుత్వం కొనుగోలు చేస్తుంది రైతులు ఎవరు అధైర్య పడొద్దు అని అన్నారు.ఈ కార్యక్రమం లో ఆర్డీఓ కృష్ణారెడ్డి, ఎంఆర్వో లావణ్య, ఎంపీడీఓ రాములు మాజీ జడ్పీటీసీ కొడిత్యాల నరేందర్ గుప్తా,మాజీ ఎంపీటీసీ మల్లారెడ్డి,మార్కెట్ కమిటీ చైర్మన్ నిర్మల వెంకటేశం, డైరెక్టర్స్,నర్సింహా, వినోద,పాక్స్ చైర్మన్ శేఖర్ రెడ్డి, డైరెక్టర్ నర్సింహా కమిటీ మెంబర్లు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు లక్ష్మారెడ్డి,పల్లెర్ల కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు నల్లారెడ్డి మాజీ వార్డు మెంబర్లు యూత్ నాయకులు మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు





# అంగన్వాడీ సేవలను సద్వినియోగం చేసుకోవాలి

**- ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య**

ఆత్మకూర్(ఎం) అక్టోబర్ 16(నిజం చెపుతాం) అంగన్వాడి సెంటర్ల ద్వారా ప్రభుత్వం అందజేస్తున్న సేవలను సద్వినియోగం చేసుకోవాలని ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య అన్నారు.మండల కేంద్రంలో ఫంక్షన్ హాల్ లో నిర్వహించిన పోషణ మాసం కార్యక్రమానికి ముఖ్య అతిధిగా పాల్గొని మాట్లాడారు.అంగన్వాడి కేంద్రంలో ప్రభుత్వం అందిస్తున్న పోషక ఆహారాలను సద్వినియోగం చేసుకోవాలని, గర్భిణీ స్త్రీలకు, చిన్న పిల్లల తల్లులకు





సూచించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ కృష్ణారెడ్డి, సీపీడీఓ జోష్నా,ఎంఆర్వో లావణ్య, ఎంపీడీఓ రాములు మాజీ జడ్పీటీసీ కొడిత్యాల నరేందర్ గుప్తా,,మార్కెట్ కమిటీ చైర్మన్ నిర్మల వెంకటేశం, డైరెక్టర్స్,నర్సింహా, వినోద, పాక్స్ డైరెక్టర్ నర్సింహా, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు లక్ష్మారెడ్డి ఓబీసీ మండల అధ్యక్షులు ఉప్పలయ్య,మాజీ సర్పంచ్ నగేష్ మాజీ వార్డు మెంబర్లు అంగన్వాడీ టీచర్లు,ఆశా వర్కర్లు, గర్భిణీలు తదితరులు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోలు వెంటనే ప్రారంభించాలి

**- రైస్ మిల్లుల కేటాయింపు జరగాలి మద్దతు ధర చెల్లించాలి**

**- రైతు సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు బండ శ్రీశైలం డిమాండ్**

మునుగోడు అక్టోబర్ 16 (నిజం న్యూస్): మునుగోడు మండలం కల్వలపల్లి గ్రామంలోని వడ్ల కొనుగోలు కేంద్రాన్ని రైతు సంఘం ఆధ్వర్యంలో రైతు సంగం నాయకులు సందర్శించారు. ఈ సందర్భంగా రైతు సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు బండా శ్రీశైలం మాట్లాడుతూ ఎఆరుగాలం కష్టపడి పండించిన రైతుల ధాన్యం వడ్ల కొనుగోలు కేంద్రాల్లో పోశారనీ, అయితే నేటికీ ప్రభుత్వ యంత్రాంగం కొనుగోలు ప్రారంభించకపోవడం రైతాంగాన్ని తీవ్రంగా నిరాశపరుస్తోందని" అన్నారు. రైస్ మిల్లుల కేటాయింపు ఇప్పటికీ జరగలేదని, రైతులు మాచర్ వచ్చినప్పటికీ ధాన్యం కొనుగోలు లేక ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. దీంతో రైతులు నేరుగా రైస్ మిల్లులకు ధాన్యం ఇచ్చే పరిస్థితి ఏర్పడి, క్వింటాలుకు రూ.1600%-%1800 మాత్రమే ఇస్తూ మధ్యవర్తులు దోపిడీ చేస్తున్నారని ఆయన తీవ్రంగా విమర్శించారు.అకాల వర్షాలతో తడిసిన ధాన్యాన్ని కూడా ప్రభుత్వం కొనుగోలు చేయాలని డిమాండ్



చేశారు. ఇప్పటికే పత్తి పంట నష్టపోయి రైతులు తీవ్ర ఇబ్బందుల్లో ఉన్నారని, పెట్టుబడులు తిరిగి రాని పరిస్థితి నెలకొన్నదని చెప్పారు.గతంలో ప్రభుత్వం కొనుగోలు చేసిన ధాన్యానికి బోనస్ ఇవ్వకపోవడం రైతులపై పెద్ద భారమని విమర్శించారు. "రాష్ట్ర ప్రభుత్వం రైతులకు ఇచ్చిన మాట నిలబెట్టుకొని, వెంటనే ధాన్యం కొనుగోలు చర్యలు ప్రారంభించి, రైస్ మిల్లులను కేటాయించి, బోనస్ చెల్లించాలి" అని ఆయన డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా కమిటీ సభ్యులు సాగర్ల మల్లేష్ , మండల కమిటీ సభ్యులు శివర్ల వీరమల్లు, రైతులు పర్నే సత్తిరెడ్డి, జక్కలి దేవయ్య, గోలి సైదులు, పర్నె కలమ్మ తదితరులు పాల్గొన్నారు...

# ప్రభుత్వం వేసిన లీవ్ పిటిషన్ సుప్రీంకోర్టు కొట్టివేయడం బీసీల హక్కులను కాలరాయడమే

**-ఈతాప రాములు**

వలిగొండ అక్టోబర్ 16 (నిజం చెపుతాం) బీసీలకు 42 శాతం రిజర్వేషన్ అమలుకై హైకోర్టులో స్టే విధించగా రాష్ట్ర ప్రభుత్వం దేశ అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టులో లీవ్ పిటిషన్ వేయగా సుప్రీంకోర్టు ధర్మాసనం లీవ్ పిటిషన్ కొట్టివేయడం బీసీల హక్కులను కాలరాయడమేనని సీనియర్ జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు ఈతాప రాములు ఆవేదన వ్యక్తం చేశారు. గురువారం ఆయన మండల కేంద్రంలో ఒక పత్రిక ప్రకటన విడుదల చేసి అనంతరం మాట్లాడుతూ బీసీలు దేశ జనాభాలో ఎంత



శాతం వారికి అంత శాతం హక్కులు రావాల్సి ఉందని, బిజెపి ప్రభుత్వం కావాలనే ద్వంద నీతితో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ అమలు కాకుండా కుట్రలు పన్నుతుందని ఆయన విమర్శించారు. బీసీల రిజర్వేషన్ అమలుపై స్టే విధించడం బీసీల మనోభావాలను దెబ్బతీయటమేనని ఆయన విమర్శించారు. భేషరతుగా బీసీలకు 42 శాతం రిజర్వేషన్ అమలుకై పార్లమెంట్ లో చట్టం తీసుకువచ్చి శాశ్వతంగా అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు.

# పిఎసిఎస్ ఆధ్వర్యంలో ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభం

**- నల్గొండ జిల్లా డిసిసిబి చైర్మన్ కుంభం శ్రీనివాస్ రెడ్డి**

మునుగోడు అక్టోబర్ 16 (నిజం న్యూస్): మునుగోడు ప్రాథమిక సహకార సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పులిపల్పుల, కల్వలపల్లి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఈరోజు గురువారం నల్లగొండ జిల్లా డిసిసిబి చేర్మెన్ కుంభం శ్రీనివాస్ రెడ్డి ప్రారంభించినారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ రైతులు కొనుగోలు కేంద్రాలలో దాన్యం అమ్ముకొవాలని దళారులకు అమ్ముకొని మోసపోవద్దు అని అన్నారు. అలాగే రైతులు కొనుగోలు కేంద్రాలకు తీసుకువచ్చే దాన్యం తేమ శాతం 17% ఉండే విధంగా తాలు,మట్టి,పెల్లా లేకుండా శుభ్రంగా ఆరబెట్టి కొనుగోలు కేంద్రాలకు తీసుకురావాలని సూచించారు. ప్రభుత్వమిచ్చే మద్దతు ధర గ్రేడ్ " ఏ " 2389 రూపాయలు సాధారణ 2369 రూపాయలు అందిస్తుందని ఇట్టి అవకాశాన్ని రైతులు వినియెగించుకోవాలని తెలిపారు. రైతులు నిబంధనలను పాటించి ధాన్యాన్ని విక్రయించాలని సూచించారు. ఈ



కార్యక్రమంలో మార్కెట్ చేర్మెన్ దోటి నారాయణ, ఎంపిడిఓ యుగేందర్, మానిటరింగ్ అఫిసర్ రేణుక సంఘ డైరెక్టర్లు సింగం వెంకన్న, నన్నూరి శేఖర్ రెడ్డి,అగ్రికల్చర్ ఏఈఓ నరసింహ, సంఘ కార్యదర్శి సుఖేందర్, అశోక్ రెడ్డి, పురుషోత్తం, స్వామీనాథ్ లింగస్వామి, చంద్రశేఖర్ ప్రజా ప్రతినిధులు బీనపెల్లి సైదులు, తాటికొండ సైదులు, పుట్ట శ్రీనివాస్ రెడ్డి, ముఖ్య నాయకులు రైతులు, తదితరులు పాల్గొన్నారు...

# లక్కారం చెరువును సందర్శించిన అధికారులు

**- చెరువు కట్ట మరమత్తు కోసం ప్రతిపాదనలు**

చౌటుప్పల్ అక్టోబర్ 16నిజం చెపుతాం): చౌటుప్పల్ మున్సిపల్ పరిధి లక్కారం చెరువును మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజ గోపాల్ రెడ్డి ఆదేశాల మేరకు గురువారం నీటి పారుదల శాఖ అధికారులు సందర్శించారు. కట్ట లేకేజీ,మరియు కట్ట పగుల్లు ఏర్పడ్డ విషయం గురించి మునుగోడు శాసన సభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డికి పిర్యాదు చేయాగా,వారి ఆదేశాల మేరకు ఇరిగేషన్ ఈఈ మనోహర్,డిఈ రాజవర్ధన్ రెడ్డి,ఏఈ పృథ్వి లు చెరువును సందర్శించారు.ఈ సందర్భంగా స్థానిక మాజీ కౌన్సిలర్లు కాసర్ల మంజుల శ్రీనివాస్ రెడ్డి,కొయ్యడ సైదులు గౌడ్ లు సీపేజ్ ద్వారా మరియు తూము నుండి నీరు వృధా అవుతుందని అధికారుల దృష్టికి తీసుకెళ్లారు.గత 2020 సంవత్సరంలో భారీ వరద వల్ల చెరువు కట్టకు కొంత డామేజ్ జరిగిన ప్రాంతం నుండి లేకేజిని అరికట్టి,పూర్తి స్థాయి లో చెరువు కట్ట పటిష్టం చేయాలనీ అధికారులను కోరారు.కట్ట మరమ్మత్తు పనులను వీలైనంత త్వరగా చేపట్టి ఈ ప్రాంత ప్రజల సాగు నీటి,త్రాగు నీటి సమస్య రాకుండా చూడాలని అధికారులకు తెలిపారు.ఈ సందర్భంగా చెరువును సందర్శించిన నీటిపారుదల శాఖ



అధికారులు చెరువు కట్ట మరమ్మతు పనులను చేపట్టెందుకు ఎస్టిమేషన్ తయారు చేసి స్థానిక శాసనసభ్యులు,మరియు ఇరిగేషన్ డిపార్ట్మెంట్ కు అందజేస్తామని అధికారులు తెలిపారు.ఈ కార్యక్రమంలో దొమ్మటి దయాకర్ రెడ్డి,దుబ్బాక ఆకాష్ రెడ్డి, గుండెబోయిన నర్సింహా,పాశం రఘుపతి,పాశం కృష్ణయ్య,పాశం శ్రీను,పాశం రాజేష్,నూనె వినోద్,దేశెట్ల రాజు,ఎర్ర స్వామి,బద్రి బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# బంద్ ఫర్ జస్టిస్ జయప్రదం చేయండి

**- సాయిని యాదగిరి**

వలిగొండ అక్టోబర్ 16 (నిజం చెపుతాం)మండల కేంద్రంలో స్వర్ణకారుల భవనంలో బీసీ సంఘం జిల్లా నాయకులు సాయిని యాదగిరి అధ్యక్షతన జరిగిన అఖిలపక్ష పార్టీలు వివిధ కుల సంఘాల ఆధ్వర్యంలో జరిగిన సమావేశానికి అధ్యక్షతన వహించిన సాయిని యాదగిరి మాట్లాడుతూ బంద్ ఫర్ జస్టిస్ అనే పిలుపుతో అక్టోబర్ 18న జరగబోయే బందుకు వ్యాపార వాణిజ్య సంస్థలు, విద్యాసంస్థలు సమస్త ప్రజలు స్వచ్ఛందంగా బంద్ లో పాల్గొనాలని పిలుపునిచ్చారు. బీసీలకు 42% రిజర్వేషన్ అమలు చేసే వరకు కేంద్ర ప్రభుత్వం పైన ఒత్తిడి తీసుకురావాలన్నారు. రానున్న కాలంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు నిర్వహించి బీసీలకు న్యాయమైన డిమాండ్ 42 శాతం రాజకీయ, ఉద్యోగ భద్రతకు రిజర్వేషన్ల అమలుకై పోరాటం కొనసాగిస్తామని ఈ సందర్భంగా అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు పాశం సత్తిరెడ్డి, సిపిఐ మండల కార్యదర్శి సలిగంజి వీరస్వామి, సిపిఎం మండల కార్యదర్శి సిర్పాంగి స్వామి, బిఎస్పి మండల అధ్యక్షులు సుక్క శ్రీకాంత్, ఉద్యమకారుల ఫోరం ఉమ్మడి జిల్లా అధ్యక్షులు శీలం స్వామి, ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు దుబ్బ దానయ్య, ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షులు ఎల్లంకి మహేష్, ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు పల్లెర్ల రామచంద్ర, మాల మహానాడు జిల్లా నాయకులు రాపోలు పవన్ కుమార్, స్వర్ణకారుల



జిల్లా అధ్యక్షులు బాలాచారి, బీసీ విద్యార్థి సంఘం అధ్యక్షులు బత్తిని బిక్షపతి, కెవిపిఎస్ జిల్లా నాయకులు దుబ్బ లింగం, కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి వేల్పుల యాద మల్లయ్య యాదవ్, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు చిలుకూరి సత్తిరెడ్డి, చెరుకు శివయ్య, బోళ్ళ శ్రీనివాస్, కొండూరు భాస్కర్, కాసుల వెంకన్న, తస్మా జిల్లా అధ్యక్షులు పాలకూర్ల వెంకటేష్, సిపిఎం మండల నాయకులు గర్దాస్ నరసింహ, కొండూరు సత్తయ్య, సిపిఐ నాయకులు బోడిగె సుదర్శన్, సుద్దాల సాయికుమార్, మేర సంఘం అధ్యక్షులు సోమేష్, బిఎస్పి నాయకుడు చేకూరి అజయ్, జువ్వగోని శంకరయ్య, మస్కె నరసింహ తదితరులు పాల్గొన్నారు.

# రీజినల్ రింగ్ రోడ్డు (ఆర్ఆర్ఆర్) నిర్వాసితుల సమస్యలు పరిష్కరించాలి

**- నేడు సిపిఎం ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు నిర్వహిస్తున్న సామూహిక నిరసన**

**- దీక్షతో పాటు,వంటావార్పు కార్యక్రమాన్ని జయప్రదం చేయండి**

యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో: అక్టోబర్ 16(నిజం చెపుతాం)రీజనల్ రింగ్ రోడ్డులో (ఆర్ఆర్ఆర్) భూములు కోల్పోతున్న నిర్వాసితుల సమస్యలు పరిష్కరించాలని,ఆలైన్మెంట్ ను మార్చాలని,భూములు కోల్పోతున్న రైతులకు భూమికి బదులు భూమి ఇవ్వాలని ఈ నెల 17న సిపిఎం ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు నిర్వహిస్తున్న సామూహిక నిరసన దీక్ష - వంటావార్పు పెద్ద ఎత్తున రైతులు పాల్గొని జయప్రదం చేయాలని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు దయ్యాల నర్సింహ్మా, మండల కార్యదర్శి పల్లెర్ల అంజయ్య పిలుపునిచ్చారు.గురువారం భువనగిరి మండల పరిధిలోని ఎర్రంబల్లి గ్రామంలో రీజనల్ రింగ్ రోడ్ లో భూములు కోల్పోతున్న రైతులతో కలిసి కరపత్రమును ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా నర్సింహ,అంజయ్య పాల్గొని మాట్లాడుతూ గ్రామ సభలు నిర్వహించకుండా,భూమి సేకరణలో స్పష్టతనివ్వకుండా బలవంతంగా భూములను తీసుకోవాలని ప్రభుత్వం ప్రయత్నం చేస్తే రైతుల నుండి తీవ్రమైన ప్రతిఘటన తప్పదని హెచ్చరించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కలిసి నిర్మించ తలపెట్టిన రీజనల్ రింగ్ రోడ్డు అలైన్మెంట్ అశాస్త్రీయంగా ఉన్నదని విమర్శించారు.ఇప్పటికైనా బిఆర్ఎస్ ప్రభుత్వం ఏకపక్షంగా రూపొందించిన అలైన్మెంట్లు మార్చాల్సిందేనని డిమాండ్ చేశారు.ముందు నిర్ణయించిన ప్రకారం 40 కిలోమీటర్ల దూరంలో రూపొందించిన మొదటి అలైన్మెంట్ అమలు చేయాలని సూచించారు.మంత్రుల,ఎమ్మెల్యేల,పెట్టుబడిదారుల,రియల్ ఎస్టేట్ వ్యాపారుల భూములు కాపాడడానికి అలైన్మెంట్ మార్చారని వారు



విమర్శించారు.100 మీటర్ల వెడల్పుతో రోడ్డును నిర్మించాలని హెచ్ఎండీఏ నోటిఫికేషన్ ఇచ్చిందని, రైల్వే ట్రాక్ కోసం మరొక 40 అడుగుల వెడల్పుతో రోడ్డును పెంచుతామని ప్రభుత్వం చెబుతున్నదని తెలిపారు.ఇంతకు ముందు మొదటి అలైన్ మెంట్ తయారుచేశారనీ,తర్వాత దాన్ని మార్చి రెండోసారి ఆలైన్మెంట్,ఇప్పుడు మూడో అలైన్మెంట్ను తయారుచేసి విడుదల చేశారని ఇందులో రాజకీయ అండదండలు,డబ్బు,పలుకుబడి ఉన్న వారి భూముల జోలికి వెళ్లకుండా ఎకరం,రెండు,మూడెకరాలున్న చిన్న,సన్నకారు రైతులకు సంబంధించిన భూములున్న ప్రాంతాన్నే రింగ్ రోడ్డు కోసం తీసుకుంటున్నట్లుగా పెద్ద ఎత్తున ఆరోపణలొస్తున్నాయని గుర్తు చేశారు. ఇప్పటికైనా 2013 చట్టం ప్రకారం గ్రామ సభలు పెట్టాలని, భూమికి భూమి ఇవ్వాలనీ,మార్కెట్ రేటుకు మూడింతలు అదనంగా చెల్లించాలనే డిమాండ్స్ తో ఈనెల 17వ తెదీన నిర్వహిస్తున్న నిరసన దీక్ష,వంటావారపు కార్యక్రమంలో రైతులు,వ్యవసాయ కూలీలు,వృత్తిదారులు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో నిర్వాసితులు గొర్ల వైకుంఠం,గొర్ల రాములు,నోముల యాదగిరి,అన్నపర్తి నరసింహ,అన్నపర్తి వెంకటేష్,అన్నపర్తి సురేష్,సిరికొండ భూమయ్య,అన్న మపర్తి ప్రమోద్,నల్లవళ్ళు చంద్రమౌళి,సిరికొండ ఎట్టయ్య తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ ఆదర్శ పాఠశాలలకు బస్సు సౌకర్యం కల్పించాలి

**- ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి లావుడియ రాజు.**



తుర్కపల్లి, అక్టోబర్ 16(నిజం చెపుతాం) :జిల్లాలో ఉన్న 6 ప్రభుత్వ ఆదర్శ పాఠశాలకు బస్సు సౌకర్యం కల్పించాలని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి లావుడియ రాజు అన్నారు. గురువారం రోజున మండలంలోని రాంపూర్ గ్రామంలో ప్రభుత్వ ఆదర్శ పాఠశాలను ఎస్ఎఫ్ఐ సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి లావుడియ రాజు మాట్లాడుతూ.. యాదాద్రి భువనగిరి జిల్లాలో ఆరు ప్రభుత్వ ఆదర్శ పాఠశాలలు ఉన్నాయని,పాఠశాలలు మండల కేంద్రం పేరుతో ఉన్న మండల కేంద్రానికి నాలుగు ఐదు కిలోమీటర్ల దూరంలో ఉన్నాయని , విద్యార్థులు మండల కేంద్రం నుండి పాఠశాలకు 4, 5 కిలోమీటర్లు కాలినడకన, ఆటోలలో, ప్రైవేటు వాహనాలు వెళు న్నారని అన్నారు.పాఠశాలకు సమయానికి వెళ్ళలేక విద్యార్థులు చాలా ఇబ్బందిగా గురవుతున్నారు అని,గ్రామాల నుండి వచ్చే బస్సులు సమయానికి రాక పాఠశాలకు సమయానికి వెళ్లలేని పరిస్థితి ఎదుర్కొంటున్నారు అని అన్నారు.గతంలోనే బొమ్మలరామారంహ్మండలంలో ప్రభుత్వ ఆదర్శ పాఠశాలకు బస్సు లేక ప్రైవేటు వాహనాలో ప్రయాణం చేస్తున్న ఇద్దరు విద్యార్థులను హాజీపూర్ ఘటనలో అత్యాచారం చేయడం జరిగింది అని గుర్తు చేశారు.కావున ఇలాంటి ఘటనలు జరగకుండా ప్రభుత్వం వెంటనే స్పందించి జిల్లా వ్యాప్తంగా ఉన్నటువంటి ప్రభుత్వ ఆదర్శ పాఠశాలకు బస్సు సౌకర్యం కల్పించాలన్నారు.ప్రభుత్వ ఆదర్శ పాఠశాలకు మండల కేంద్రంనికి దూరంలో ఉన్న అడవిలలో పాఠశాలలో ఉన్నాయి కావున విద్యార్థులకు కాలినడక వెళ్లాలంటే భయభ్రాంతులకు గురవుతున్నారు అత్యాచారాలుహ్ఘటనలు జరిగే ప్రమాదం ఉన్నాయని, ప్రభుత్వం వెంటనే స్పందించి బస్సు సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు ధరావత్ జగన్,నాయకులు మోహన్,నితిన్,రాజశేఖర్,రాజేందర్, తదితరులు పాల్గొన్నారు.

# పోషణంపై అవగాహన కల్పించిన అధికారులు




ఆలేరు అక్టోబర్ 16 (నిజం చెపుతాం) పోషణామాసం సందర్భంగా ఆలేరు మూడవ అంగన్వాడీ కేంద్రంలో సిడిపిఓ రేఖల స్వరాజ్యం ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా సిడిపిఓ స్వరాజ్యం మాట్లాడుతూ జంక్ ఫుడ్ వల్ల కలిగే హానులు,గర్భిణీలు మరియు బాలింతలు సమతుల ఆహారం తీసుకోవాల్సిన ప్రాముఖ్యత, “1000 రోజుల” పోషణ ప్రాధాన్యత,అలాగే ఆరు నెలల నుండి మూడు సంవత్సరాల పిల్లలకు అనుబంధ ఆహారం ఇవ్వాల్సిన అవసరంపై వివరంగా అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో గర్భిణీ స్త్రీలైన నంద, మమత, మద్దెల శిరీష, మాయా, రజితలకు శ్రీమంతాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్లు ఉమారాణి, జ్యోతి, అంగన్వాడీ టీచర్లు పద్మ, పుష్పలత, అనురాధ, సావిత్రి, శారద, సరిత, నవీనా, ఝాన్సీ రాణి, ఫాతిమా, తల్లులు, గర్భిణీలు మరియు బాలింతలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# పోచంపల్లి ఎంపీడీవో ఆఫీసు నందు సి.పి.ఆర్. ట్రైనింగ్






భూదాన్ పోచంపల్లి, అక్టోబర్16:నిజం చెపుతాం (మహేష్) :- చౌటుప్పల్ డివిజన్ సిపిఆర్ ట్రైనింగ్ టి ఓ టి డాక్టర్ కాటమరాజు గారు పోచంపల్లి మున్సిపల్ సిబ్బంది, ఎంపీడీవో ఆఫీసు సిబ్బంది, పంచాయతీ సెక్రెటరీ, తహసిల్దార్ ఆఫీస్ సిబ్బంది, పోలీస్ స్టేషన్ సిబ్బంది, మున్సిపల్ పరిధిలోని ఆశాలు అంగన్వాడీల కు సిపిఆర్ ఒక్క ఆవశ్యకత అవసరం అందరికీ వివరించడం జరిగింది . ఈ యొక్క ట్రైనింగును ప్రతి ఒక్కరు నేర్చుకున్నట్లయితే మన చుట్టుపక్కల ఎవరికైనా గుండె జబ్బులతో కరెంట్ షాక్ లతో ఇంకా ఏదైనా ఎమర్జెన్సీలో వ్యక్తి యొక్క గుండె మరియు ఊపిరితిత్తులు అకస్మాత్తుగా పని చేయనప్పుడు ఈ సి పి ఆర్ చికిత్స అనేది ఎంతో ఉపయోగపడి మనిషిని తిరిగి బ్రతికించే అవకాశాలు ఉన్నవి కావున ప్రతి ఒక్కరూ ఈ ట్రైనింగు నేర్చుకుని ఉండటం మంచిదే అని సూచించారు ఈ కార్యక్రమంలో మండల వైద్యాధికారి డాక్టర్ శ్రీవాణి, మండల విద్యాధికారి శ్రీ ప్రభాకర్ గారు, ఉపాధ్యాయులు మున్సిపల్ సిబ్బంది ఎంపీడీవో కార్యాలయ సిబ్బంది పంచాయతీ సెక్రటరీలు ఆరోగ్య శాఖ సిబ్బంది మరియు ఆశా కార్యకర్తలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు..

# ప్రతీ ఒక్కరు సైబర్ నేరాలపట్ల అవగాహన కలిగివుండాలి,





**- ఇతరులకు అవగాహన కల్పించాలి: మహబూబాబాద్ టౌన్ ఇన్స్పెక్టర్ గట్ల మహేందర్ రెడ్డి.**

మహబూబాబాద్, క్రైమ్, రిపోర్టర్, అక్టోబర్, 16 (నిజ%-శ% న్యూస్) పట్టణంలోని గురువారం బాలికల ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన సైబర్ నేరాలపై అవగాహన కార్యక్రమంలో మహబూబాబాద్ టౌన్ ఇన్స్పెక్టర్ గట్ల మహేందర్ రెడ్డి మాట్లాడుతూ ఈ మధ్య కాలంలో ఎక్కువగా విద్యార్థులు, గృహిణులు, వ్యాపారస్తులు, ఉద్యోగస్తులు ఎక్కువగా ఇన్స్టాగ్రామ్, ఫేస్బుక్, ట్విట్టర్, ఇతర ఆన్లైన్ గేమ్స్, వాట్సాప్ వీడియో కాల్స్, ఆన్లైన్ అరెస్ట్ లు, ఓటీపీ లు మెదలగు ఆన్లైన్ మోసాలకు గురవుతున్నారని అట్టి నేరాలపట్ల జాగ్రత్తగా ఉండాలని తెలియపరచినారు, మరియు విద్యార్థులను ఉద్దేశించి ఇంట్లో తల్లి తండ్రులకు, పెద్దలకు కూడా ఇట్టి నేరాల పట్ల అవగాహన కల్పించాలని చెప్పారు, ఒకవేళ ఎవరైనా సైబర్ నేరానికి గురైతే వెంటనే 1930 టోల్ ఫ్రీ నెంబర్ కి కాల్ చేసి మరియు స్థానిక పోలీస్ వారికి పిర్యాదు చెయ్యాలని తెలియపరచినారు ఈ అవగాహన కార్యక్రమంలో పాఠశాల యాజమాన్యంతో పాటు సుమారు 150 మంది విద్యార్థినిలు మరియు మహబూబాబాద్ టౌ న్ పోలీస్ స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

# డాక్టరేట్ అవార్డ్ గ్రహీత కొడుగల్ యాదయ్య గారిని సన్మానించిన వివిధ పార్టీల కులసంఘాల నాయకులు.



జడ్చర్ల అక్టోబర్ 16, (నిజం చెపుతాం) వెల్ ఎడ్యుకేషన్ ,%ం% పీస్ కౌన్సిల్ వారి సోషల్ సర్వీస్ లో ఢిల్లీలో డాక్టరేట్ అవార్డు అందుకొన్న, మహబూబ్ నగర్ జిల్లా పరిషత్ మాజీ జడ్పీ వైస్ చైర్మన్ కోడుగల్ యాదయ్యని ఈరోజు అంబేద్కర్ కలాభవనంలో సన్మానించడం జరిగిందిలిపార్టీ నాయకులు రఘుపతిరెడ్డి.పిట్టల మురళి ప్రణీల్ చందర్. శంకర్ నాయక్. ఇంతియాజ్ ఖాన్.శ్రీకాంత్. కరాటే శ్రీను.విరేశ్. కులసంఘాల నాయకులు. కృష్ణాయాదవ్. టైగర్ జంగయ్య. ఎంజీర్ పాషా.రేణుక.నదిమింటి శ్రీను. ఇతర నాయకులు. పాల్గొన్నారు

# ఇపీ పీట్టర్ ట్రైనింగ్ నోటిఫికేషన్ లో నిబంధనలను తొలగించి,పిట్టర్స్ అందరికీ అవకాశం కల్పించాలి

**- సిఐటియు అసరి మహేష్ రాష్ట్ర కార్యదర్శి**




రామగుండం అక్టోబర్ 16,( నిజం న్యూస్)ఇపీ పీట్టర్ ట్రైనింగ్ నోటిఫికేషన్ లో లాంగ్ వాల్/కంటిన్యూస్ మైనర్ సెక్షన్ లో పనిచేస్తున్న ఫిట్టర్స్ కి యాజమాన్యం ఇచ్చిన నోటిఫికేషన్ లో.. అర్హులుగా అవకాశం కల్పించాలని సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్ సిఐటియు రాష్ట్ర కార్యదర్శి అసరి మహేష్ డిమాండ్ చేశారు.29.11.2025 న,సింగరేణి వ్యాప్తంగా..అండర్ గ్రౌండ్ మైన్ లో 10 సంవత్సరాల సర్వీస్ పూర్తి చేసిన, ఫిట్టర్స్ కి ఇపి ఫిట్టర్ ట్రైనింగ్ కోసం యాజమాన్యం నోటిఫికేషన్ జారీ చేసింది.కానీ అందులో లాంగ్ వాల్ మరియు కంటిన్యూస్ మైనర్ సెక్షన్ అండర్ గ్రౌండ్ మైన్ లో పనిచేస్తున్న ఫిట్టర్స్ కి అవకాశం లేదని చెప్పడం చాలా దుర్మార్గం.దీన్ని సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్ సిఐటియు తీవ్రంగా.. వ్యతిరేకిస్తున్నది.కంపనీ అవసరాలకు బొగ్గు ఉత్పత్తి పెంచడానికి,టెక్నాలజీ తో నడుస్తున్న అండర్ గ్రౌండ్ మైన్స్ లో..ఎటువంటి ప్రమోషన్లు,ఇంక్రిమెంట్స్, ఇన్సెంటివులు లేకుండా,సంస్థ అభివృద్ధి కోసం కష్టపడుతున్న టెక్నీషియన్స్ కి సింగరేణి యాజమాన్యం ఇచ్చే గుర్తింపు గౌరవం ఇదేనా అని ప్రశ్నించారు.కంపెనీ సర్క్యులర్ కు లోబడి అండర్ గ్రౌండ్ మైన్ లో పది సంవత్సరాలుగా..పని చేస్తున్న ప్రతి ఒక్క టెక్నీషియన్స్ కి,ఇపి పీట్టర్ ట్రేనిగా అందరికీ అర్హత ఇవ్వాల్సిందే నని డిమాండ్ చేశారు. అదే అండర్ గ్రౌండ్ మైన్ లో పనిచేస్తున్న అధికారులకు మాత్రం,తన విదేశీ పర్యటనలు ప్రమోషన్స్ ఇన్సెంటివులు కల్పిస్తున్నాయి. యాజమాన్యం సర్కులర్ లోబడి,అన్ని అర్హతలు ఉన్నా టెక్నీషియన్లు మాత్రం వివక్ష చూపిస్తున్నారు. వెంటనే డీ గ్రేడ్,పది సంవత్సరాలు అండర్ గ్రౌండ్ లో ఉన్న ప్రతి ఒక్క టెక్నీషియన్ కు,ఇపి ఫిట్టర్ గా..ఇపి ఎలక్ట్రిషన్ గా, అందరికీ అర్హత ఇవ్వాల్సిందేనని,తక్షణమే సర్కులర్ ను అందరికీ అవకాశం కల్పించే విధంగా..సరిచేయాలని సిఐటియు డిమాండ్ చేస్తుందన్నారు.లేనిపక్షంలో యూనియన్ ఆధ్వర్యంలో.. కార్మికులతో కలిసి, ఆందోళనలు చేపడుతామని, అంతేకాకుండా 2015 బ్యాచ్ కి సంబంధించిన ఫిట్టర్స్ జనవరిలో డి గ్రేడ్ ప్రమోషన్ పొందుతున్న సందర్భంగా..వారికి కూడా,ఈ నోటిఫికేషన్ లో అవకాశం ఇవ్వాలని యజమాన్యాన్ని డిమాండ్ చేశారు.

# వన్ సి.ఎస్.పి లో కార్మికుల ను వేదింపులకు గురి చేస్తున్న అధికారుల పై యాజమాన్యం తగు చర్యలు తీసుకోవాలి

రామగుండం అక్టోబర్ 16, (నిజం న్యూస్) సింగరేణి సంస్థ ప్రభుత్వ రంగ సంస్థ–ప్రైవేటు సంస్థ లాగా వ్యవహరిస్తే సహించేది లేదు.సి.ఎస్.పి గేట్ మీటింగ్ లో అధికారుల పై మండి పడ్డ ఏఐటియుసి నాయకులు.సింగరేణి లో కార్మికులను వేదింపులకు గురి చేస్తే గుర్తింపు సంఘం ఏఐటియుసి చూస్తూ.. ఊరుకోదని,కార్మిక వ్యతిరేక విధానాల కు పాల్పడుతున్న అధికారులను కార్మికులే తరిమి కొట్టే పరిస్థితి వస్తుందని సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ఏఐటియుసి ఉప ప్రధాన కార్యదర్శి మడ్డి ఎల్లా గౌడ్,బ్రాంచి కార్యదర్శి ఆరెల్లి పోషం లు పేర్కొన్నారు.గురువారం సింగరేణి ఆర్జీ వన్ ఏరియా లోని జిడికె వన్ సి.ఎస్.పి లో జరిగిన ఏఐటియుసి గేట్ మీటింగ్ లో వారు పాల్గొని మాట్లాడుతూ, వన్ సి.ఎస్.పి లో అధికారులు కొంత మంది కార్మికులను, సూపర్ వైజర్ లను ఏర్పాటు చేసుకొని వారిని ఇన్ ఫార్మర్ లు గా,గూడ చారులుగా వాడుకుంటూ.. విధులు నిర్వహిస్తున్న కార్మికుల పై ఫోటోలు, వీడియోలు తీసి వారిని మానసికంగా వేదింపులకు గురిచేయడం ఏం విధానమని వారు మండి పడ్డారు,ఇది ప్రభుత్వ రంగ సంస్థ అని,ప్రైవేటు సంస్థ లాగా వ్యవహరిస్తూ కార్మికుల ను వేదింపులకు గురి చేస్తే సహించేది లేదని వారు హెచ్చరించారు.వన్ సి.ఎస్.పి అధికారులు నియంత లాగా వ్యవహరిస్తూ వారికి నచ్చిన కార్మికుల ను ఎలాంటి విధులు అప్పచెప్పకుండ ఉచితంగా మస్టర్లు ఇస్తూ ఇన్ ఫార్మర్ లు గా,గూడ చారులు గా పెట్టుకొని కార్మికుల విధుల్లో జోక్యం చేసుకుంటూ వారిని మానసికంగా వేదింపులకు గురి చేయడం ఏం విధానమని వారు అధికారులను ప్రశ్నించారు, కార్మిక వ్యతిరేక విధానాలకు పాల్పడుతున్న అధికారుల పై యాజమాన్యం తగు చర్యలు తీసుకోవాలని లేనిచో కార్మికులే వారిని తరిమి కొట్టే పరిస్థితి వస్తుందని,కార్మికుల కు ఏఐటియుసి అండగా ఉంటూ పోరాటాలు చేస్తుందని వారు పేర్కొన్నారు.సింగరేణి లో కార్మికుల సంక్షేమం కోసం వారి హక్కుల కోసం నిరంతరం పోరాడేది ఏఐటియుసి మాత్రమే నని వారు పేర్కొన్నారు.సంస్థ రక్షణ కోసం కృషి చేస్తున్న సంఘం ఏఐటియుసి మాత్రమేనని,సంస్థ లో కార్మికుల కు అన్యాయం జరిగితే ఏఐటియుసి చూస్తూ ఊరుకోదని వారికి అండగా ఉంటుందని వారన్నారు.ఇంకా ఈ సమావేశంలో ఏఐటియుసి ఆర్జీ వన్ బ్రాంచి డిపార్ట్మెంట్ ల ఇంచార్జీ సయ్యద్ సోహేల్,నాయకులు ఎస్ వెంకట్ రెడ్డి,డిపార్ట్మెంట్ కార్యదర్శి బండి మల్లేష్, ఏఐటియుసి నగర వర్కింగ్ ప్రెసిడెంట్ ఎం ఎ గౌస్,డిపార్ట్మెంట్ నాయకులు బి.సమ్మయ్య, జానీమియా, రాజేశ్వరరావు, సుభాష్,బాబులాల్ తదితరులు పాల్గొన్నారు.



# సింగరేణి విశ్రాంత ఉద్యోగులకు లాభాల వాటా,పి ఎల్ ఆర్(దీపావళి)బోనస్ చెల్లించాలి

రామగుండం అక్టోబర్ 16 (నిజం న్యూస్) గురువారం నాడు పోచారం మున్సిపాలిటీ చౌదరి గూడ ఓ.యూ కాలనీ లో సింగరేణి రిటైర్డ్ ఉద్యోగులు మాట్లాడుతూ.. సింగరేణిలో పని చేస్తున్న ఉద్యోగులకు గత నెల 29 వ తేదీన 2024–2025 ఆర్థిక సంవత్సరం లో సంస్థ లాభాల వాటాలో.. 34శాతం చెల్లించడం వలన కార్మికులు ఉత్సాహంగా దసరా పండుగ జరుపుకోవడం జరిగింది.ప్రతి సంవత్సరం దీపావళి పండుగకు చెల్లించే ఈ సంవత్సరపు పి ఎల్ ఆర్ బోనస్ రూ.1,03,000 ఈ నెల 17 న చెల్లిస్తామని యాజమాన్యం పత్రిక ప్రకటన ద్వారా తెలిపింది.కానీ ఆర్థిక సంవత్సర లాభాల వాటా,దీపావళి బోనస్ కూడా పని చేసే ఉద్యోగులతో పాటు విశ్రాంత ఉద్యోగులకు ఒకే తేదీన చెల్లింపులు గత కొన్ని సంవత్సరాల నుండి జరుగుట లేదు. రిటైర్డ్ ఉద్యోగులకు సంస్థ చెల్లించిన ప్రావిడెంట్ ఫండ్,గ్రాట్యుటీ సొమ్ము ఇంటి నిర్మాణాలు,కుటుంబ సభ్యుల వివాహాలకు ఖర్చు చేయబడింది.30,40 సంవత్సరాలు సంస్థ అభివృద్ధికి పాటు పడి గత ఆర్థిక సంవత్సరం లో పదవి విరమణ పొందిన ఉద్యోగులకు లభించే లాభాల వాటా, దీపావళి బోనస్ కొరకు నిరీక్షించడం బాధాకరమైన విషయం.సాంకేతికంగా అగ్రగామిగా ఉండి క్షణాల్లో గణాంక వివరాలు తెలిపే వ్యవస్థ ఉన్నప్పటికి చెల్లింపులో జాప్యం ఎందుకో అని రిటైర్డ్ ఉద్యోగులు వాపోతున్నారు. కనుక పని చేసే ఉద్యోగులతో పాటు,విశ్రాంత ఉద్యోగులకు కూడా,ఈ నెల 17 న దీపావళి బోనస్ తో పాటు, పెండింగ్ లో ఉన్న లాభాల వాటా చెల్లించి రిటైర్డ్ ఉద్యోగుల కుటుంబాలలో దీపకాంతులు వెదజల్లాలని,సింగరేణి విశ్రాంత ఉద్యోగులు యాజమాన్యాన్ని వేడుకుంటున్నారని సింగరేణి రిటైర్డ్ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ ఉప ప్రధాన కార్యదర్శి ఆళవందార్ వేణు మాధవ్ తెలిపారు. ఈ సమావేశంలో సింగరేణి రిటైర్డ్ ఉద్యోగులు కంచ బీరయ్య,గీస కనకయ్య,పొగాకు రవీందర్,ఎం.డి.రఫీక్ అహమద్,కె.జి రాజు పాల్గొన్నారు.



# జోనల్ స్థాయి క్రీడా పోటీలను జయప్రదం చేయండి

**- జోనల్ సెక్రటరీ గుగులోత్ శ్రీను**



గార్ల,అక్టోబర్ 16 నిజం న్యూస్:- గార్ల మండలంలో ఈనెల 17,18 తేదీల్లో స్థానిక పట్టణ కేంద్రంలో గార్ల బాలుర జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించే జోనల్ స్థాయి క్రీడా పోటీలను జయప్రదం చేయాలని జోనల్ క్రీడల విభాగ కార్యదర్శి గుగులోత్ శ్రీను కోరారు.గురువారం స్థానిక పట్టణ కేంద్రం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన సమావేశంలో శ్రీను ప్రసంగిస్తూ మహబూబాబాద్ జోనల్ స్థాయి పరిధిలోని గార్ల, బయ్యారం, మహబూబాబాద్, గత మండలాల స్థాయిలో ఎంపికైన క్రీడాకారులు పాల్గొనాలని సూచించారు.ఈనెల 17న గార్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఎదుట గల మైదానంలో నిర్వహించే కబడ్డీ, కో. కో వాలీబాల్, పోటీలలో జూనియర్ సీనియర్ విభాగాల అండర్ 14, అండర్ 17 బాలురకు, ఈనెల 18న నిర్వహించే పోటీలలో అండర్ 14 బాలికలు, అండర్ 17 బాలికలు క్రీడా పోటీలలో సమయానుకూలంగా తప్పనిసరిగా పాల్గొనాలని కోరారు.ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల కాంప్లెక్స్ హెచ్ఎం శీలంశెట్టి వెంకటేశ్వర్లు,టీఎస్ టిటిఎఫ్ రాష్ట్ర గౌరవ అధ్యక్షులు మాలోత్ శివ,పీడీ జ్యోతి, పిడి పద్మ, పీఈటీలు హరి నాయక్,శంకర్ నాయక్ మాలోత్ శేఖర్,మాలోత్ బుచ్చ,పవన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# బీసీ రిజర్వేషన్ల బంద్ కు,పెద్దపల్లి జిల్లా ముదిరాజ్ సంఘం పూర్తి మద్దతు..

**- జిల్లా అధ్యక్షులు పిడుగు కృష్ణ**




రామగుండం అక్టోబర్ 16,( నిజం న్యూస్) స్థానిక సంస్థల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అమలు కోసం బీసీ సంఘాలు, బీసీ సమాజం ఈనెల 18 న తలపెట్టిన,రాష్ట్ర బంద్ కు పెద్దపల్లి జిల్లా తెలంగాణ ముదిరాజ్ సంఘం తరపున పూర్తి మద్దతు ప్రకటిస్తున్నాం. ముదిరాజ్ కుల బాంధవులు అందరూ 18 న,తలపెట్టిన బీసీ రిజర్వేషన్ బంద్ లో.. పాల్గొని విజయవంతం చేయగలరని పిడుగు కృష్ణ పిలుపునిచ్చారు.

# ఆకెనపల్లి గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ల స్లాబ్ పనులు ప్రారంభం..

**- గాదె సుధాకర్**



రామగుండం అక్టోబర్ 16,( నిజం న్యూస్)తెలంగాణ ముఖ్యమంత్రి అనుముల రేవంత్ రెడ్డి సంకల్పం మేరకు మరియు రామగుండం నియోజకవర్గ ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ ఆదేశాల ప్రకారం,ఆకెనపల్లి గ్రామంలో..ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులు వేగవంతమవుతున్నాయి.ఈ కార్యక్రమంలో.. బరిగల స్రవంతి,సతీష్, శ్రీరాముల విజయ,సత్తయ్య ల ఇళ్ల స్లాబ్ పనులను కాంగ్రెస్ పార్టీ మండల కోఆర్డినేటర్ గాదె సుధాకర్ శుభారంభం చేశారు.=సుధాకర్ గ్రామ ప్రజల అభివృద్ధి,గృహనిర్మాణం మరియు పేదల సంక్షేమం పట్ల ఎల్లప్పుడూ,శ్రద్ధ చూపుతూ,ప్రజలతో కలసి పనిచేసే నాయకుడిగా నిలిచారు.ఆయన సేవా దృక్పథం,నిబద్ధత స్థానిక ప్రజల్లో విశ్వాసాన్ని నింపుతోంది.ఎమ్మెల్యే మార్గదర్శకత్వంలో.. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రజా సంకల్పంను గ్రామ స్థాయికి తీసుకెళ్లేందుకు కృషి చేస్తున్నారు. గ్రామ అభివృద్ధి,సాంఘిక సేవ,ప్రజా సంక్షేమం పట్ల ఆయన చూపుతున్న అంకితభావం ఆకెనపల్లి ప్రజల్లో విశేష ఆదరణ పొందుతోంది.ప్రజల మనసుల్లో విశ్వాసం, అభిమానం సంపాదించిన నాయకుడిగా సుధాకర్ నిలుస్తున్నారు.ఈ కార్యక్రమంలో..గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మద్రి రాజకుమార్,మాజీ సర్పంచ్ గంగాధర్ శ్రీనివాస్ గౌడ్,మార్కెట్ కమిటీ డైరెక్టర్ మంతిని మహేందర్,మహిళ నాయకురాలు ఐలవేణి అనసూర్య,పిట్టల మంజుల,ఐలవేణి రమ,బరిగల గట్టయ్య,మేస్త్రి,సున్నం కనుకయ్య,కాంగ్రెస్ పార్టీ నాయకులు,గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# విఓఏల వ్యక్తిగత ఖాతాలో వేతనాలు జమ చేయాలి

**- జిల్లా మహాసభలో సీఐటీయూ జిల్లా కార్యదర్శి కుంట ఉపేందర్ డిమాండ్**



మహబూబాబాద్, అక్టోబర్,16,టౌన్ రిపోర్టర్ (నిజం న్యూస్)ఐకేపీ విఓఏ లకు కనీస వేతనాలు అమలు చేస్తూ వేతనాలను విఓఏల వ్యక్తిగత ఖాతాలో జమ చేయాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి కుంట ఉపేందర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం జిల్లా కేంద్రంలోని జగన్నాథం భవనంలో తెలంగాణ ఐకేపీ విఓఏ ఉద్యోగుల సంఘం సిఐటియు జిల్లా మహాసభ జరిగింది. ఈ మహాసభలో ఆయన పాల్గొని మాట్లాడుతూ మహిళను కోటీశ్వరులను చేస్తామని ప్రకటిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం మహిళలకు పొదుపు, రుణాలు ఇప్పించడంలో, తిరిగి చెల్లించడంలో కీలక పాత్ర పోషించే ఐకేపీ వివోఏల సమస్యలు పరిష్కరించకపోవడం అన్యాయమని విమర్శించారు. ఐకేపీ విఓఏలకు కనీస వేతనం 26 వేలు చెల్లించాలని డిమాండ్ చేశారు. విఓఎలకు ఇచ్చే వేతనాలను వారివ్యక్తిగత ఖాతాకి డైరెక్టుగా జమ చేయాలని, గ్రెడింగ్ పద్ధతి రద్దు చేయాలని, బకాయి ఉన్న శ్రీనిధి ఇన్సెంటీవ్ ఇవ్వాలని, ప్రతి గ్రామ సంఘానికి ట్యాబ్ నెట్ సౌకర్యం కల్పించాలని, 20 లక్షల రూపాయల బీమా సౌకర్యం కల్పించాలని కోరారు.నూతన జిల్లా కమిటీ ఎన్నిక అనంతరం ఐకేపీ విఓఏ నూతన జిల్లా కమిటీని 17 మందితో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. జిల్లా అధ్యక్షులుగా నీలం కృష్ణవేణి, ప్రధాన కార్యదర్శిగా చింతా మౌనిక, కోశాధికారిగా గుగులోత్ హన్మంతు ఎన్నికైనారు. ఈ మహాసభలో సీఐటీయూ జిల్లా అధ్యక్షులు ఆకుల రాజు, పట్టణ కార్యదర్శి కుమ్మరికుంట్ల నాగన్న, ఐకేపీ విఓఏ యూనియన్ జిల్లా నాయకులు వెలిశాల సుధాకర్, శోభారాణీ, రమ, చంద్రకళ, లలిత, అనిత, పవన్, ఇందిరా, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

# మద్యం దుకాణాల దరఖాస్తుల స్వీకరణ ఇంకా రెండు రోజులే

**- ఐఎంఎల్,పాలసీ (మద్యం దుకాణాలు) - 2025- 27, అమలుకు పకడ్బందీ ఏర్పాట్లు, - (ఇన్చార్జి) జిల్లా ప్రొహిబిషన్ %ఒ% ఎక్సైజ్ అధికారి ఆర్. ప్రవీణ్ కుమార్,**



మహబూబాబాద్,అక్టోబర్,16,టౌన్ రిపోర్టర్ (నిజం న్యూస్)ఐఎంఏల్ పాలసీ (మద్యం దుకాణాలు) - 2025- 27, అమలుకు పకడ్బందీ ఏర్పాట్లు చేయడం జరిగిందని, దరఖాస్తుదారులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని, (ఇన్చార్జి) జిల్లా ప్రొహిబిషన్ %ఒ% ఎక్సైజ్ అధికారి ఆర్.ప్రవీణ్ కుమార్ కోరారు. గురువారం కలెక్టరేట్ మొదటి అంతస్తులోని ప్రొహిబిషన్ %ఒ% ఎక్సైజ్ శాఖ కార్యాలయంలో ఇన్స్పెక్టర్లు, చిరంజీవి, బిక్షపతి, అశోక్ లతో కలిసి ఆయన ఏర్పాట్లును పరిశీలించారు, ఈ సందర్భంగా ఆయన తెలంగాణ ప్రభుత్వం ఐఎంఎల్,పాలసీ - 2025- 27, ద్వారా మద్యం దుకాణాల లైసెన్సులకు సంబంధించి సెప్టెంబర్ 26 నుండి అక్టోబర్ 18 వరకు జిల్లాలోని (61) షాపుల కోసం గెజిట్ ద్వారా దరఖాస్తులను కోరడం జరిగిందని, ఇప్పటివరకు (243) దరఖాస్తులు వచ్చాయని, ఇంకా రెండు రోజుల సమయం ఉన్నందున దరఖాస్తు ద్వారాలు తమ దరఖాస్తులను సమర్పించాలని ప్రవీణ్ కుమార్ కోరారు, అందుకు సంబంధించి జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ మొదటి అంతస్తులో ప్రత్యేక కౌంటర్లు ఏర్పాటు చేయడం జరిగిందని, దరఖాస్తు చేయాలనుకునే వారి కోసం దరఖాస్తు ఫారాలను ఉచితంగా అందించడం జరుగుతుందని, జిల్లాలోని 61 మద్యం దుకాణాల కు సంబంధించి పూర్తి వివరాలను ఫ్లెక్సీ ల రూపంలో పొందుపరచడం జరిగిందని, దరఖాస్తుల స్వీకరణ పూర్తి అయిన తర్వాత ప్రభుత్వ నిబంధనల ప్రకారం అక్టోబర్ 23, ఉదయం 11 గంటలకు పట్టణంలోని (ఏబీ) ఫంక్షన్ హాల్లో లైసెన్సుల కోసం మహబూబాబాద్ జిల్లా కలెక్టర్ గారి ఆధ్వర్యంలో లక్కీ డ్రా నిర్వహించడం జరుగుతుందన్నారు, దరఖాస్తు చేసుకున్న వారు ఉదయం ఎనిమిది గంటలకే ఫంక్షన్ హాల్ కు చేరుకోవాలని కోరారు, ఫంక్షన్ హాల్ లో అందుకు సంబంధించిన పూర్తి ఏర్పాట్లు సిద్ధం చేయడం జరిగిందని అన్నారు, కావున జిల్లాలోని 61 షాపులకు లైసెన్సుల కొరకు దరఖాస్తు చేసుకునే వారు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాల్సిందిగా మరియు దరఖాస్తుదారుల నుండి మంచి స్పందన ఉందని, రాబోయే చివరి రెండు రోజులలో పెద్ద మొత్తంలో దరఖాస్తులు వచ్చే అవకాశం ఉందని తెలిపారు.

# బంద్ ను విజయవంతం చేయండి బీసీ సంఘాల పిలుపు

జడ్చర్ల అక్టోబర్ 16, (నిజం చెపుతాం)18 తెలంగాణ బంద్ విజయవంతం చేయాలనిస్థానిక సంస్థల ఎన్నికలలో చట్టబద్ధతతో కూడిన 42 శాతం రిజర్వేషన్ల నులి అమలు చేసి రాష్ట్ర ప్రభుత్వం స్థానిక సంస్థల ఎన్నికలను నిర్వహించాలని డిమాండ్ చేస్తూ ఆర్ కృష్ణయ్య %ఒ% బి సి సంఘాలలి పిలుపు మేరకు బీసీ జాగృతి సేన రాష్ట్ర అధ్యక్షులు బూర్గుపల్లి కృష్ణ యాదవ్ ఆధ్వర్యంలోఅంబేద్కర్ భవన్ లో అఖిల పక్ష సమావేశం నిర్వహించారులి18న రాష్ట్ర వ్యాప్త బంద్లి కార్యక్రమాన్ని మీ యొక్కపోలేపల్లి సెజ్ బంద్ అన్ని విద్యా సంస్థలు బంద్ కిరణం షాప్ లు బంద్ బస్సులు బంద్ నిర్వహించారుఆటోలు బంద్ అన్ని ప్రైవేటు వాహనాలు బంద్లివాణిజ్య సంస్థలు బంద్ హొటల్ లు బంద్ సినిమా హాల్ లో బంద్పెట్రోల్ పంపు లు బంద్రప్రతి ఒక్కరూ అన్ని బంద్ చేసి జడ్చర్ల లో సంపూర్ణంగాపాటించి విజయవంతం చేయవలసిందిగా కోరుతున్నాము. ఈ కార్యక్రమంలోకోడ్గల్ యాదయ్య, బాలవర్ధన్ గౌడ్, నడిమింటి శ్రీనివాస్, ప్రణీల్ చందర్,మేనగ శ్రీకాంత్, జహంగీర్, ఎమ్మార్పీఎస్ జంగయ్య, దగ్గుల బాల్ రాజ్, మాజీ సర్పంచ్ రేణుకమ్మ, పిట్టల మురళి, జక్కా చంద్ర మోహన్, తెలుగు సత్యయ్య, బాగి కృష్ణ య్య,, పెద్ద అదిరాల రమేష్,శ్రీనివాస్ యాదవ్,నిరంజన్, నర్సిములు, విజయ్, శేఖర్,జహంగీర్ పాషా, కరాటే శ్రీను మాచారం శ్రీనివాస్, వెంకటేష్ తదితరులుపాల్గొన్నారు



# ఎన్ఎస్ఎస్ వాలంటీర్ల సేవలు అభినందనీయం

**- పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి**



తొర్రూరు అక్టోబర్ 16(నిజం చెప్పుతాం)ప్రత్యేక శిబిరంలో ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు చేసిన సేవలు అభినందనీయమని పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి అన్నారు. తొర్రూరు మున్సిపాలిటీ పరిధిలోని దుబ్బ తండలో మహబూబాబాద్ తెలంగాణ గిరిజన సంక్షేమ గురుకుల మహిళా డిగ్రీ కళాశాల ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ మునుకుంట్ల యాదలక్ష్మీ ఆధ్వర్యంలో ప్రత్యేక శిబిరం 6వ రోజున ఉదయం 5:30 గంటలకు శారీరక వ్యాయామ కార్యక్రమాన్ని నిర్వహించారు. తర్వాత ప్రత్యేక శిబిరాన్ని పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి, ఎన్ఎస్ఎస్ జిల్లా కన్వీనర్ మర్సకట్ల అనిల్ కుమార్ లు సందర్శించి మాట్లాడుతూ దుబ్బ తండాలో ఏడు రోజుల ప్రత్యేక శిబిరంలో ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు చేపట్టిన సేవా కార్యక్రమాలు అభినందనీయమని, విద్యార్థి దశ నుంచే సేవా దృక్పథాన్ని కలిగి ఉండడం వల్ల నిస్వార్థ సేవకులుగా మారతారని అన్నారు. అవసరంలో ఉన్నవారికి సేవ చేయడంలో ఉన్న తృప్తి మరే రంగంలో దొరకదని, సమాజం మనకేమిచ్చిందని కాకుండా సమాజానికి మనం ఎంత సేవ చేసాం అనేది గొప్ప విషయమని కావున ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు సేవారంగంలో రాణించాలని సూచించారు. ఇతరులకు సేవ చేయడం వల్ల మంచి గుర్తింపు లభిస్తుందని, ఎన్ఎస్ఎస్ కార్యక్రమాల వల్ల విద్యార్థులు నాయకత్వ లక్షణాలను పెంపొందించుకొని, సమగ్ర మూర్తిమత్వ వికాసం చెందుతారని తెలిపారు. సాయంత్రం వాలంటీర్ల చేత సామాజిక రుగ్మతులపై నాటికలు, పాటలు, నృత్యాల ద్వారా ప్రజలలో అవగాహన కల్పించారు. ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు ఝాన్సీ, త్రిష, నవ్య, సాగరిక, స్రవంతి, స్పందన, దివ్య, మౌనిక తదితరులు పాల్గొన్నారు.

# పౌష్టికాహారంతోనే సంపూర్ణ ఆరోగ్యం





**-మహిళా శిశు సంక్షేమ శాఖ జిల్లా అధికారి సబిత**

తొర్రూరు టౌన్ అక్టోబర్ 16(నిజం చెప్పుతాం)పోషకాహారం తీసుకోవడం వల్లే సంపూర్ణ ఆరోగ్యం సాధ్యమని మహిళా శిశు సంక్షేమ శాఖ జిల్లా అధికారి సబిత తెలిపారు.ఐసిడిఎస్ ఆధ్వర్యంలో పోషణ మాసోత్సవాల్లో భాగంగా గురువారం మండలంలోని వెలికట్ట గ్రామపంచాయతీ ఆవరణలో చిన్నారులకు అన్నప్రాసన, అక్షరాభ్యాసం,గర్భిణులకు శ్రీమంతాలు చేపట్టారు. పోషకాహారం ప్రాధాన్యతపై అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా ఎంపీఓ వై. పూర్ణచందర్,సిడిపిఓ కె.కమలాదేవి లతో కలిసి డీడబ్ల్యూవో సబిత మాట్లాడుతూ....తక్కువ ఖర్చుతో ఎక్కువ పోషక విలువలు ఉన్న రాగి జావా, పల్లి పట్టి, నువ్వుల లడ్డు, జొన్న లడ్డు, చిరుధాన్యాలతో లడ్డు, బెల్లంతో తయారు చేసిన పరమాన్నం, పుట్నాలు,వేరుశనగ పల్లీల పొడి, మునగాకు కారం పొడి,పోషక విలువలు గల ఆహార పదార్థాలు ఆకుకూరలు, పండ్లు, చిరుధాన్యాలు తీసుకోవాలన్నారు.పిల్లల్లో పౌష్టికాహార లోపాన్ని నివారించేందుకు, మహిళల ఆరోగ్యం పై శ్రద్ధ చూపించేందుకు ప్రభుత్వం పోషణ మాసాన్ని ప్రారంభించిందని తెలిపారు. సరైన పోషకాలు కలిగిన ఆహారం తీసుకోకపోవడం వల్ల గర్భిణుల్లో రక్త హీనత, బలహీనంగా ఉండడం వల్ల పుట్టబోయే బిడ్డలు అనారోగ్యంగా ఉంటున్నారన్నారు. మరో వైపు పాలిచ్చే తల్లులు పోషకాలు తీసుకోకపోవడంతో చిన్నారులు అనేక వ్యాధుల బారిన పడుతున్నారన్నారు.ఈ సమస్యలు అధిగమించేందుకు ప్రభుత్వం పోషణ మాసం పేరిట అవగాహన కల్పిస్తుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఏసిడిపిఓలు జి. వజయలక్ష్మి,బి.సంకీర్తన,వెలికట్ట పల్లె దావఖాన వైద్యురాలు డాక్టర్ ఫాతిమా ఫరా, సూపర్వైజర్లు మల్లీశ్వరి, శ్రీదేవి, గౌసియా, సునీత, శోభ, నాగమణి, బిసి నడిగడ్డ అశోక్, ఏఎన్ఎం జ్యోతి, అంగన్వాడీ టీచర్లు,ఆశ వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

# పేదల డబల్ బెడ్ రూమ్ లకు పట్టాలి ఇవ్వాలి

**- సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు గుణకంటి రాజన్న**



తొర్రూరు అక్టోబర్ 16(నిజం చెప్పుతాం)తోరూర్ పట్టణ కేంద్రంలో డబుల్ బెడ్ రూమ్ ఇండ్లలో నివాసం ఉంటున్న పేదలకు ప్రభుత్వం పట్టాలు ఇవ్వాలని సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు గుణగంటి రాజన్న డిమాండ్ చేశారు. ఈరోజు తోరూర్ మండల కేంద్రంలో గోపాలగిరి రోడ్డు లో గల డబల్ బెడ్ రూమ్ ఇండ్ల దగ్గర లబ్దిదారులైన 280 మంది లబ్ధిదారులతో జరిగిన సమావేశం సిపిఎం పార్టీ తోరూరు ఎండి యాకూబ్ అధ్యక్షతన జరిగింది. ముఖ్యఅతిథిగా పాల్గొన్న రాజన్న మాట్లాడుతూ, సిపిఎం పార్టీ తోరూర్ మండల కమిటీ ఆధ్వర్యంలో అర్హులైన లబ్ధిదారులను గుర్తించి డబల్ బెడ్ రూమ్ ఇండ్లలో ఉంటే అధికారులు ప్రభుత్వం చోద్యం చూస్తా ఉన్నారు తప్ప వారికి పట్టాలిచ్చే పని మాత్రం చేయడం లేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ప్రభుత్వం అధికారులు స్పందించి నిజమైన అర్హులను గుర్తించి పట్టాలు పంపిణీ చేయాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రభుత్వ ఆస్తులకు ఎలాంటి నష్టం జరగకుండా పేద ప్రజలందరూ ఐక్యంగా డబల్ బెడ్ రూమ్ ల పట్టాలు సాధించే వరకు శాంతియుతంగా పోరాడుతారని దానికి రెవెన్యూ, పోలీసు, రాష్ట్ర ప్రభుత్వం అధికారులు స్పందించి పేదలందరికీ పట్టాలి పిచ్చే అంతవరకు ఈ పోరాటం ఆగదు అని వారు ఈ సందర్భంగా ప్రభుత్వాన్ని అధికారులను హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు బొల్లం అశోక్, డోనక దుర్గయ్య, కొమ్మనబోయిన యాకయ్య, జమ్ముల శ్రీను, బోర స్వామి, జితేందర్, ఎండి అమీర్, తిమ్మిడి రవి, నజీర్, శోభ వరలక్ష్మి అరుణ , షమీనా, అమీనా, నాగమణి, శ్రీలత, భవాని, రాదా వసంత గడల సాయిలు, ధర్మయ్య, కృష్ణ, కరుణ శ్రీ తదితరులు పాల్గొన్నారు.

# జోనల్ స్థాయి క్రీడా పోటీలను జయప్రదం చేయండి

**- జోనల్ సెక్రటరీ గుగులోత్ శ్రీను**



గార్ల,అక్టోబర్ 16 నిజం న్యూస్:- గార్ల మండలంలో ఈనెల 17,18 తేదీల్లో స్థానిక పట్టణ కేంద్రంలో గార్ల బాలుర జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించే జోనల్ స్థాయి క్రీడా పోటీలను జయప్రదం చేయాలని జోనల్ క్రీడల విభాగ కార్యదర్శి గుగులోత్ శ్రీను కోరారు.గురువారం స్థానిక పట్టణ కేంద్రం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన సమావేశంలో శ్రీను ప్రసంగిస్తూ మహబూబాబాద్ జోనల్ స్థాయి పరిధిలోని గార్ల, బయ్యారం, మహబూబాబాద్, గత మండలాల స్థాయిలో ఎంపికైన క్రీడాకారులు పాల్గొనాలని సూచించారు.ఈనెల 17న గార్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఎదుట గల మైదానంలో నిర్వహించే కబడ్డీ, కో. కో వాలీబాల్, పోటీలలో జూనియర్ సీనియర్ విభాగాల అండర్ 14, అండర్ 17 బాలురకు, ఈనెల 18న నిర్వహించే పోటీలలో అండర్ 14 బాలికలు, అండర్ 17 బాలికలలు క్రీడా పోటీలలో సమయానుకూలంగా తప్పనిసరిగా పాల్గొనాలని కోరారు.ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల కాంప్లెక్స్ హెచ్ఎం శీలంశెట్టి వెంకటేశ్వర్లు,టీఎస్ టిటిఎఫ్ రాష్ట్ర గౌరవ అధ్యక్షులు మాలోత్ శివ,పీడీ జ్యోతి, పిడి పద్మ, పీఈటీలు హరి నాయక్,శంకర్ నాయక్ మాలోత్ శేఖర్,మాలోత్ బుచ్చ,పవన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# డీసీసీ రేసులో శ్రీరామ్ యాదవ్...



గార్ల, అక్టోబర్ 16, నిజం న్యూస్:- అఖిల భారత కాంగ్రెస్ పార్టీ ఆదేశాల మేరకు మహబూబాబాద్ జిల్లాలో జరుగుతున్న జిల్లాకాంగ్రెస్ పార్టీ అధ్యక్షుల నియామకానికై బ్లాక్ స్థాయిలో బయ్యారం లోని కోదండరామ ఫంక్షన్ హాల్ లో ఏర్పాటు చేసిన సమావేశంలో ఇల్లందు శాసనసభ్యులు కోరం కనకయ్య, సమక్షంలో సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు పిసిసి డెలిగేట్ ఎడ్ల శ్రీరామ్ యాదవ్ గార్ల నివాసి (ప్రముఖ లాయర్) ఏఐసిసి పరిశీలకులు దేవశిష్ పట్నాయక్ దరఖాస్తు సమర్పించినారు, గత 38 సంవత్సరాల గా ఎన్.ఎస్.యు.ఐ నుంచి నేటి వరకు కాంగ్రెస్ పార్టీలో కొనసాగుతూ పార్టీ ఆదేశించిన రాష్ట్రస్థాయిలో వివిధ హోదాల్లో పని చేస్తూ ఈనాటి వరకు కాంగ్రెస్ పార్టీ లో కొనసాగుతూ ప్రముఖుల సలహా సూచనల మేరకు జిల్లా అధ్యక్ష పదవిని గతంలో విరమించుకోవడం జరిగింది, ప్రస్తుతం ఉన్న పరిస్థితుల్లో పార్టీని జిల్లాల్లో అభివృద్ధి చేస్తూ ముందుకు నడపగల సత్తా ఉన్న నాయకుడి గా బడుగు బలహీన వర్గాలలో పేరొందిన, శ్రీరామ్ యాదవ్ కు అవకాశం కల్పించాలని పాల్గొన్న పరిశీలకులకు దరఖాస్తు సమర్పించారు.

# మచ్చలేని మహర్షి చదువుల గురువు

**- ఘనంగా నిర్వహించిన ఆత్మీయ సమ్మేళనం**
**- ఇటువంటి సార్ మాకు దొరకడు అని ఊరంతా సన్మానించి సాగినంపారు**

మహబూబాబాద్, అక్టోబర్,16, జిల్లా ప్రతినిధి( నిజం న్యూస్) గురువారం మహబూబాబాద్ మండలం అయోధ్య గ్రామంలో ప్రభుత్వ పాఠశాలలో ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి గ్రామస్తులు మాట్లాడుతు ఉప్పలయ్య సారు బడి నుంచి బదిలీ అయ్యాడని ఎంతో బావ ఉద్వేగానికి లోనైనారు ఎంతో శ్రద్ధతో ఈ విధంగా చదువు నేర్పే సారు దొరకడంటూ ప్రశంసించారు ఏడు సంవత్సరాల కాలంలో ఎక్కడ కూడా మాచ్చలేని మాస్టర్ గా మా గుండెల్లో నిలిచాడు పిల్లలు బడికి రాకపోతే ఇంటికి పోయి బతిమిలాడి బడికి తీసుకువచ్చి చదువు నేర్పించాడు ప్రైవేటు బడులలో చదివే పిల్లలను పైసా ఖర్చు లేకుండా నేను చదువు నేర్పిస్తాను అని తల్లిదండ్రులను ఒప్పించి నిక్కచ్చిగా నిలబడ్డాడు బీద పేద కులం మతం అనే భేదం లేకుండా బల్పం పట్టి దిద్దించాడు ప్రతి పిల్లవాడు గొప్పవాడు కావాలి దేశంలోనే గొప్ప స్థానంలో నిలవాలి తల్లిదండ్రుల ఆశయాలను అధిరోహించాలి అని నిత్యము బడి పిల్లలకు బతుకుబాట చూపించాడు ఇటువంటి మహా గొప్ప మనసున్న మహా గురువు బొల్లం ఉప్పలయ్య మాస్టర్ సేవలు మా పిల్లల పట్ల మరువలేనివి చిరకాలం మా గుండెల్లో నిలిచిపోతారని కొని ఆడారు. అనంతరం సాలువలు కప్పి సన్మానించారు ఈ కార్యక్రమంలో గ్రామ నాయకులు పిల్లల తల్లిదండ్రులు గ్రామస్తులు టీచర్లు పాల్గొన్నారు.



# చైన్ స్నాచర్ ని పట్టుకున్న పోలీసులు



జడ్చర్ల అక్టోబర్ 16 (నిజం చెపుతాం)తేదీ13-10-2025 నాడు మద్యాహ్నం 14:00 గంటల సమయములోతిమ్మాజిపేట మండల లోని మారేపల్లి గ్రామం లో మంగలి మన్యమ్మ భర్త నరసింహులు వయసు- 40 సంవత్సరాలు, కులం - మంగలి అను మహిళా తన మనవరాలని ఆడించడానికి తన ఇంటి ముందరి ఇంటికి వెళుతుంటే ఒక వ్యక్తి ఆ మహిళ యొక్క 3 తులాల బంగారు పుస్తెలతాడు లాక్కొని పారిపోయినాడు. ఫిర్యాదురాలు ఫిర్యాదు పై %జతీ. చీశీ%. 151 /2025 అండర్ సెక్షన్ 304(2) బి.ఎన్.ఎస్ ఆఫ్ తుమ్మజీపేట పిఎస్ కింద కేస్ నమోదు చేయడం జరిగింది.సీసీటీవీ కెమెరా ల ఆధారంగా నేరస్తుడిని గుర్తించి దో%శీ%గతనం కేస్ ను చెందించడం జరిగింది. నేరస్థుడు : కందూరి విష్ణు సన్నాఫ్ నాగయ్య, వయస్సు: 33సంవత్సరాలు, కులం: మాదిగ , వృత్తి:డ్రైవరు , ఆర్/ఓ పోలేపల్లి గ్రామం జడ్చర్ల మండలం, మహబూబ్నగర్ జిల్లా. నుండి 3 తులాల బంగారు పూస్తేల తాడు , 1 ప్యాషన్ ప్రొ బైక్ స్వాధీన పర్చుకుని నెరస్థుడిని రిమాండ్ కు పంపించడం జరిగినది..

# సూపర్ జీఎస్టీ బి సూపర్ సేవింగ్స్ కార్యక్రమం వేడుకలు





కాకినాడ, అక్టోబర్ 16 (నిజం ప్రతినిధి): కాకినాడ రూరల్ మండలం సర్పవరం జంక్షన్ వద్ద రవాణా శాఖ అధికారులు ఏర్పాటుచేసిన సూపర్ జి ఎస్ టి -సూపర్ సేవింగ్స్ కార్యక్రమం లో ముఖ్య అతిధులుగా పాల్గొన్న కాకినాడ రూరల్ ఎమ్మెల్యే పంతం నానాజీ, రాజ్యసభ సభ్యులు సాన సతీష్ . ఈ సందర్భంగా రూరల్ ఎమ్మెల్యే పంతం నానాజీ మాట్లాడుతూ ఇన్ని సంవత్సరాల కాలంలో ఎవరు రేట్లు తగ్గించింది లేదని, కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ప్రతి వస్తువు మీద పన్ను భారం తగ్గించి రేట్లు తగ్గించారని తెలియజేశారు...ఈ సందర్భంగాప్రధానమంత్రి నరేంద్ర మోడీ కి, రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు కి,రాష్ట్ర డిప్యూటీ సీఎం శ్రీ కొణిదల పవన్ కళ్యాణ్ గారికి కృతజ్ఞతలు తెలియజేశారు.రవాణా శాఖ అధికారులు లాజిస్టిక్ రంగానికి సూపర్ గిఫ్ట్ ఇచ్చిన ఎన్డీయే ప్రభుత్వం కు శుభాకాంక్షలు తెలియజేస్తూ వాహనాల ఖర్చు నిర్వహణ వ్యయం తగ్గించి జిఎస్టి ద్వారా పన్ను తగ్గించారని రవాణా రంగా కార్మికులు ఈ విషయం అర్థం చేసుకుంటారని అవగాహన కల్పించేందుకు ఈ కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగిందని ప్రచారం కాదని తెలిపారు.. ఈ సందర్భంగా రూరల్ ఎమ్మెల్యే పంతం నానాజీ ఆధ్వర్యంలోసర్పవరం జంక్షన్ నుండి నాగమల్లి తోట జంక్షన్ వరకు భారీ బైక్, ఆటో, మినీవేన్ లతో ర్యాలీ నిర్వహించడం జరిగింది.. ఈ కార్యక్రమం లో కూటమి రాష్ట్ర, జిల్లా, మండల, గ్రామ స్థాయి నాయకులు, శ్రేణులు, మహిళలు, ఆటో డ్రైవర్లు,వేన్ డ్రైవర్లు పాల్గొన్నారు...

# ఆదివారం రోజు ప్రారంభం కానున్న మండల స్థాయి క్రీడా టోర్నమెంట్

**- మండల అన్ని గ్రామాల యువకులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి**
**- పోన్చెట్టి రాకేష్**

చందుర్తి అక్టోబర్ 16 (నిజం న్యూస్):ఎన్ వై కే మరియు మైభారత్ ఆధ్వర్యంలో మండల స్థాయి క్రీడా టోర్నమెంట్ ఆదివారం రోజున చందుర్తి మండల కేంద్రంలో నిర్వహిస్తున్నామని పోంచెట్టి రాకేష్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ " ఆదివారం రోజున కబడ్డీ వాలీబాల్ షటిల్ రన్నింగ్ చెస్ జావలిన్ త్రో లాంటి క్రీడలు నిర్వహిస్తున్నామని మండలంలోని అన్ని గ్రామాల యువకులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని అన్ని క్రీడల్లో పాల్గొనాలని, గెలిచిన ప్రతి జట్టుకు ప్రథమ మరియు ద్వితీయ స్థానాలకు గాను షీల్డ్ లు అందజేస్తామని అదేవిధంగా మెడల్స్ మరియు సర్టిఫికెట్స్ కూడా ఇవ్వడం జరుగుతుందని, యువత క్రీడల్లో రాణించి శారీరక దారుఢ్యాన్ని పెంపొందించుకోవాలని దేశ అభివృద్ధిలో ముఖ్య భూమిక పోషించేది యువకులేనని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల క్రీడాకారులు మార్తరాజు, గుగ్గిళ్ళ సాగర్, వెంగళ వెంకటేష్, మెడికల్ సుభాష్, మేడిశెట్టి శ్రీహరి, గొల్లపల్లి హరిబాబు, ఎండి ఆసిఫ్, నేరల్ల లింబాద్రి,కారుకూరి రాజు, పోంచెట్టి నిశాంత్ తదితరులు పాల్గొన్నారు.




# అరటిలో అరుదైన దృశ్యం ఒకే గెలకు 50కి పైగా అస్తాలు!

**- కరపలో టీడీపీ నేత ఇంటి పెరటిలో వింత**
**- చూసేందుకు ఎగబడుతున్న జనం**





కాకినాడ, అక్టోబర్ 16 (నిజం ప్రతినిధి): మండల కేంద్రం కరపలోని నీలయ్య తోటలో నివాసం ఉంటున్న టీడీపీ మండల అధ్యక్షుడు దేవు వెంకటేశ్వర్రావు (వెంకన్న) ఇంటి పెరటిలో మొలకెత్తిన ఒక అరటి చెట్టు అరుదైన దృశ్యాన్ని ఆవిష్కరించింది. సాధారణంగా అరటి గెలలు 10 నుంచి 15 అస్తాలతో (లయర్స్) ఉండగా, ఈ చెట్టు ఏకంగా 50కి పైగా అస్తాలతో కూడిన అతిపెద్ద గెలను కాసింది. ఈ అసాధారణ పరిమాణపు గెలను చూసేందుకు ఇరుగుపొరుగు వారు, స్థానికులు పెద్ద సంఖ్యలో వెంకన్న ఇంటికి వస్తున్నారు. సాధారణంగా నాటిన అరటి రకాన్ని బట్టి, నేల సారాన్ని బట్టి గెలల పరిమాణం మారుతుంటుంది. అయితే, 50కి పైగా అస్తాలతో కూడిన గెలలు కాయడం అనేది అత్యంత అరుదని ఉద్యాన శాఖ అధికారులు స్పష్టం చేస్తున్నారు. ఈ రకమైన విశేష గెలలు సాధారణంగా ప్రత్యేక రకాలు లేదా అసాధారణ వాతావరణ పరిస్థితులు, నేల పోషకాల కలయిక వల్ల మాత్రమే వస్తాయని వారు అభిప్రాయపడ్డారు. ఈ గెల బరువు దాదాపు 70-80 కిలోల వరకు ఉండే అవకాశం ఉందని అధికారులు అంచనా వేస్తున్నారు. తమ ఇంటి పెరటిలో ఇంత పెద్ద గెల కాయడం పట్ల దేవు వెంకటేశ్వర్రావు (వెంకన్న) ఆశ్చర్యం, సంతోషం వ్యక్తం చేశారు. "ఏదో మామూలుగానే ఒక పిలకను నాటాం. నెలలు గడిచే కొద్దీ చెట్టు బాగా ఎదిగింది. అయితే, గెల వేసిన తర్వాత రోజురోజుకూ దాని పరిమాణం పెరగడం చూసి ఆశ్చర్యపోయాం. ఇప్పుడు అస్తాలు లెక్కించగా 50కి పైగా ఉన్నాయని తేలింది. ఇంత పెద్ద గెల మా జీవితంలో చూడలేదు" అని ఆయన తెలిపారు. ఈ గెలను చూసేందుకు వచ్చి తమను అభినందిస్తున్న వారికి ఆయన ధన్యవాదాలు చెప్పారు. స్థానికంగా ఈ 'బాహుబలి అరటి గెల' గురించి తెలియడంతో చుట్టుపక్కల గ్రామాల నుంచి కూడా ప్రజలు తరలివస్తున్నారు. అరటి పండ్లను పండించడం, కొనుగోలు చేయడం సాధారణమే అయినా, ఇంత పెద్ద గెలను తమ కళ్లారా చూసే అవకాశం రావడం పట్ల వారు ఉత్సాహం చూపుతున్నారు. కొందరు ఈ అరుదైన గెలను తమ సెల్ ఫోన్లలో చిత్రీకరించుకుంటూ, దీనిని ఒక శుభశకునంగా భావిస్తున్నామని వ్యాఖ్యానిస్తున్నారు. ఉద్యాన శాఖ అధికారులు సైతం ఈ అరటి చెట్టును, గెలను పరిశీలించి, అది ఏ రకానికి చెందింది, అసాధారణ పరిమాణానికి కారణమైన నేల, పోషకాల గురించి వివరాలను సేకరించేందుకు ఆసక్తి చూపుతున్నారు. ఈ అరుదైన సంఘటన స్థానికంగా కొంతకాలం పాటు చర్చనీయాంశంగా మారనుంది.

# పోషణ మహ్ చివరిరోజు కార్యక్రమం



కాకినాడ, అక్టోబర్ 16 (నిజం ప్రతినిధి): మహిళాభివృద్ధి మరియు శిశు సంక్షేమ శాఖ ప్రాజెక్ట్ డైరెక్టర్ సి హెచ్ లక్ష్మి ఆదేశాల మేరకు పిఠాపురం ఐసిడిఎస్ ప్రాజెక్ట్ సిడిపిఓ దుర్గాదేవి ఆధ్వర్యంలో పిఠాపురం గ్రామం కొత్తపేట అంగన్వాడీ సెంటర్ మరియు వరలక్ష్మి హాస్పిటల్ నందు ఐ సి డి యస్ ప్రాజెక్ట్ పిఠాపురం మరియు జిల్లా బాలల పరిరక్షణ విభాగం సంయుక్తంగా పోషణ మహ్ చివరిరోజు కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో వరలక్ష్మి హాస్పిటల్ డాక్టర్ వరలక్ష్మి గైనిక్, జిల్లా బాలల పరిరక్షణ విభాగం కౌన్సిలర్ బి.దుర్గారాణి , పిఠాపురం ఐసిడిఎస్ సూపర్వైజర్ కె.ఎస్ అరుణశ్రీ హాజరైనారు .సూపర్వైజర్ అరుణశ్రీ మాట్లాడుతూ పోషణ్ మహ్ కార్యక్రమాలు గత నెల సెప్టెంబర్ 17 నుండి ఈరోజు అనగా అక్టోబర్ 16 వరకు పలు అంశాలపై గ్రామ స్థాయిలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించామని తెలిపారు. డా.వరలక్ష్మి మాట్లాడుతూ ఈరోజు చివరిగా పోషణ్ మహ్ లో భాగంగా ఊబకాయ సమస్యలపై చర్చించడం జరిగింది. జంక్ ఫుడ్ తీసుకున్న వారి ఆరోగ్యం మరియు ఆహార భద్రత పాటించిన వారి ఆరోగ్యం యొక్క వ్యత్యాసం తెలిపారు.చిన్న వయసులోనే పిల్లలు అధిక బరువు వలన ఎన్నో ఆరోగ్య సమస్యలు ఎదుర్కుంటున్నారని అందువలన ఐసిడిఎస్ వారు కల్పించే ఈ అవగాహన కార్యక్రమాలు అందరికీ ఉపయోగ పడుతుందని తెలిపారు.తదుపరి జిల్లా బాలల పరిరక్షణ విభాగం కౌన్సిలర్ బి దుర్గారాణి మాట్లాడుతూ ఈరోజుల్లో తల్లిదండ్రులు బాలలపై ప్రత్యేక శ్రద్ధ కనపరచాలని , వారి బంగారు భవిష్యత్తుకు బాటలు వేయాలని సూచించారు, ఎవరైనా ఆకతాయిలు బాలలను ప్రేమ పేరుతో వేధించిన లేదా లైంగిక వేధింపులకు గురిచేసిన బాల్య వివాహాలు ఎక్కడైనా జరుగుతున్నట్టు సమాచారం తెలిస్తే చైల్డ్ హెల్ప్ లైన్ 1098 లేదా పోలీసు 112 కి ఫోన్ చేసి సమాచారం అదించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా బాలల పరిరక్షణ విభాగం కౌన్సిలర్ బి .దుర్గారాణి , ఐసిడియస్ సూపర్వైజర్ అరుణశ్రీ అంగన్వాడీ కార్యకర్తలు హాస్పిటల్ సిబ్బంది, మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.

# పెండింగ్ లో ఉన్న ఫారం 6, 7, 8 అప్లికేషన్లను త్వరితగతిన పరిష్కరించాలి






**- జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి**

ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో అక్టోబర్ 16 (నిజం చెపుతాం)గురువారం తెలంగాణ ఎన్నికల సంఘం సీఈఓ సుదర్శన్ రెడ్డి అన్ని జిల్లాల ఎన్నికల అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమావేశం నిర్వహించారు.ఈ సమావేశానికి జిల్లా కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాల్ నుండి జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టర్ రెవెన్యూ ఖీమ్య నాయక్, ఆర్డీవో సుబ్రహ్మణ్యంలతో కలిసి హాజరయ్యారు. సీఈఓ మాట్లాడుతూ ఎన్నికల సంఘం ఆదేశాల ప్రకారం పెండింగ్ లో ఉన్న ఫారం 6, 7, 8 అప్లికేషన్లను త్వరితగతిన పరిష్కారం చేయాలని ఆదేశించారు. అదేవిధంగా వంద ఏళ్లకు పైబడిన ఓటర్ల జాబితాను వెరిఫై చేయాలని సూచించారు. ఎపిక్ కార్డ్స్, బీఎల్ వో ఐడి కార్డ్స్ పంపిణీ చేయాలని ఆదేశించారు. వీసీ అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పెండింగ్ లో ఉన్న ఫారం 6, 7, 8 అప్లికేషన్లను త్వరతగతిన పరిష్కరించాలని ఆదేశించారు. 100 ఏళ్లకు పైబడిన ఓటర్లలో ఎవరైనా మరణించిన వారు ఉంటే వారి ఓట్లను తొలగించాలని కలెక్టర్ ఆదేశించారు.సమావేశంలో డిప్యూటీ కలెక్టర్లు రంజిత్ రెడ్డి, శ్రావ్య, తహసిల్దార్ రమేష్ రెడ్డి, ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# మంచి స్పర్శ చెడు స్పర్శ లపై పిల్లలకు అవగాహన పెంపొందించాలి







**వి.రజని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి మరియు సీనియర్ సివిల్ జడ్జి**

ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో అక్టోబర్ 16 (నిజం చెపుతాం)బాల బాలికలు మంచి స్పర్శ చెడు స్పర్శలను గుర్తించేలాగా తల్లిదండ్రులు మరియు ఉపాధ్యాయులు పిల్లలకు అవగాహన పెంపొందించాలి అని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి మరియు సీనియర్ సివిల్ జడ్జ్ వి రజని అన్నారు. గురువారం వనపర్తి మండలం శ్రీనివాసపురం ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు రోడ్డు భద్రత నియమాల గురించి తెలియజేశారు. అదేవిధంగా విద్యార్థులు తల్లిదండ్రులను ఉపాధ్యాయులను గౌరవించాలని సూచించారు. పరిసర ప్రాంతాలను శుభ్రంగా ఉంచుకుంటూ స్వచ్ఛ భారత్ ను పాటించాలని విద్యార్థులకు అర్థమయ్యేలా ఉదాహరణలతో వివరించారు. కార్యక్రమంలో డిప్యూటీ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ కృష్ణయ్య, అసిస్టెంట్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ రఘు పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు, ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని ఆహ్వానించిన యాదవ సంఘం ప్రతినిధి బీరెల్లి మనోజ్ యాదవ్



అంబర్పేట్ , అక్టోబర్ 16: (నిజం చెపుతాం ) ఈ సంవత్సరం దీపావళి సందర్భంగా యాదవ సంఘం ఆధ్వర్యంలో హైదరాబాద్‌లో నిర్వహించబోయే సదర్ వేడుకలకు ముఖ్య అతిథిగా హాజరయ్యేందుకు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు గౌరవ శ్రీ రేవంత్ రెడ్డి గారిని ఆహ్వానించేందుకు, సంఘం ప్రతినిధిగా అంబర్‌పేట్ కు చెందిన బీరెల్లి మనోజ్ యాదవ్ గారు–పగతిగా కలిశారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి గారికి యాదవ సంఘం కార్యకలాపాలు, సదర్ వేడుకల ప్రాధాన్యతపై వివరించారు. రాష్ట్రంలోని యాదవుల ఐక్యత, అభివృద్ధి, సాంస్కృతిక పరంపరల సంరక్షణకు సంఘం చేస్తున్న కృషిని వివరించిన అనంతరం, సీఎం ఆహ్వానాన్ని హర్షపూర్వకంగా స్వీకరించారు. బీరెల్లి మనోజ్ యాదవ్ మాట్లాడుతూ, "సదర్ వేడుకలు యాదవ కుల గౌరవానికి ప్రతీకగా నిలుస్తాయని, ముఖ్యమంత్రి సమక్షం ఈ వేడుకలకు మరింత ప్రాధాన్యతను తీసుకొస్తుందన్నారు." ఈ వేడుకలు రాష్ట్రవ్యాప్తంగా యాదవ సమాజాన్ని ఐక్యంగా చాటిచెప్పే అవకాశంగా మారనున్నాయి.

# భీమనపల్లి-హైదర్ పూర్ 'బండ్లబాట' కబ్జా ఎస్సీ,ఎస్టీ కమీషన్‌కు రైతుల మొర..!




భూదాన్ పోచంపల్లి: అక్టోబర్ 16:(నిజం చెపుతాం) పోచంపల్లి మండలం భీమనపల్లి గ్రామానికి చెందిన దళిత, ఇతర రైతులు ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యపై రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమీషనర్‌కు నేడు (అక్టోబర్ 16) ఉమ్మడి వినతి పత్రాన్ని సమర్పించారు. చారిత్రక 'బండ్లబాట'ను సర్వే నెం. 274 రైతులు, కబ్జాదారులు ఆక్రమించారని వారు ఆరోపించారు. భీమనపల్లి గ్రామ నివాసితులైన నారాయణ రెడ్డి, మల్లారెడ్డి, ఉడుత సర్పింహ్మా, ఉడుతల పర్వతాలు, ఉడుతల ఐలయ్య గజ్జి పర్వతాలు, యడమ పుష్పమ్మ, ఉడుతల యాదమ్మ, ఉడుతల భూపాల్, ఉడుతల కవిత, ఉడుతల ధనమ్మ, ఉడుతల చందన, గజ్జి శ్రీశైలం, గజ్జి మహేశ్, యాట కైలాసం, సింగం సాయిలు, సింగం ముసలయ్య, ఆదిమూలం శ్రీనివాస్‌లు సంయుక్తంగా కమీషన్‌ను ఆశ్రయించారు. చారిత్రక మార్గం ఆక్రమణ భీమనపల్లి నుండి హైదర్‌పూర్ శివారు వరకు పూర్వం నుండి ఉన్న 'బండ్లబాట'ను రెవెన్యూ రికార్డులు, గ్రామ మ్యాప్‌లు స్పష్టంగా చూపిస్తున్నాయని రైతులు వినతి పత్రంలో పేర్కొన్నారు. గ్రామాల ప్రజలకు వ్యవసాయ పనులకు, రాకపోకలకు ప్రధాన మార్గంగా ఉపయోగపడేది. సర్వే నం. 274లో వివాదం రెవెన్యూ మ్యాప్ ఆధారంగా సర్వే నెం. 273 (భీమనపల్లి) నుండి ప్రారంభమై సర్వే నెం. 274 (హైదర్‌పూర్ శివారు) వరకు ఈ బాట విస్తరించి ఉంది. అయితే, సర్వే నెం. 274లో ఉన్న పట్టాదారులు మరియు ఆక్రమ కబ్జాదారులు ఈ బాటను కబ్జా చేశారని బాధితులు ఆరోపించారు. ఇటీవల కాలంలో రైతులు ఆధునిక యంత్రాలతో వ్యవసాయం చేయడం, బండ్లబాట ఇరువైపులా సాగు చేయడం వలన దారి రోజురోజుకు అంతరించిపోవడాన్ని అవకాశంగా తీసుకుని కబ్జాదారులు మార్గాన్ని పూర్తిగా ఆక్రమించారని వినతిపత్రంలో పేర్కొన్నారు. రికార్డుల ఉల్లంఘన పహాణీ 1971–72 ఆధారంగా సర్వే నెం. 274లో మొత్తం విస్తీర్ణం ఎ.26–24 గుంటలు ఉన్నట్లు రికార్డులు చెబుతున్నాయని, ఇక్కడ పూర్వ సాగుదారులు ఉన్నప్పటికీ, ప్రస్తుతం కొందరు పట్టాదారులు, అక్రమ కబ్జాదారులు చట్టవిరుద్ధంగా వ్యవహరిస్తున్నారని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. గ్రామ మ్యాప్ ఆధారంగా ఉన్న ఈ బండ్లబాటను తక్షణమే సర్వే చేసి, ఎస్సీ, ఎస్టీ రైతుల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని కబ్జాదారుల నుండి దారిని విడిపించి, తమ రాకపోకలు, వ్యవసాయ అవసరాల కోసం ఆ మార్గాన్ని పునరుద్ధరించాలని బాధితులు ఎస్సీ, ఎస్టీ కమీషనర్‌ను కోరారు. ఈ సమస్యపై తక్షణమే విచారణ జరిపి న్యాయం చేయాలని వారు విజ్ఞప్తి చేశారు..

# ఉప్పిండి కంటే ఊర్మిండి ఖర్చెక్కువ

రాజొస్తున్నాడు, మా ఊరికి రాజొస్తున్నాడు. నిజంగానే మేమెంతో అదృష్టవంతులం. ఎందుకంటే స్థానిక రాజుతో పాటు హస్తినాపుర సింహాసాధిపతి స్వయంగా మా ఊరొస్తున్నారు. ఏ పార్టీ వారైనా ప్రధాన మంత్రి ప్రధానమంత్రే. అందుకే ఆయనకు స్వాగతం సుస్వాగతం. అసలు మొదటి ప్రధానమంత్రి నెహ్రూ కూడా మా ఊరొచ్చిపోయారని ఫోటోల్లో చూశాం. సహజంగానే ఆయన కాలేజీలు, విద్యా సంస్థలు లాంటి స్థలాలు వెళ్తారని అందరికీ తెలుసు. అవి అభినవ దేవాలయాలన్నాడాయన. అది పాత కాలం అనుకోండి. ఇప్పటి పరిస్థితులు మారాయి. తరువాత ఇందిరమ్మ కూడా వచ్చారు. ఆమె కూడా ఓపెన్ టాప్ జీపులో పోయినట్టు గుర్తు. తరువాత మొరార్జీ దేశారు! ఆయనా అంతే! ఇంకా సింపుల్ మనిషి. జీపులో పోతూ అందరికీ అభివాదం చేస్తూ కనిపించారు. అప్పుడు కొద్దిగా చిన్న పిల్లలం. ఆ తరువాత రాజులకే రారాజు లాంటి అన్న రామారావు ఎన్నిసార్లొచ్చారో, ఎన్ని రకాలుగా వచ్చారో..!అంతేనా! మా కర్నూలుకు సుందరయ్య, సుర్జీత్, మాకినేని బసవపున్నయ్య, ఏచూరి, కరత్ %ా% ఇంకా ఎందరో వామపక్ష నాయకులు వచ్చారు. అన్ని పార్టీలవాళ్ళూ వచ్చారు. ఎంతో మంచి సందేశాలిచ్చి పోయారు. వెనుకబడిన మా ప్రాంతానికి ఎన్నో సేవలు కూడా చేశారు. అసలు ఒకప్పటి రాష్ట్ర రాజధాని మా కర్నూలు. ఆ వైభవం ఆ ఠీవి అన్నీ గతం ఇప్పుడు. ఐతేనేం మాకు ఎందరో రాజులు, రారాజులు వస్తూ పోతూ ఉన్నారు. ఇంకా చెప్పాలంటె వస్తుంటారు పోతుంటారు. ఇప్పుడొస్తున్న సందర్భం వేరు. అదేమంటే తగ్గిన జి.ఎస్.టి పన్ను వల్ల ఎన్నో కోట్ల రూపాయలు ప్రజలకు మిగిలాయ ంట. అందుకే పొదుపు పండగ చేస్తున్నారు చాలా ఆర్భాటంగా. గిట్టనోళ్ళు ఎన్నెన్నో మాట్లాడొచ్చు. వంద కోట్లు ఖర్చు చేస్తున్నారు అనవసరంగా అనొచ్చు. వాహనాలను ఎక్కడివక్కడ ఆపేశారంటారు, ముందస్తుగా కొందరి ఇళ్ళ దగ్గర కాపలా పెట్టి వాళ్ళను బయటకు రాకుండా చేశారనీ అనొచ్చు. అవునండి ఎక్కువరిస్తే అరెస్టులు కూడా చేస్తారు.

# విధుల్లో వ్యవహరించే విధానంపై ఏఎస్ఐలకు మార్గదర్శనం





**- జిల్లా ఎస్పీ రావుల గిరిధర్**

ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో అక్టోబర్ 16 (నిజం చెపుతాం)గురువారం రోజు వనపర్తి జిల్లా పోలీసు కార్యాలయం సమావేశం భవనంలో జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ ఐపీఎస్. జిల్లాలోని అన్ని పోలీస్టేషన్ల ఏఎస్సైలకు ప్రత్యేక శిక్షణా కార్యక్రమం నిర్వహించి. ఈ శిక్షణలో ఏఎస్సైలు విధుల్లో సమర్థత, న్యాయపరమైన దృక్పథం, ప్రజా సేవలో బాధ్యతలపై విస్తృతంగా అవగాహనా కల్పించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ... ఏఎస్సైలు పోలీసు వ్యవస్థలో కీలక స్తంభాలు. మీ నిబద్ధత, సమయపాలన, నిజాయితీ పోలీస్టేషన్ సమర్థతను నిర్ణయిస్తాయని. ప్రజలతో మృదువుగా, పారదర్శకంగా వ్యవహరించి న్యాయ విశ్వాసాన్ని మరింత బలపరచి కేసుల దర్యాప్తులో వేగం, నిష్పాక్షికత, సాక్ష్యాధారాల ఆధారిత దృష్టి ఉంచి ఏఎస్ఐ క్రైమ్ రిజిస్టర్, ఎఫ్ ఐ ఆర్ లు, పంచనామాలు, సాక్షుల విచారణ వంటి బాధ్యతలను సమర్థంగా నిర్వహించి. స్టేషన్ పరిపాలనలో ఎస్సైకి సహకరించి, శాంతిభద్రతల పరిరక్షణలో ప్రజలతో సమన్వయాన్ని పెంపొందించుకొని కఠినమైన కేసులను సవాలుగా స్వీకరించి కేసులను పరిష్కరించి ప్రజల భద్రత, న్యాయసేవలో మీరు ఆదర్శంగా నిలువాలని కఠినమైన కేసులను సవాలుగా స్వీకరించి, చాకచక్యంగా పరిష్కరించిన,వారి కృషి, విశ్లేషణా సామర్థ్యం, నిబద్ధత పోలీసు శాఖకు గర్వకారణం,"అని ప్రశంసించారు. అంతేకాదు, ఆరోగ్య పరిరక్షణ కూడా అంతే ముఖ్యం. శారీరకంగా, మానసికంగా ఆరోగ్యంగా ఉంటేనే విధుల్లో సమర్థత పెరుగుతుంది. నిత్యవ్యాయామం, సమతుల ఆహారం, సానుకూల దృక్పథంతో సేవను కొనసాగించండి," అని ఎస్పీ గారు సూచించారు. ఈ కార్యక్రమంలో డిసిఆర్బి డిఎస్పీ, ఉమామహేశ్వరరావు, డిసిఆర్బి ఎస్సై, తిరుపతిరెడ్డి అన్ని పోలీస్టేషన్ల ఏఎస్సైలు తదితరులు పాల్గొన్నారు.

# బీసీ జేఏసీ బంద్‌కు బిజెపి మద్దతు..

**- బిజెపి జిల్లా అధ్యక్షులు డి.నారాయణ**



ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో అక్టోబర్ 16 (నిజం చెపుతాం)కామారెడ్డి బీసీ డిక్లరేషన్ 42% రిజర్వేషన్ అమలు చేయాలని డిమాండ్ చేస్తూ ఈనెల 18న రాష్ట్ర బీసీ జేఏసీ చైర్మన్ రాజ్యసభ సభ్యులు ఆర్ కృష్ణయ్య నేతృత్వంలో బంద్ ఫర్ జస్టిస్ కు మద్దతు ఇవ్వాలని బీసీ సంక్షేమ సంఘం నాయకులు అరవింద్ నాయుడు నేతృత్వంలో జిల్లా పార్టీ కార్యాలయంలో జిల్లా అధ్యక్షులు డి నారాయణ ను కలవడం జరిగింది. ఈ సందర్భంగా బిజెపి జిల్లా అధ్యక్షులు డి.నారాయణ మాట్లాడుతూ కామారెడ్డి డిక్లరేషన్ ప్రకారం కాంగ్రెస్ పార్టీ 42% రిజర్వేషన్లు కల్పించిన తర్వాతనే స్థానిక సంస్థలకు ఎన్నికలకు వెళ్లాలని బీసీ జేఏసీ తలపెట్టిన బంద్ కు బిజెపి రాష్ట్ర అధ్యక్షులు ఎన్. రామచంద్ర రావు ఆదేశం మేరకు వనపర్తి జిల్లా కమిటీ పూర్తిగా బందుకు మద్దతుగా నిలబడతామని జిల్లా లోని 19 మండలాలలో బీజేపీ శ్రేణులు పెద్ద ఎత్తున ప్రత్యక్షంగా పాల్గొంటారని పేర్కొనడం జరిగింది. ఈ సమావేశంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సబి రెడ్డి వెంకట్ రెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి పెద్దిరాజు శ్రీనివాస్ గౌడ్ జిల్లా కార్యాలయ కార్యదర్శి కుమార్ దాసరాజు ప్రవీణ్ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి అరవిందు నాయుడు జిల్లా ప్రధాన కార్యదర్శి ముకుంద నాయుడు జిల్లా ఉపాధ్యక్షులు చిట్యాల రాము తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాధనం దుర్వినియోగం



**- మున్నూరు రవీందర్, న్యాయవాది, బి.జె.పి.స్టేట్ కౌన్సిల్ సభ్యులు**

ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో అక్టోబర్ 16 (నిజం చెపుతాం) మున్నూరు రవీందర్ –తన ఆఫీసులో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశములో మర్రికుంట చెరువు 30 సం.రాల క్రితం వరకు పెబ్బేరు రోడుకు కుడివైపున వున్న పోలాలకు రెండు కాలువలతో పాటు 3 తూముల ద్వార నీటి వసతి లబించేది. గత ప్రభుత్వ కాలంలో చెరువు



కుడివైపు రాతి కట్టడంతో హద్దు నిర్మిస్తూ తూములు మూసివేయడము జరిగింది. అలుగు ద్వార వెలుబడుతున్నా నీరు పాత కెనాల్ ద్వార పెబ్బేరు రోడులో వున్న రోడ్ డ్యాం ద్వార నీళ్ళు పారేవి. గత సంవత్సరము తప్పు అంచనాతో రోడ్డు డ్యామ్ దగ్గర కట్టవలసిన కల్వర్ట్, దానికి 500 – 600 అడుగుల దూరములో, మర్రికుంట వైపు, నిర్మించడము జరిగింది దానికి ఇరువైపుల కాలువలు పెద్ద ట్విస్ట్. దీనిని ప్రశ్నిస్తూ అధికారులను నిలదీయగా, ఎక్స్క్యూటివ్ ఇంజనీరు అర్ అండ్ బి వనపర్తి డివిజన్ వారు సమాదానము చెప్పాలెక జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్తామని చెప్పారు. తరువాత అక్కడనే ఇల్లు నిర్మించిన వ్యక్తిపై కక్షతో చేసిన పని అని తెలిసింది. దీనికి కారణం మాజి జడ్పిటిసి ప్రస్తుతము రాజకీయనాయకుల అండతో ఇవి జరగడం, అక్కడ అతను పర్యవేచించడముతో ఇది ఇది నిజం అని తేలింది. ఆయన ఆగడాలు పరంపరలో బాగంగా, ఈ కల్వర్ట్ కు అలుగు



నీరు లింక్ చేయుటకు చెరువు ప్రక్కన కొత్తగా ఎదురు కాలువ పై భాగం (మర్రికుంట వైపు ప్లాట్ల స్తలాలో తీయడము జరిగినది. ఇంతటితో ఆగక, కల్వర్ట్ కు కుడివైపున ప్లాట్ల స్థలంలో కాలువ క్రోత్తగా ఏర్పాటు చేస్తూ సూర్యచంద్ర స్కూల్ రోడులోని కొత్తగా నిర్మించిన డ్రైనేజు కాలువలో కలపడము ఆశ్చర్యకరం. 32' వేడల్పు అంటు 3' అడుగుల కాలువలో కలపడం ఏమిటి? పెబ్బేర్ రోడుకు ఇరువైపుల కాలువల నిర్మాణంలో ఇది కలెపే అవకాశం వున్న కలుపకపోవడనికి గల కారణం ఏంటి?ఇప్పటికే ప్లాట్ యజమాని ఒకరు వీళ్ళ ఆగడాలపై హైకోర్టును ఆశ్రయించారు. దీని విషయం తెలిసి కూడా కలెక్టర్ స్పందించక పోవడం దురదృష్టకరము. ఒకవేళ ఇదే పరిస్తితి కొనసాగితే వీళ్ళ అవినీతిని న్యాయస్తానాల ముందుకు తీసుకువెళ్ళడం తప్పనిసరి అని మున్నూరు రవీందర్ చెప్పడం జరిగింది.

# ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తేనే సురక్షిత ప్రయాణం: డి. ధనలక్ష్మి

**- రేతిబౌలి జంక్షన్ లో వాహన దారులకు స్పెషల్ డ్రైవ్ నిర్వహిస్తున్న ట్రాఫిక్ పోలీసులు...**

గండిపేట్, అక్టోబర్ 16 (నిజం చెపుతాం): వాహనదారులు ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తూ సురక్షితంగా తమ, తమ గమ్యాలకు చేరుకోవాలని గోషామహల్ ట్రాఫిక్ ఏసిపి డి. ధనలక్ష్మి కోరారు. కుల్సు%శీ%పుర ట్రాఫిక్ ఇన్ స్పెక్టర్ రాజేంద్రప్రసాద్ ఆధ్వర్యంలో గురువారం రైతిబౌలి జంక్షన్ లో వాహనదారులకు స్పెషల్ డ్రైవ్ కార్యక్రమాన్ని. ఈ సందర్భంగా ట్రాఫిక్ నిబంధనలు పాటించని 30 మంది వాహనదారులపై కేసులు నమోదు చేశారు. ఏసిపి ధనలక్ష్మి మాట్లాడుతూ... వాహనదారులు ట్రాఫిక్ నిబంధనలు పాటించకపోవడంతోనే నిత్యం అనేక ప్రమాదాలు జరుగుతున్నాయని, ప్రమాదాల కారణంగా అనేకమంది అంగవైకల్యానికి గురవుతున్నారనీ తెలిపారు. వాహనదారులు సెల్ ఫోన్ మాట్లాడుతూ డ్రైవింగ్ చేయడంతోనే ఈ ప్రమాదాలు ఎక్కువగా జరుగుతున్నాయని పేర్కొన్నారు. వాహనాలను నడిపేటప్పుడు తప్పనిసరిగా సెల్ ఫోన్ మాట్లాడవద్దని సూచించారు. అంగవైకల్యంతో ఒక్కరే కాకుండా వారి కుటుంబం కూడా బాధపడాల్సి వస్తుందన్నారు.

